పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 124 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 05-8-2026 పేజీలు 12 వెల 5/-

## ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్
# డిసెంబరులో..
## గ్లోబల్ సమిట్‌లో ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**డిసెంబరు 9, 10 తేదీల్లో సమిట్ నిర్వహణ**
**స్కిల్స్ వర్సిటీ సమీపంలో పెట్టుబడుల సమిట్ వేదిక**
**30 వేల ఎకరాల్లో అన్ని హంగులతో ఫ్యూచర్ సిటీ**
**అన్ని రంగాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక**
**సిద్ధం చేస్తున్న సింగపూర్ మాస్టర్ ప్లాన్ నిర్మాతలు**
**ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఆకర్షించడమే లక్ష్యం**
**శరవేగంగా సాగుతున్న ఎక్స్‌ప్రెస్ వే పనులు**
**ఇక కంపెనీలతో సంప్రదింపులు ఫ్యూచర్ సిటీలోనే**



**హైదరాబాద్, ఆగస్టు 4: మీడియా టుడే**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించి తుది మాస్టర్ ప్లాన్ దాదాపు పూర్తయింది. డిసెంబరులో నిర్వహించనున్న 'గ్లోబల్ సమిట్'లో ఈ మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేయనున్నారు. రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక ప్రకారం ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. మాస్టర్ ప్లాన్ రూపొందించే పనిని సింగపూర్‌కు చెందిన సుర్బానా జురాంగ్కు సంస్థకు అప్పగించారు. 1950ల్లో సింగపూర్ మాస్టర్ ప్లాన్‌ను, 1971లో సింగపూర్ కాన్సెప్ట్ ప్లాన్‌ను రూపొందించారు. దాన్ని ఐదేళ్లకోసారి సమీక్షిస్తారు. అందులో భాగస్వాములుగా ఉన్న వ్యక్తులు ఇప్పుడు భారత్ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో భాగస్వాములు అయ్యారు. ఫార్చ్యూన్-500 కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే తెలంగాణనే మొదటి చాయిస్ అయ్యేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి అపార అవకాశాలు ఉండేలా వివిధ జోన్ల కింద ప్రత్యేక నిర్మాణాలు చేపడతారు. దేశంలో పారిశ్రామికంగా ఇదివరకు నిర్మించిన సిటీలు, హబ్‌లు అన్నీ 500 ఎకరాల్లోనే ఉన్నాయని, ఫ్యూచర్ సిటీ ఏకంగా 30 వేల ఎకరాల్లో రూపొందుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఒక సదస్సులో గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీని ఏఐ సిటీ, హెల్త్ సిటీ, నివాస ప్రాంతాలు, ఎడ్యుకేషన్ హబ్, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, కూలింగ్ సిస్టమ్స్‌తో కూడిన గ్రీన్ ఫార్మా హబ్, డేటా సెంటర్లు, జీసీసీల ఏర్పాటుకు అనుగుణంగా తీర్చిదిద్దుతారు. సినిమా పరిశ్రమకు, పరిశోధనలకు కూడా అవకాశం కల్పిస్తారు. విమానాశ్రయం నుంచి మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌తో పాటు ప్రజా రవాణాను ప్రోత్సహించేందుకు వీలుగా రవాణా మార్గాలను అభివృద్ధి చేస్తారు. కంపెనీలు త్వరగా కార్యకలాపాలను ప్రారంభించేందుకు వీలుగా సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తారు. ఇప్పటికే కొన్ని ఫార్చ్యూన్-500 కంపెనీలు ఇక్కడ కార్యాలయాల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. కొన్ని నిర్మాణ పనులను ప్రారంభించాయి. అమెజాన్ తమ అతి పెద్ద డేటా సెంటర్ పనులను ప్రారంభించింది. లైఫ్ సైన్సెస్ హబ్ కోసం నాగార్జున సాగర్ రోడ్డు నుంచి ప్రత్యేక రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ ప్రాంతంలో పలు అంతర్జాతీయ కంపెనీల శంకుస్థాపనలు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ భవనాన్ని ఇటీవలే సీఎం ప్రారంభించారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టే దేశీయ, విదేశీ కంపెనీలతో సంప్రదింపులు ఇక్కడి నుంచే నిర్వహిస్తారు. గడిచిన రెండున్నరేళ్లలో హైదరాబాద్‌కు 200కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు వచ్చాయి. దేశంలోనే అత్యంత వేగంగా జీసీసీలను ఆకర్షిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. జీసీసీల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీలో ప్రత్యేక జీసీసీ హబ్‌ను ఏర్పాటు చేయాలని సీఎం ఇప్పటికే అధికారులను ఆదేశించారు.

**డిసెంబరు9,10 తేదీల్లో సమ్మిట్**
రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబరు 8, 9 తేదీల్లో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించింది. ఆ సదస్సులో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. కొన్ని కంపెనీలు కార్యకలాపాల నిర్వహణ స్థాయికి వెళ్లగా కొన్ని కంపెనీలు కార్యాలయాల భవనాలకు శంకుస్థాపనలు చేశాయి.

## మహేశ్‌గౌడ్ క్షమాపణలు చెప్పాలి
### లీగల్ నోటీసు పంపిన హరీశ్‌రావు



**హైదరాబాద్, ఆగస్టు 4: మీడియా టుడే**
టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్‌కు బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు లీగల్ నోటీసు పంపారు. క్షుద్రపూజలు చేశారంటూ తనపై చేసిన నేరపూరిత వ్యాఖ్యలకు సంబంధించి తన అడ్వకేట్ ద్వారా హరీశ్ నోటీసులు పంపారు. మీడియా, సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేశారని, మహేశ్‌కుమార్‌గౌడ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే సివిల్, క్రిమినల్, పరువు నష్టం దావాలు వేస్తామని స్పష్టంచేశారు. ఆధారాల్లేని ఆరోపణలు చేయడం కాంగ్రెస్ నాయకుల మానసిక అసమతుల్యతకు నిదర్శనమని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. మరోవైపు.. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు పూర్తిస్థాయి కమిషనర్ లేకపోవడంతో తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిస్థితి గాల్లో దీపంలా మారిందని హరీశ్‌రావు విమర్శించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. పరిష్కారమయ్యేలా చూడాలని టీవీవీపీ పరిధిలోని వైద్య ఉద్యోగులు మంగళవారం హరీశ్‌ను ఆయన నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, పూర్తి స్థాయి అధికారిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రతి క్వింటాల్ బియ్యం
# రాబడతాం
**కస్టమ్ మిల్లింగ్ బకాయిలన్నీ వసూలు చేస్తాం**
**డిఫాల్టర్ మిల్లర్ల ఆస్తులు జప్తు చేసి క్రిమినల్ కేసులు పెడతాం: మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్, ఆగస్టు 4 మీడియా టుడే**
రాష్ట్రంలో దశాబ్దకాలంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను పక్కదారి పట్టిస్తూ.. ప్రభుత్వానికి బకాయిలు ఎగ్గొడుతున్న డిఫాల్ట్ మిల్లర్లను ఉపేక్షించేది లేదని పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. వారి నుంచి ప్రతి క్వింటాల్ బియ్యాన్ని, చివరి రూపాయి బకాయిని వసూలు చేసి తీరతామన్నారు. మంగళవారం ఆయన సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత 10-12 సంవత్సరాలకు సంబంధించి జిల్లాలు, మిల్లుల వారీగా డిఫాల్టర్ల జాబితాలను సిద్ధం చేసి ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఇన్నాళ్లూ మిల్లర్లు సకాలంలో బియ్యం ఇవ్వకపోవడం, ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా అమ్ముకోవడం, కోర్టుల్లో కేసులు వేయడంతో ప్రభుత్వానికి తీవ్ర ఆర్థిక, పరిపాలనా సమస్యలు ఎదురవుతున్నాయని మంత్రి చెప్పారు. ప్రభుత్వ బకాయిలు చెల్లించని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చర్యలను వేగవంతం చేయడమే కాకుండా వారి స్థిర, చరాస్తులను వెంటనే జప్తు చేయాలని నిర్ణయించామని తెలిపారు. తీవ్రమైన అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వారి బ్యాంక్ గ్యారెంటీలు, సెక్యూరిటీలను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర నాశనం కోసం
## హరీశ్ క్షుద్రపూజలు
**మార్చి2న తిరుచ్చి, జూన్ 1న శివమొగ్గ వెళ్లొచ్చాడు**
**ఆ తేదీల్లో ఎక్కడున్నారో హరీశ్‌రావు చెప్పాలి**
**అప్పుడు ఆధారాలు బయట పెడతాం**
**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్, ఆగస్టు 4: మీడియా టుడే**
ఎవరైనా రాష్ట్రం బాగు కోసం దేవుళ్లకు పూజ చేస్తారని, కానీ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మాత్రం రాష్ట్రం నాశనం కోరుతూ క్షుద్ర పూజలు చేయించారని టీపీసీసీ అధ్యక్షుడు మహ్హ?షకుమార్‌గౌడ్ సంచలన వ్యాఖ్య లు చేశారు. గాంధీభవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాలు పడకుండా కరువు పరిస్థితులు ఏర్పడాలని కోరుతూ.. హరీశ్‌రావు మార్చి 2న తిరుచ్చి, జూన్ 1న శివమెగ్గలో క్షుద్రపూజలు చేశారని, అందుకు ఆధారాలు ఉన్నట్టు చెప్పారు. వరుస ఎన్నికల్లో ఓటమితో ప్రజ లు తమవైపు లేరని అర్థం చేసుకున్న హరీశ్‌రావు.. ఇలాంటి పూజలు చేస్తే లాభం కలుగుతుందని అనుకుని ఉంటాడన్నారు. ఎప్పుడు సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే హరీశ్.. ఆ ఆలయాలకు సంబంధించిన ఫొటోలు, వివరాలను ఎందుకు పంచుకోలేదని సందేహం వ్యక్తం చేశారు. ఆ తేదీల్లో ఎక్కడ ఉన్నాడో చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడు తాము ఆధారాలు బయటపెడతామని చెప్పారు. హరీ శ్‌రావు తన తప్పును ఒప్పుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. వాస్తవాలు బయటపడడంతోనే భయపడి, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డికి లీగల్ నోటీసులు పంపారన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్, ఆ పార్టీ నాయకులు అఘోరాలతో తాంత్రిక, క్షుద్ర పూజలు చేయిస్తున్నారన్న ప్రచారం ఉందని.. హరీశ్‌రావు క్షుద్ర పూజలు చూశాక అది నిజమేనన్న అనుమా నం కలుగుతోందని పేర్కొన్నారు. ఉద్యమం సమయంలో హరీశ్ అగ్గిపెట్టె నాటకంవల్ల ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు.

## విధ్వంసం నుంచి
# వికాసం దిశగా..
## రెండేళ్లలో నవ్యాంధ్ర పరుగు..
**అభివృద్ధి, సంపద సృష్టి, సమతుల్యత, సంక్షేమం.. నాలుగు సూత్రాలతో పాలన**
**పెట్టుబడులకు 28 అనుకూల విధానాలు**
**ఉద్యోగుల బకాయిలు 30,849 కోట్లు జమ**
**ఆర్థికంపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం**

**అమరావతి, ఆగస్టు 4: మీడియా టుడే**
"రాష్ట్ర విభజన తర్వాత ఎక్కువ జనాభాతో తక్కువ వనరులతో రాజధాని లేకుండా ఏపీ ఏర్పడింది. అంతేకాదు, వారసత్వ అప్పులతో వచ్చిన కష్టాల్లో ఉన్న రాష్ట్రం తొలి ఐదేళ్లలో బలంగా నిలదొక్కుకుంది. ఆ తర్వాత వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ ఘోరంగా పతనమైంది. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వ హయాంలో 'బ్రాండ్'ను తిరిగి సొంతం చేసుకుని పరుగులు పెడుతోంది." అని సీఎం చంద్రబాబు అన్నారు. మంగళవారం సచివాలయంలో ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. వైసీపీ ఐదేళ్లలో చేసిన విధ్వంసాన్ని దాటుకుని ఎలా ముందుకెళుతున్నామనే అంశాలను ఆయన గణాంకాలతో సహా వివరించారు. 2014లో రాష్ట్ర విభజన బాధాకరం. ఆర్థిక వ్యవస్థ నిర్మాణం వ్యవసాయ ఆధారంగా మారింది. ఉమ్మడి రాష్ట్ర జనాభాలో 58 శాతం వాటా ఏపీకి వచ్చింది. వనరులు మాత్రం 46 శాతం మాత్రమే దక్కాయి. రాజధానిని కోల్పోవడం వల్ల ఆదాయం దెబ్బతింది. 2019లో ప్రభుత్వం మారడంతో విధ్వంసం



ప్రారంభమైంది. వ్యవస్థల పతనం, దుష్పరిపాలన జరిగాయి. చట్టం, శాంతి భద్రతలు దెబ్బతిన్నాయి. 'బ్రాండ్ ఏపీ' ప్రతిష్ఠ మసకబారింది. 2024 ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 'బ్రాండ్ ఏపీ' పునరుద్ధరణ, సంక్షేమ హామీల అమలు, సమానంగా ప్రాంతీయ అభివృద్ధి, రాజధాని ప్రాజెక్టులకు ఊతమిస్తున్నాం.

## ప్రభుత్వ ఆఫీస్‌లకు
## 'టీ-ఫైబర్'తోనే ఇంటర్‌నెట్
**ఫ్యూచర్ సిటీకి కూడా ఇదే అందించాలి**
**వచ్చేనెల నుంచి ప్రైవేటు నెట్ ఆపరేటర్లకు బిల్లులు ఇవ్వద్దు**
**ఇంటింటికీ ఇంటర్‌నెట్.. 2 నెలల్లో కార్యాచరణ**
**లోకల్ కేబుల్ ఆపరేటర్ల భాగస్వామ్యంతో కనెక్షన్ ఇచ్చేలా ఏర్పాట్లు: మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, ఆగస్టు 4: మీడియా టుడే**
రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబరు 1నుంచి కేవలం టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్‌నెట్ సేవలు అందించాలని మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. అప్పటినుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్‌నెట్ సేవల కోసం ప్రైవేటు ఆపరేటర్లకు బిల్లులు చెల్లించొద్దని స్పష్టంచేశారు. మంగళవారం సచివాలయంలో 'టీ-ఫైబర్'పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్, టీ-ఫైబర్ ఎండీ వేణుప్రసాద్‌లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గడిచిన ఆరు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 4,487 ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్‌నెట్‌ను అందించేందుకు ఏర్పాట్లు చేశామని, ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు రూ.13కోట్లు ఆదా అయిందన్నారు. మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కూడా ఈ సేవలను విస్తరించేందుకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ స్టేట్ వైడ్ ఏరియా నెట్‌వర్క్ (టీ-స్వాన్)ను నెల రోజుల్లో పూర్తిస్థాయిలో టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్‌సిటీకి పూర్తిస్థాయిలో ఇంటర్‌నెట్‌ను అందించేందుకు ఏర్పాట్లు చేయాలని 'టీ-ఫైబర్'కు సూచించారు. టీ-ఫైబర్ నెట్ వినియోగం ద్వారా ఏటా ప్రభుత్వానికి సుమారు రూ.300-400 కోట్ల వరకు ఆదా అయ్యే అవకాశం ఉందని, అంతేకాకుం డా పూర్తిస్థాయిలో డేటాకు సెక్యూరిటీ ఉంటుందని తెలిపారు. రాష్ట్రం లో ఇంటింటికీ ఇంటర్‌నెట్ అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని, వచ్చే రెండు నెలల్లోనే ఇందుకు కార్యాచరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం లోకల్ కేబుల్ ఆపరేటర్ల భాగస్వామ్యంతో నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించినట్టు తెలిసింది. పరిశ్రమల అవసరాలకు, విద్యాసంస్థల్లో జరిగే పరిశోధనలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే లక్ష్యంతో తెలంగాణ లైఫ్ సైన్సెస్, బిట్స్ పిలానీ, ఆస్ట్రేలియాకు చెందిన ఆర్ఎంఐటీ యూనివర్సిటీ సంయుక్తంగా 'ఇండస్ట్రీ-ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రాం'ను ప్రారంభించాయి. మంగళవారం సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలనే పరిశోధనాంశాలుగా తీసుకోవడం దీని ప్రత్యేకత అని తెలిపారు. ప్రముఖ లైఫ్ సైన్సెస్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో (జీసీసీ) పనిచేస్తున్న నిపుణులు తమ ఉద్యోగాలను కొనసాగిస్తూనే అంతర్జాతీయ స్థాయి పర్యవేక్షణలో డాక్టోరల్ పరిశోధనలు చేపట్టేందుకు అవకాశం కల్పించనున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు రికార్డు స్థాయిలో పెరిగాయి

### తెలంగాణలో 11వ తరగతిలో చేరిన వారి సంఖ్య 85,000 దాటింది

### తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా బోర్డు (టీజీబీఐఈ) కార్యదర్శి శ్రీమతి అభిలాష అభినవ్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 04:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రులలో పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తూ, తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 2026–27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల ప్రవేశాలలో చారిత్రాత్మక పెరుగుదలను నమోదు చేశాయి అని తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా బోర్డు (టీజీబీఐఈ) కార్యదర్శి శ్రీమతి అభిలాష అభినవ్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి అభిలాష మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో దాదాపు 75,000 మంది విద్యార్థులు ఉండగా, 11వ తరగతి (ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం) ప్రవేశాలు 85,453 మందికి పెరిగాయి. ఇది సుమారు 14 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 11వ, 12వ తరగతులలో మొత్తం చేరిన విద్యార్థుల సంఖ్య ఇప్పుడు 1,64,730కి చేరుకుంది అని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు రికార్డు స్థాయిలో పెరగడం, రాష్ట్రంలోని ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రులలో పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. గౌరవనీయ ముఖ్యమంత్రి ఏరేవంత్‌బి అనుముల గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం విద్యా సంస్కరణలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ విద్య, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, బలమైన పారిశ్రామిక భాగస్వామ్యాల ద్వారా నాణ్యమైన, సమ్మిళిత, భవిష్యత్ సన్నద్ధమైన విద్యను అందించడానికి కట్టుబడి ఉందని ఆమె అన్నారు. శ్రీమతి అభిలాష అభినవ్ ఇంకా మాట్లాడుతూ, ఐబిఎమ్ ×దీవీ మరియు హెటెరో ఫార్మాస్యూటికల్స్ వంటి ప్రముఖ సంస్థలతో వ్యూహాత్మక సహకారాలు నైపుణ్యాభివృద్ధి, ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు మరియు ఉపాధికి కొత్త మార్గాలను తెరుస్తున్నాయని, తద్వారా విద్యార్థులు పరిశ్రమకు సిద్ధమయ్యేలా చేస్తున్నాయని అన్నారు. విద్యా మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థుల సంక్షేమంపై నిరంతర పెట్టుబడులతో పాటు ఈ కార్యక్రమాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను అత్యుత్తమ సంస్థలుగా మారుస్తున్నాయని, తెలంగాణలో ఇంటర్మీడియట్ విద్యకు వాటిని ప్రాధాన్య ఎంపికగా నిలుపుతున్నాయని ఆమె తెలిపారు.

**రాష్ట్ర స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహణ:**
సంస్థాగత పాలనను బలోపేతం చేయడానికి మరియు విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో భాగంగా, ఇంటర్మీడియట్ విద్యా డైరెక్టరేట్ ఆగస్టు 3న హైదరాబాద్‌లోని తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (౧+దీ×జు) కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రాష్ట్ర స్థాయి ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులు (ఐ×జూలు) మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు హాజరయ్యారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, కాంపోజిట్ స్కూల్ గ్రాంట్లు, కంప్యూటర్ రూమ్ సౌకర్యాలు, లైబ్రరీ గ్రాంట్లు, మిషన్ లైఫ్ కింద ఎకో క్లబ్‌లు, వృత్తి విద్యా సహాయం మరియు రవాణా, ఎస్కార్ట్ భత్యాలతో సహా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు (జఝాచీ) సహాయం వంటి సమగ్ర శిక్షా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంపై ఈ అవగాహన కార్యక్రమం దృష్టి సారించింది. సింగిల్ నోడల్ అకౌంట్ విధానం కింద ఆర్థిక నిర్వహణ, పారదర్శకమైన అకౌంటింగ్ పద్ధతులు మరియు నిధుల సమర్థవంతమైన వినియోగాన్ని బలోపేతం చేయడానికి ూచీూ–ూూూూ=ూ౧ పోర్టల్‌పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో, పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కార చట్టం, 2013 (ూూూ౧ చట్టం)పై రెండు ప్రత్యేక అవగాహన సదస్సులు కూడా జరిగాయి. ఈ సదస్సులలో చట్టపరమైన నిబంధనలు, సంస్థాగత బాధ్యతలు, పని ప్రదేశ భద్రత, లింగ సమానత్వం మరియు సిబ్బంది, విద్యార్థుల కోసం సురక్షితమైన, సమ్మిళిత విద్యా వాతావరణాలను సృష్టించడం వంటి అంశాలపై దృష్టి సారించారు.

**ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్న పారిశ్రామిక భాగస్వామ్యాలు:**
విద్య మరియు ఉపాధి మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఇంటర్మీడియట్ విద్యా శాఖ, ప్రముఖ బహుళజాతి కంపెనీలు మరియు పారిశ్రామిక నాయకులతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పాటు చేసింది. ఐబీఎమ్ ×దీవీతో సహకారాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అధునాతన డిజిటల్ నైపుణ్యాలు, పరిశ్రమ ధృవీకరణ పత్రాలు మరియు వర్ధమాన సాంకేతికతలలో వృత్తి ఆధారిత శిక్షణను అందిస్తున్నాయి. హెటెరో ఫార్మాస్యూటికల్స్‌తో కుదిరిన అవగాహన ఒప్పందం ద్వారా, లైఫ్ సైన్సెస్ మరియు వృత్తి విద్యా విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి, ఇంటర్న్‌షిప్‌లు, ప్రయోగశాల సహాయం, అధ్యాపకులతో పరిచయం మరియు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ అవకాశాలను పొందుతున్నారు. హెటెరో 300 మందికి పైగా ఇంటర్మీడియట్ అర్హత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి కట్టుబడి ఉంది. సమిష్టిగా, పరిశ్రమల అగ్రగాములతో భాగస్వామ్యాలు ఇప్పటికే 2,000కు పైగా ప్లేస్‌మెంట్‌లు మరియు అప్రెంటిస్‌షిప్‌లను సులభతరం చేశాయి, తద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఉపాధి అవకాశాలను గణనీయంగా మెరుగుపరిచాయి. కార్యక్రమాలు మరియు ప్రత్యక్ష పరిశ్రమల అనుసంధానం ప్రభుత్వ జూనియర్ కళాశాలలను నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్యకు శక్తివంతమైన కేంద్రాలుగా మార్చాయి. రిక ార్డు స్థాయిలో విద్యార్థుల నమోదు, మెరుగైన ఉద్యోగ అవకాశాలు, విద్యా నైపుణ్యంపై నిరంతర పెట్టుబడుల కారణంగా, సరసమైన, నాణ్యమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే ఇంటర్మీడియట్ విద్యను కోరుకునే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రాధాన్య సంస్థలుగా ఆవిర్భవిస్తున్నాయి.

## డీసీపీ ఎల్‌బీ నగర్ శ్రీమతి బి. అనూరాధ, ఐపీఎస్ నాగోల్ పోలీస్ స్టేషన్‌లో Annual Inspection నిర్వహించారు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 04:** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,ఎల్‌బీ నగర్ శ్రీమతి బి. అనూరాధ, ఐపీఎస్ నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ూఅఅఋఝశ్రీ ×అంజూవష్ఠిఅశీఅ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల నిర్వహణ, వివిధ విభాగాల పనితీరు, ప్రజా సేవల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించి, వారి సమస్యలు, విధి నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. సిబ్బంది సంక్షేమం, క్రమశిక్షణ, సమర్థవంతమైన విధి నిర్వహణతో పాటు ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పోలీసు సేవలు అందించే దిశగా డీసీపీ గారు అధికారులకు, సిబ్బందికి విలువైన సూచనలు, మార్గనిర్దేశం చేశారు.

## న్యాయవాది మల్లయ్య హత్యకు నిరసనగా రామన్నపేటలో కోర్టులో విధుల బహిష్కరించిన న్యాయవాదులు




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 04: రామన్నపేట,ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కోర్టు పరిధిలోని మల్లయ్య అనే న్యాయవాదిపై తీవ్రంగా దాడి చేసి హత్య చేసిన దానికి నిరసనగా రామన్నపేట కోర్టు పరిధిలో విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి మజీద్ మాట్లాడుతూ సభ్య సమాజంలో హత్యలతో సమస్యలు పరిష్కారం కావని న్యాయవాదిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామీడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది మల్లయ్య ను హత్య అంటే న్యాయవ్యవస్థపై హత్య అని అన్నారు. దాడులు హత్యల సంౖ4:01 జూఎ, 4/8/2026ి ం91 89772 53707: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు రికార్డు స్థాయిలో పెరిగాయి; తెలంగాణలో 11వ తరగతిలో చేరిన వారి సంఖ్య 85,000 దాటింది

## రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి

# 1 కోటి బీమా చెక్కు.. అందజేసిన డీజీపీ సివి ఆనంద్

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 04:** విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురై అనంతరం మృతిచెందిన రాచకొండ కమిషనరేట్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ వి. చరణ్‌కుమార్ (పీసీ–8968) కుటుంబ సభ్యులకు డీజీపీ సి.వి. ఆనంద్ రూ.1 కోటి బీమా చెక్కును అందజేశారు. మల్కాజిగిరి కమిషనరేట్ 2018 బ్యాచ్‌కు చెందిన చరణ్‌కుమార్ ఈగల్ ఫోర్స్‌లో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. 2025 సెప్టెంబర్ 22–23 తేదీల అర్ధ రాత్రి విధులు ముగించుకుని తిరిగి వస్తుండగా మహారాష్ట్రలోని దేవార్కర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన కుడికాలు, తలకు తీవ్ర గాయాల య్యాయి. మొదట స్థానికంగా ప్రథమ చికిత్స అందించిన అనంతరం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యుల సూచనల మేరకు ప్లాస్టిక్ సర్జరీ నిర్వహించగా, చికిత్స అనంతరం 2025 అక్టోబర్ 28న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అయితే ఇంటికి చేరుకున్న కొద్దిసేపటికే అకస్మాత్తుగా కుప్పకూలి అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు మళ్లీ యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయన మృతిచెందినట్లు ప్రకటించారు. కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు




ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఎస్పీ రఘువీర్, అదనపు ఎస్పీ కృష్ణమూర్తి తదితర అధికారులు ఎస్‌బీఐతో సమన్వయం చేసి బీమా క్లెయిమ్‌ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## క్షతగాత్రులను పరామర్శించిన కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, ఆగస్టు 04 (మీడియా టుడే)–:**



మంగళవారం ఉదయం నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన పలువురు నాటు కూలీలు కూలి పనుల నిమిత్తం ఆటోలో ప్రయాణిస్తుండగా, మార్గమధ్యలో రత్నవరం గ్రామం సమీపంలో ఆటో ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న 11 మంది కూలీలు గాయపడగా, వారిని వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు, బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను కోరారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన కూలీలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# నువ్వు నేను మనం,మనం మనం కలిస్తే జనం
# జనం జనం కలిస్తే..ఎందరో జీవితాల్లో వెలుగు నింప వచ్చు

### సేవకు సరిహద్దులు లేవు మానవత్వానికి ప్రాంతాలు లేవు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 04: రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట: మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త వేముల సైదులు, ఎన్నారం పాఠశాల ఉపాధ్యాయులు నీలం శేఖర్ మరియు వారి మిత్రుల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ విద్య,వైద్యం, జీవనోపాధి తదితర రంగాల్లో మానవతా దృక్పథంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు చేపట్టిన ముఖ్యమైన సేవా కార్యక్రమాలను వివరించారు. తొండ తిరుమలగిరి మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన స్వాతి చిన్న వయసులోనే మృతి చెందడంతో,ఆమె ఇద్దరు కుమార్తెల భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో వారి పేర్లపై అక్షర చైతన్య వారధులు లక్ష రూపాయలు ఆత్మీయ కుటుంబ సభ్యులు 65000/–క్లాస్ మెంట్ ద్వారా 23000/– మొత్తం రూ.1,88,000/– డిపాజిట్ చేయించినట్లు తెలిపారు. తల్లి లేని లోటును తీర్చలేకపోయినా, చిన్నారుల భవిష్యత్తుకు కొంత భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు పేర్కొన్నారు. అలాగే కోదాడ సమీపంలోని మేళ్లచెరువు మండలం మంగళకుంట తండాకు చెందిన రవి నాయక్ ఎం ఏ,బి ఈ డి పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ, నరాల బలహీనత కారణంగా కదలలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. ఆయన అవసరాన్ని గుర్తించి రూ.90,000/– విలువైన ఎలక్ట్రిక్ వీల్‌చైర్‌ను అందించినట్లు వెల్లడించారు. అనారోగ్యం కారణంగా జీవితంలో ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఈ సహాయం ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8 వ తరగతి విద్యార్థులకు పేద ప్రతిభా వంతులకి 60,000 వచ్చే స్కాలర్ షిప్ సాధించుటకు ఎన్ ఎం ఎం ఎస్ బుక్స్ రాష్ట్ర వ్యాప్తంగా ఇస్తున్నారు. మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ద్వారా పదుల సంఖ్యలో వారి కుటుంబాలకు నెలకి సరిపడే 50 లేదా 25 కిలోల బియ్యం,16 రకాల నిత్యావసర వస్తువులు అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన కొన్ని కుటుంబాలకు కుట్టు మిషన్లు,మరికొన్ని కుటుంబాలకు కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసి జీవనోపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కేవలం ఆపదలో ఉన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించడమే కాకుండా,వారు భవిష్యత్తులో ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి ద్వారా తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే తమ సేవా కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

**ఒక డిపాజిట్ చిన్నారి భవిష్యత్తుకు భరోసా**
ఒక వీల్‌చైర్ ఒక మనిషికి స్వేచ్ఛగా జీవించే అవకాశం ఒక కుట్టు మిషన్ ఒక కుటుంబానికి ఉపాధి ఒక కిరాణా దుకాణం ఒక కుటుంబానికి స్వయం సమృద్ధి అని వారు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలు, మిత్రులు,ఉపాధ్యాయులు, పలు సేవా సంస్థల సభ్యులకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. “సేవ మన బాధ్యత మానవత్వం మన బలం మన చేతులు కలిస్తే మరొక కుటుంబం జీవితంలో వెలుగు నింపవచ్చు” అని వారు అన్నారు.

## మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పీఏ శ్రీనివాస్ తండ్రి మృతికి బీఆర్ఎస్ నేతల నివాళి

**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగస్టు 04 న్యూస్**



మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) శ్రీనివాస్ తండ్రి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఇబ్రహీం పట్నంలో జరిగిన అంత్యక్రియలకు హాజరై మృతదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రామిడి రాంరెడ్డి, భీమిడి జంగారెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, జిల్లెల కృష్ణారెడ్డి, అర్కల కామేశ్ రెడ్డి, సామ దర్శన్ రెడ్డి, నందినేని నరేందర్ రెడ్డి, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మర్రి భుజంగరెడ్డి, గుండోజు రఘునందన్ చారి, దీప్ లాల్ చౌహాన్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## గంగారం గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 04 న్యూస్,**



గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే ఈ వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నవజాత శిశువుకు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. తల్లిపాలు శిశువుకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తిని అందించడంతో పాటు ఆరోగ్యకరమైన ఎదుగుదల, దీర్ఘకాలిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని వివరించారు. అలాగే తల్లిపాల ప్రాముఖ్యతపై కుటుంబ సభ్యులు, సమాజంలో అవగాహన పెంపొందించాలని సూచించారు. “అమ్మ పాలు అమృతంతో సమానం” అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు ఎం. మోహన్, ఎం. రవి, ఎం. శ్రీనివాస్, ఎం. భాస్కర్, అంగన్వాడీ మండల సూపర్వైజర్ విద్యావతి, అంగన్వాడీ టీచర్ అనిత, పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బుట్టాపూర్ వెన్నమనేని బ్రదర్స్ పుట్టినరోజు వేడుకలు అల్వాల్

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 04:** అల్వాల్ కు చెందిన వెన్నమనేని బ్రదర్స్.. వెన్నమనేని వర ప్రసాద్ రావు మరియు వెన్నమనేని వర ప్రతాప్ రావు(కవలలు) పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు మరియు మిత్రుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రసాద్ రావు, ప్రతాప్ రావు తల్లి తండ్రులు అయిన వెన్నమనేని నర్సింగ రావు మరియు గుణసుందరి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. పెద్దల పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకోవడం మన సంప్రదాయం. తల్లిదండ్రుల నవ్వు, ఆశీర్వాదం పిల్లలకు కొండంత బలం. పుట్టినరోజు వేడుకల్లో తల్లిదండ్రుల ఆశీస్సులు పొందడం ఎంతో పవిత్రమైనది. ఇది దీర్ఘాయువు, మంచి ఆరోగ్యం, మరియు సంతోషకరమైన జీవితాన్ని ఇస్తుంది. తల్లిదండ్రుల సమక్షంలో అన్నదమ్ముల పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం కుటుంబంలో ఎంతో ఆనందాన్ని, ఐక్యతను తెలియచేస్తుంది. ఇది అన్నదమ్ముల మధ్య ప్రేమానురాగాలను పెంచుతుంది. ఈ పుట్టినరోజు వేడుకలలో ప్రసాద రావు మరియు ప్రతాప్ రావు జీవిత భాగస్వాములు అయిన సరిత రావు మరియు లావణ్య రావు మాట్లాడుతూ మా జీవితానికి ధైర్యం,ప్రతి కష్టంలో తోడుగా నిలిచే మా భాగస్వామికి మనస్ఫూర్తిగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాము అని అన్నారు. ఆ తరువాత అందరి సమక్షంలో ఉత్సాహంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకోవడం, శు



భాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈ వేడుకలో చిన్ననాటి మధుర జ్ఞాపకాలను, అనుబంధాలను గుర్తుచేసుకొన్నారు .చివరగా విందు భోజనంతో వేడుకలు ముగిసాయి. ఈ పుట్టినరోజు వేడుకలలో కల్వకుంట్ల రవీందర్ రావు, కిషోర్ రావు, రమేష్ రావు, పివిఆర్, వై. వి. రావు, హరీష్, నవీన్, సీతారామ్, సి. ఎచ్. శ్రీనివాస రావు, సన్నీ, భాస్కర్ రావు, చొప్పదండి శ్రీనివాస్ చారి, చేపూరి శ్రీధర్ చారి, నరేష్ రావు,బాపట్ల కృష్ణమోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ కాలనీలో ఇంటింటికీ ఎస్ఐఆర్ ఓటర్ సవరణ కార్యక్రమం

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 4**



మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలో ఎస్ఐఆర్ (ాజూవఎఱఖశ్రీ ×త్‌వఅంఱజవ =వజఱంఱశీఅ) ఓటర్ సవరణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో దీూాలతో కలిసి దీూాలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, కుటుంబ వివరాలు మరియు ఇతర సమాచారాన్ని పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను సరిచేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా భాగస్వాములు కావాలని నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దీూాలు, దీూాలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఓటరు సవరణ ప్రక్రియను విజయవంతం చేశారు.

# సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ఎదట బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ఎదట బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలోని కొల్లాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాది మల్లయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తూ విధులను బహిష్కరించారు. బాధిత న్యాయవాది కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిత్యం న్యాయం కోసం పోరాటం చేసే న్యాయవాదులపై దాడులు చేయడం దారుణమని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు న్యాయవాదులు ఏదైనా తప్పు చేస్తే సంబంధిత బార్ అసోసియేషన్ లో ఫిర్యాదు చేయాలని లేకుంటే చట్టప్రకారం పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయాలన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడి హత్య చేయడం దుర్మార్గమైన చర్యాని ఆగ్రహం వ్యక్తం చేశారు00

# పీకేఓసీ-2 బొగ్గు బ్లాక్ సింగరేణికి దక్కడంపై బీజేపీ హర్షం

**ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**



**మణుగూరు,ఆగస్టు 4(మీడియా టుడే):**
మణుగూరు పీకేఓసీ-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కాలరీస్ కంపెనీకి కేటాయించడంపై భారతీయ జనతా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా మంగళవారం మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2 బొగ్గు బ్లాక్ వేలం ప్రక్రియలో సింగరేణి, జెన్‌కో మధ్య పోటీ నెలకొన్నప్పటికీ చివరకు ఆ బ్లాక్ సింగరేణికే దక్కడం సంతోషకరమని అన్నారు. దీనివల్ల సింగరేణి సంస్థ బలోపేతం కావడంతో పాటు వేలాది మంది కార్మికులు, స్థానిక యువతకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సింగరేణి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం తెలంగాణ పారిశ్రామికాభివృద్ధికి, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు.

# ప్రతి ఇంటా మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు పచ్చని కానుక అందిద్దాం



**మీడియా టుడే( నల్లగొండ జిల్లా బ్యూరో)త్రిపురారం, ఆగస్టు 4:**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రతి ఇంట్లో కనీసం ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని త్రిపురారం ఎంపీడీవో కునిరెడ్డి విజయ కుమారి పిలుపునిచ్చారు. మంగళవారం బెజ్జికల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి, గ్రామంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామాలను పచ్చదనంతో నింపి, రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉబ్బపల్లి సతీష్, పంచాయతీ కార్యదర్శి రాధిక, పాలకవర్గ సభ్యులు పల్లా గౌతమీ, రమేష్, నూనె సైదులు, హెచ్.ఎం. సైదులు, ఎఫ్.ఏ. సైదులు, అంగన్‌వాడీ టీచర్ దనమ్మ, వీబీకే స్వాతి, ఆశా వర్కర్ విజయతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణతోనే పచ్చని గ్రామాలుపెద్దదేవలపల్లిలో సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లుపెద్దదేవలపల్లి గ్రామంలో నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించడం అంతకంటే ముఖ్యమని అన్నారు. పచ్చని గ్రామాల



నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమ ంలో ఉపసర్పంచ్ మహేశ్, పంచాయతీ కార్యదర్శి జాఫర్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ ఆర్టీఓ చుట్టూ కన్సల్టెన్సీల హవా పర్యవేక్షణ ఎక్కడ

**అధికారుల మౌనం ఎందుకు - ఆర్టీఓ పరిసరాల్లో వరుసగా ఆర్‌టీఏ సేవల కన్సల్టెన్సీలు**

**- రోడ్లపై పార్కింగ్, బోర్డులతో ప్రజలకు ఇబ్బందులు - వివరణ కోరినా స్పందించని సంబంధిత ఆర్టీఓ అధికారి**









**ఉప్పల్, జూలై 18 (మీడియా టుడే ప్రతినిధి సురేష్ ఇడపాక):**
ఉప్పల్ ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్టీఓ) పరిసరాలు ప్రస్తుతం ఆర్‌టీఏ కన్సల్టెన్సీలు, వెహికల్ ఇన్సూరెన్స్ కేంద్రాలు, స్లాట్ బుకింగ్ సేవలు, జిరాక్స్ దుకాణాలు, డ్రైవింగ్ స్కూల్స్, ఆన్‌లైన్ సేవా కేంద్రాలతో నిండిపో యాయి. ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజలు ముందుగా ఈ ప్రైవేట్ కేంద్రాలనే ఆశ్రయించే పరిస్థితి నెలకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. కార్యాలయం చుట్టూ రోడ్ల వెంట భారీగా బోర్డులు ఏర్పాటు చేయడం, దుకాణాల ముందు వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని వాహనదారులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాదచారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొంటున్నారు.ప్రభుత్వ కార్యాలయం వద్దే అన్ని సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రజలు ముందుగా ప్రైవేట్ కన్సల్టెన్సీలను ఆశ్రయించే పరిస్థితి ఎందుకు ఏర్పడిందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కార్యాలయం పరిసరాల్లో సమాచార బోర్డులు, అధికారిక మార్గదర్శకాలు ప్రజలకు సరిపడా అందుబాటులో ఉన్నాయా? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఒకే ప్రభుత్వ కార్యాలయం చుట్టూ ఇంత పెద్ద సంఖ్యలో కన్సల్టెన్సీలు కొనసాగుతుండటంతో వాటి నిర్వహణ, అనుమతులు, నిబంధనల అమలు, పర్యవేక్షణపై ప్రజల్లో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంబంధిత శాఖలు ఎప్పుడైనా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాయా? అన్ని కేంద్రాలు సంబంధిత నిబంధనలను పాటిస్తున్నాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రజల్లో తలెత్తుతున్న ప్రశ్నలు...??**

**- ఆర్టీఓ కార్యాలయం చుట్టూ ఇన్ని కన్సల్టెన్సీలు ఎలా ఏర్పడ్డాయి?**

**- సంబంధిత శాఖలు ఎప్పుడైనా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాయా?**

**- అన్ని కేంద్రాలు సంబంధిత నిబంధనలను పాటిస్తున్నాయా?**

**- రోడ్ల ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌పై చర్యలు ఎందుకు కనిపించడం లేదు?**

**- ప్రజలు అడిగిన ప్రశ్నలకు సంబంధిత ఆర్టీఓ అధికారి ఎందుకు స్పందించలేదు?**

ఈ అంశాలపై జూలై 18న మీడియా టుడే ప్రతినిధి సంబంధిత ఆర్టీఓ అధికారిని నేరుగా కలిసి వివరణ కోరగా ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ప్రజలకు జవాబుదారీతనంతో స్పందించాల్సిన అధికారి మౌనం పాటించడం చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వ కార్యాలయం పరిసరాల్లో ప్రైవేట్ సేవా కేంద్రాల నిర్వహణ, రోడ్ల ఆక్రమణలు, అక్రమ పార్కింగ్, అనధికారిక బోర్డుల ఏర్పాటుపై జిల్లా రవాణా శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ విభాగం, జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితిని ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలపై మరింత నమ్మకం పెరగాలంటే పారదర్శకత, జవాబుదారీతనం, క్రమం తప్పకుండా తనిఖీలు అవసరమని స్థానికులు అభిప్రాయపడు తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని కోరుతున్నారు. "ప్రజల సందేహాలకు సమాధానం చెప్పాల్సింది అధికారులు... మౌనం పాటించడం కాదు. పర్యవేక్షణ ఉందని చెప్పడం కంటే, తనిఖీలు నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచితేనే అన్ని అనుమానాలకు తెరపడుతుంది" అని స్థానికులు పేర్కొంటున్నారు.

# జూరాల ప్రాజెక్టుతో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు

**వరద నీటిని సద్వినియోగం చేసుకోవాలి -జూరాల కుడి కాలువ ద్వారా ఆర్డీఎస్ లింక్ కెనాల్స్ కు నీటిని మళ్ళించాలి.**

**వేసవిలో తాగునీటి కొరత లేకుండా ప్రణాళిక అవసరం - కాలువలు, ఇతర మరమ్మత్తుల పనులు వేసవిలోనే పూర్తి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్- జూరాల ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్**

**గద్వాల జిల్లా మీడియా ప్రతిని జి నాగరాజు ఆగస్టు 04)**
జూరాల ప్రాజెక్టు పరిధిలో చేపట్టిన జిల్లాలోని వివిధ ఎత్తిపోతల పథకాలతో ప్రస్తుతం వస్తున్న వరద నీటితో అన్ని రిజర్వాయర్లను నింపుకోవడంతో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీటిని అందించవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మ్యాపును, వివిధ రిజిస్టర్ లను పరిశీలించారు. కర్ణాటక ప్రాజెక్టుల నుంచి కొద్దిరోజులుగా కృష్ణా నదికి పెద్ద ఎత్తున వరద వస్తుండడంతో జూరాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం, గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న, ఎత్తిపోతల పథకాలకు, సమాంతర కాలువలకు వినియోగిస్తున్న వరద నీటి, తదితర వివరాలను సంబంధిత ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ గేట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడి యంత్రాల పనితీరు, సిబ్బంది వివరాలను అడిగారు. పవర్ హౌస్ నుంచి ఉత్పత్తి అయ్యే జలవిద్యుత్ గురించి అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూరాల కుడి కాలువ లైనింగ్ మరమ్మత్తులు, ఇతర పనులను వేసవిలోనే పూర్తి చేయాలని చివరి ఆయకట్టుకు కూడా సాగునీరు అందాలంటే కాలువల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టుల నిర్వహణకు వచ్చే నిధులను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకుంటే ఎలాంటి సమస్య ఉండదన్నారు. జూరాల కుడికాలువ ద్వారా ఆర్డిఎస్ పరిధిలోని లింక్ కెనాల్సు కు నీటిని మళ్లించేందుకు ప్రయత్నించాలని, ఫలితంగా అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నప్పటికీ కాలువల పరిధిలోని రైతులు ప్రస్తుతం నీటిని విడుదల చేస్తుండడంతో వరి సాగు చేసే అవకాశం ఉందన్నారు. వరి పండించే రైతుల పంటలు చేతికొచ్చే వరకు కాలువల ద్వారా వరి సాగుకు నీటి లభ్యత గురించి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని గూడెం దొడ్డి, ర్యాలంపాడు, తదితర రిజర్వాయర్లను ప్రస్తుతం వస్తున్న వరద నీటితో పూర్తి స్థాయిలో నింపుకోవాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ప్రణాళికతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల గేట్లు తెరవడంతో సెలవు రోజుల్లో పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తున్నందున వంతెనపై ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండాతగుచర్యలుతీసుకుంటామన్నారు.ˇందర్శకులు ఘాట్ల వద్ద నీళ్లలోకి దిగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని



ఆదేశించారు. ఇరిగేషన్ రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేయించేందుకుఇ టీవలజిల్లాలో పర్యటించిన రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలని, ఆర్ అండ్ ఆర్ కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు పూర్తిస్థాయిలో సదుపాయాలను కల్పించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు, డిఈ నాగేశ్వరరావు, తహసిల్దార్ నందిని, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌కు ఆగస్టు 10 వరకు గడువు పొడిగింపు

**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విజయానికి రాజకీయ పార్టీల సహకారం కీలకం**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు ( ఆగస్టు 04 )**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విజయవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ కోరారు. కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5,03,859 ఎన్యూమరేషన్ ఫారాల్లో 4,38,852 (87.10 శాతం) ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు.మరో 63,488 (12.60 శాతం) యూఈఎఫ్‌లు,1,519 (0.30 శాతం) ఎన్యూమరేషన్ ఫారాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.మిగిలిన డిజిటలైజేషన్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గైర్హాజరు,వలస వెళ్లిన, మృతి చెందిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా ధృవీకరించాలన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో ఎస్ఐర్ కార్యక్రమం సజావుగా కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.తమ పరిశీలనలో గుర్తించిన పలు అంశాలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి, కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో గద్వాల తహసిల్దార్ హరికృష్ణ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రథమ శ్రేణి విద్యార్థినికి రూ.11 వేల ప్రోత్సాహక బహుమతి

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు 4 :**
మంగళవారం పెద్ద కొడప్‌గల్ మండలం జడ్పీహెచ్‌ఎస్ కాటేపల్లి పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని సాబ్లె నందినికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ రూ.11,000 విలువైన చెక్కును ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. విద్యార్థిని తరఫున ఆమె తల్లి శ్రీమతి జేవంతి మధుసింగ్ చెక్కును స్వీకరించారు.ఈ సందర్భంగా మల్లప్ప పటేల్ మాట్లాడుతూ, విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. నందిని విజయానికి ఆమె తల్లి జేవంతి మధుసింగ్ చేసిన కృషిని అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.అలాగే, జడ్పీహెచ్‌ఎస్ కాటేపల్లి పాఠశాల పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయులందరి కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల ఇంచార్జి విద్యాధికారి ప్రవీణ్ కుమార్ను శాలువాతో సత్కరించి అభినందిం చారు. విద్యార్థులను ప్రోత్సహించడం, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సేవలను గుర్తించడం ద్వారా సమాజ అభివృద్ధికి మరింత బాటలు పడతాయని మల్లప్ప పటేల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీ. యాదవ్, మూడ్ శంకర్, ఆర్. లలిత, వి. సునీత, ఎం. సుజాత, ఎం. భక్షిరామ్, జి. మంజుల, పి. అశోక్, దేవదాస్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆధునిక దేవాలయం ఇందిరమ్మ చేతులతో నాగార్జున సాగర్ ఆరంభమైన రోజు నేడు..!! ఆగస్టు 4, 1967



**నాగార్జునసాగర్ నియోజకవర్గశీ, నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**

కృష్ణా నదిపై నిర్మించబడ్డ ఆనకట్టల్లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు అతి పెద్దది. ఇది ఒక బహుళార్థసాధక ప్రాజెక్టు. అప్పటి ఆంధ్రప్రదేశ్ లోని నల్గొండ జిల్లా,గుంటూరు జిల్లా సరిహద్దుల పై నందికొండ వద్ద నిర్మించిన ఈ ఆనకట్టను మొదట్లో నందికొండ ప్రాజెక్టు అని పిలిచేవారు.ఈ ప్రాంతానికున్న చారిత్రక ప్రాధాన్యం వలన ఈ ప్రాజెక్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు అని పేరుపెట్టారు. ఆధునికదేవాలయంగా్ర్తించబడింది. నందికొండ గ్రామం నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలో ఉంది. ప్రాజెక్టు నిర్మాణానంతరం నాగార్జునసాగర్‌గా ప్రసిద్ధి చెందింది.ఆనకట్టకు ఇరువైపుల దక్షిణ విజయపురి (వి.పి.సౌత్) (గుంటూరుజిల్లా),ఉత్తరవిజయపురిలో భాగంగా పైలాన్ (నల్గొండ జిల్లా),హిల్ కాలనీ (నల్గొండ జిల్లా) ఉన్నాయి. నాగార్జునసాగర్ ప్రముఖ బౌద్ధ చారిత్రక స్థలం కూడా. శాతవాహనుల కాలమునాటి శ్రీ పర్వతమే నాగార్జున కొండ. ఆచార్య నాగార్జునుడు ఈ ప్రాంతంలో బోధనలు చేసినట్లుగా చారిత్రక ఆధారాలు ఉన్నాయి. జలాశయం నిర్మాణ సమయంలో ఇక్కడ లభించిన అమూల్యమయిన చారిత్రిక కట్టడాల శిథిలాలను జలాశయం మధ్యలో నాగార్జునకొండ అని ఇప్పుడు పిలువబడే ప్రదర్శనశాలలో భద్రపరచారు.విమాన శిక్షణ కోసం నాగార్జున సాగర్‌లో చిన్నపాటి విమానాశ్రయం ఉంది.జాతీయ రహదారి 565 ద్వారా చేరుకోవచ్చు. హైదరాబాదు నుండి 165 కి.మీ, విజయవాడ నుండి 190 కి.మీ దూరంలోవుంది. సమీప రైల్వే స్టేషన్ మాచర్లనుండి 24 కి.మీ దూరంలో వున్నది. సమీప విమానాశ్రయాలు హైదరాబాదు విమానాశ్రయం, విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం. ఇక్కడ ఒక జలాశయము కట్టాలనే ఆలోచన బ్రిటిష్ పరిపాలకుల కాలంలోను అనగా నైజాము పరిపాలన కాలములోనే 1903 లోనే వచ్చింది. చివరికి భారత దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా 1955 డిసెంబరు 10 నాడు పునాది రాయి పడింది. భారత దేశ రెండవ ప్రధాని ఇందిరా గాంధీ చేతుల మీదుగా 1967 ఆగస్టు 4 న కుడి, ఎడమ కాలవలోనికి నీటి విడుదల జరిగింది.గతంలో ఈ ప్రాంతాన్ని ఇక్ష్వాకులు, శాతవాహనులు పరిపాలించేవారు. ఆకాలంలో కట్టబడి అనేక బౌద్ధ స్థూపాలు ఇతర కట్టడాలు ఈ జలాశయములో మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది.వాటి పరిరక్షణకు వాటిలో చాల వాటిని యదాతదంగా పెకలించి జలాశయం మధ్యలో నెలకొని వున్న నాగార్జునకొండపైకి తరలించి అక్కడ వాటిని యదాతదంగా ఏర్పాటు చేయడము జరిగింది.అక్కడ ఒక మ్యూజియం కూడా నిర్మించి అందులో ఆనాటి అనేక వస్తువులను ప్రదర్శన కొరకు పెట్టారు.ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వము కృష్ణానది నీటిని తమిళ దేశానికి తీసుకుపోవుటకు కృష్ణా పెన్నా నదులను సంధించుటకు "కృష్ణా-పెన్నార్ ప్రాజెక్ట్"ను బృహత్తర ప్రణాళికగా తలపెట్టింది. అప్పటి మద్రాసు ప్రభుత్వము వారి ప్రయత్నాలకు అన్నివిధములా అడ్డు పడింది. కానీ కమిటీ సభ్యులు నందికొండకు కార్లు,జీపులలో వెళ్ళుటకు అనువైన దారి లేదనే సాకుతో విషయమును దాటవేయుటకు ప్రయత్నించారు. వేలరూపాయలు, ఖర్చు పెట్టి ఇరవైఇదు గ్రామాలనుండి ప్రజలను, స్వయంసేవకులను కూడగట్టి, వారము రోజులు రాత్రింబగళ్ళు కష్టపడి పనిచేసి,కార్లు వెళ్ళుటకు వీలగు దారి వేశారు.1952లో ఖోస్లా కమిటీ నందికొండ ప్రదేశము చూసి ప్రాజెక్టు కట్టుటకు ఇంతకన్న మంచి చోటు వుండదని తేల్చింది. విజయవాడ నుండి 260 మైళ్ళ పొడవునా ఖోస్లా కమిటీకి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ప్రాజెక్ట్ ప్రాంతం పరిశీలించిన ఖోస్లా "ఇది భగవంతుడు మీకు ఇచ్చిన అమూల్యమైన వరం" అని తెల్పాడు.ఖోస్లా కమిటీ రిపోర్టును తొక్కిపెట్టుటకు ఢిల్లీలో ప్రయత్నములు మొదలైనవి. రాజా ఢిల్లీ వెళ్ళి ప్రొఫెసర్ ఎన్.జి.రంగా, మోటూరు హనుమంతరావు, కొత్త రఘురామయ్య మొదలగు పార్లమెంటు సభ్యులను కలిసి, రిపోర్టును వెలికితీయించి దాని ప్రతులను అందరికి పంచిపెట్టి, ప్రణాళికా సంఘం సభ్యులందరిని ఒప్పించి సుముఖులుగా చేశాడు. ప్రణాళికా సంఘం ఖోస్లా కమిటీ సూచనలను 1952లో ఆమోదించింది. జలాశయ సామర్థ్యం 281 టి.ఎం.సి.గా సూచించింది. అదే సమయములో రాష్ట్ర ప్రభుత్వము కూలిపోయింది. రాష్ట్రములో గవర్నర్ (చందూలాల్ త్రివేది) పాలన ఆరంభమయింది. త్రివేది ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ గారిని ఖోస్లా కమిటీ రిపోర్టు ఆమోదించమని విజ్ఞప్తి చేశారు. చివరకు 1954 లో నాగార్జునసాగర్ నిర్మాణానికి ఆమోదముద్ర లభించింది.1955 డిసెంబర్ 10న (మన్మథ నామ సంవత్సరం కార్తీక బహుళ ద్వాదశి నాడు) అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అప్పటి హైదరా బాదు రాష్ట్ర ముఖ్యమంత్రి, బూర్గుల రామకృ ష్ణారావు, ఆంధ్ర రాష్ట్ర గవర్నర్ సి.ఎం.త్రివేది ఈ కార్యక్ర మానికి హాజరయ్యారు. నిర్మాణ సమయ ములో రాజా గారు యాభైరెండు లక్షల రూపా యిలు మాచింగ్ గ్రాంటుగా ఇచ్చారు. డ్యాము నిర్మాణం 1969లో పూర్తయింది. క్రెస్టు గేట్లను అమర్చే పని 1974లో పూర్తయింది.బౌద్ధ అవశే షాలతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన నందికొండ, ప్రాజెక్టు నిర్మాణం తరువాత నాగార్జునసాగర్‌గా ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా మరింత స్థిరపడింది.ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, 2005 డిసెంబర్ 10 న స్వర్ణోత్సవాలనుజరుపుకుంది.విశేషాలు:-నాగార్జున సాగర్ ఎడమకాలువ,నాగార్జున సాగర్ కుడి కాలువ గేట్లు సాగునీటి సరఫరా కోసమే కాక, విద్యుదుత్పత్తి కొరకు కూడా ఉద్దేశించబడిన నాగార్జునసాగర్ ఒక బృహత్తర బహుళార్థసాధక ప్రాజెక్టు. ప్రధాన ఆనకట్ట రాతి కట్టడము. దీనికి రెండువైపులా మట్టితో కట్టిన కట్టలు ఉన్నాయి. డ్యాముకు ఇరువైపుల నుండి రెండు సాగునీటి కాలువలు బయలుదేరుతాయి. కుడి కాలువని జవహర్ కాలువ గాను,ఎడమ కాలువను లాల్ బహదూర్ కాలువ గాను పేరు పెట్టారు. అయితే వ్యవహారంలో వీటిని కుడి కాలువ, ఎడమకాలువ గానే పిలుస్తారు.కుడికాలువ ద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాలకు, ఎడమ కాలువ ద్వారా నల్గొండ, కృష్ణా, ఖమ్మం జిల్లాలకు సాగునీరు సరఫరా అవుతుంది. అంతేకాక, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని కృష్ణా డెల్టా ఆయకట్టును స్థిరీకరించేందుకు కూడా నాగార్జునసాగర్ ఉపయోగ పడుతుంది .ప్రాజెక్టు గణాంకాలు :-డ్యాము పొడవు: 15,956 అడుగులు (4863.388 మీ.),ప్రధాన రాతి ఆనకట్ట పొడవు: 4756 అడుగులు. (1449.628 మీ.)మొత్తం మట్టికట్టల పొడవు: 11,200 అ. (3413.76 మీ.),ఎడమ మట్టికట్ట పొడవు: 8400 అ. (2560.32 మీ.),కుడి మట్టికట్ట పొడవు: 2800 అ. (853.44 మీ.)మొత్తం క్రెస్టుగేట్ల సంఖ్య: 26, కుడి కాలువ పొడవు: 203 కి.మీ,ఎడమ కాలువ పొడవు: 179 కి.మీ.జలాశయ సామర్థ్యం సవరించుపూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం: 408 టి.ఎం.సి.(శతకోటి ఘనపుటడుగులు-థౌజండ్ మిలియన్ క్యూబిక్ ఫీట్) కనీస స్థాయి నిల్వ: 213 టి.ఎం.సి.,విద్యుదుత్పత్తి సామర్థ్యం సవరించు విద్యుదుత్పత్తికై నాగార్జున సాగర్ ప్రాజెక్టులో మూడు కేంద్రాలున్నాయి. వీటి మొత్తం ఉత్పాదక సామర్థ్యం 960 మె.వా. (మెగా వాట్లు) నది దిగువకు నీరు విడుదలయ్యే చోట నిర్మించిన కేంద్రంలో: 810 మె.వా., దీనిలో 8 యూనిట్లు వుండగా మొదటి యూనిట్ 1978 మార్చి 7 లో ప్రారంభమైనది. చివరి యూనిట్ 1985 డిసెంబర్ 24 న ప్రారంభమైనది.కుడి కాలువకు నీరు విడుదలయ్యే చోట: 90మె.వా., ఎడమకాలువకు నీరు విడుదలయ్యే చోట: 60 మెగావాట్లుఆయకట్టు వివరాలు :- కుడికాలవ విస్తరణ ప్రాజెక్టు కింద 5 జిల్లాల్లో మొత్తం 22,35,910 ఎకరాల ఆయకట్టు వివరాలు ఇలా ఉన్నాయి.కుడి కాలవ జిల్లా ఆయకట్టు,ఎకరాల్లోగుంటూరు జిల్లా ,68,230 ప్రకాశం జిల్లా 4,43,180మొత్తం 11,11, 410కుడికాలవపై గుంటూరు శాఖా కాలవ, అద్దంకి శాఖా కాలవ, ఒంగోలు శాఖా కాలవ, ఇంకా చాలా పెద్ద కాలువలు వున్నాయి. ఎడమకాలవ జిల్లా ఆయకట్టు, ఎకరాల్లోనల్గొండ జిల్లా 3,72,970ఖమ్మం జిల్లా 3,46,769కృష్ణా జిల్లా 4,04,760మొత్తం 11,24,500

## స్వర్ణ ప్రాజెక్టు నుంచి 100 క్యూసెక్కుల సాగునీటి విడుదల.. రైతులకు ఊరట

**సారంగాపూర్:(మీడియా టుడే)**
**జర్నలిస్ట్ విలాస్ ఆగస్టు 04-2026**

బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్వర్ణ ప్రాజెక్టు నుంచి దిగువ ప్రాంతాల రైతుల సాగునీటి అవసరాల కోసం మొత్తం 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇందులో జౌళి నాలా ద్వారా 80 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్ ద్వారా 20 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి సరఫరా చేపట్టినట్లు తెలిపారు. దీంతో దిగువ ప్రాంతాల్లోని వేల ఎకరాల పంటలకు సాగునీరు అందుబాటులోకి వచ్చి రైతులకు ప్రయోజనం చేకూరనుందని పేర్కొన్నారు. అదేవిధంగా, స్వర్ణ ప్రాజెక్టు గేట్లలో ఉన్న లీకేజీలను పరిశీలించి, మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నీటి వృథాను నివారిస్తూ సాగునీటి సరఫరాలో అంతరా యం లేకుండా ప్రాజెక్టు నిర్వహణ చేపట్టాలని



సూచించారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా సాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, అవసరాన్ని బట్టి రానున్న రోజుల్లో నీటి విడుదలను మరింత పెంచుతామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారుల భద్రత-సంక్షేమమే లక్ష్యం



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (ఆగస్టు 04)**

జాతీయ న్యాయ సేవా సంస్థ (చీూూూూ) అమలు చేస్తున్న చిన్నారుల సంక్షేమం రక్షణకు సంబంధించిన పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా న్యాయ సేవా సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో నేడు గ్రాూ కొండాపూర్, కేటీదొడ్డి మండలంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించరూఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ బి. శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి (District Welfare Officer) శ్రీమతి సునంద ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. చిన్నారులకు చట్టం కల్పించిన హక్కులు, నల్సా ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం, పోక్సో చట్టం--2012 (గూజూూ ూవ్), బాల్య వివాహాల నిషేధ చట్టం--2006, బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, విద్యా హక్కు చట్టం--2009 (Right to Education Act), జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం--2015, సైబర్ భద్రతతో పాటు చిన్నారుల రక్షణకు సంబంధించిన ఇతర చట్టాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారులు ఎలాంటి వేధింపులు, దుర్వినియోగం లేదా హింసకు గురైన వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించాలని, అలాగే ఉచిత న్యాయ సహాయం అవసరమైన ప్రతి ఒక్కరూ జాతీయ న్యాయ సేవా సంస్థ టోల్ ఫ్రీ నంబర్ -- 15100కు కాల్ చేసి న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు.ప్రతి చిన్నారికి సురక్షితమైన వాతా వరణంలో జీవించే హక్కు, విద్యను అభ్యసించే హక్కు, హింస, దుర్వినియోగం నుండి రక్షణ పొందే హక్కును భారత రాజ్యాంగం, వివిధ బాలల సంక్షేమ చట్టాలు కల్పించాయని వివరించారు. విద్యార్థులు సోషల్ మీడియా, ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి (ఔజూూ) నరసింహ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జి. రఘు రామి రెడ్డి, సీడబ్ల్యూసీ (జఔజ) కౌన్సిలర్ సురేష్, చైల్డ్‌లైన్ విభాగం ప్రతినిధి నవీన్, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి హనిమిరెడ్డి, భరోసా కేంద్రం ప్రతినిధి శ్వేత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పని ప్రదేశంలో పాముకాటుతో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాల

**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 04: రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఉంగ్రాతి వెంకన్న పని ప్రదేశంలో పాముకాటుకు గురై దురదృష్టవశ ాత్తు మృతి చెందడం అత్యంత బాధాకరమని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు అన్నారు.మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మునిపంపుల గ్రామంలో వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా గొరిగే సోములు మాట్లాడుతూ,భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి ఉపాధి పొందుతున్నారని, ఇటువంటి ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేబర్ శాఖ ద్వారా అందాల్సిన ప్రమాద బీమా, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ఎక్స్‌గ్రేషియా మరియు ఇతర అన్ని ఆర్థిక సహాయాలను ఆలస్యం లేకుండా మంజూరు చేసి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్మికుల భద్రత కోసం పని ప్రదేశాల్లో యజమానులు తగిన రక్షణ చర్యలు చేపట్టేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,ఇటువంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వంగాల మారయ్య,బుడ్డ ప్రసాద్, నాయకులు బూడిద ముత్యాలు,బూడిద నర్సింహా,గాదె గౌరీ శంకర్,జిట్ట వెంకన్న, బూడిద స్వామి,గట్టు మోహన్,మాస్కు వెంకన్న, గట్టు నగేష్ కార్మికులు, గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యువత విద్యార్థులతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుంది

**బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మతి స్రవంతి రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్**



**నిజామాబాదు ఆగష్టు 4 (మీడియా టుడే ప్రతినిధి):**

బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు వంశీ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు నిజామాబాద్ రూరల్ లో గల తిరుమల మెడికల్ కాలేజ్ విద్యార్థులతో సమావేశం నిర్వహించి, మిస్డ్ కాల్ , క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఫీజులు చెల్లించలేక వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, కొంతమంది అప్పులు చేసి చదువులు కొనసాగించే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు బీజేవైఎం పోరాటం ఆగదని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" ఉద్యమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. కళాశాలల్లో ప్రత్యక్షంగా విద్యార్థులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని, మిస్డ్ కాల్ , క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా సంతకం చేసి విద్యార్థుల న్యాయమైన డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వెంటనే చొరవ చూపి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలకు కృషి చేయాలని, లేనిపక్షంలో ఇందూరు జిల్లాలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, మహిళ మోర్చా అధ్యక్షురాలు మారెడ్డి వనిత, జిల్లా నాయకులు విపుల్ రావు,రాజ్ గణేష్, రాకేష్,యువ మోర్చా మండల్ అధ్యక్షులు రమణ తదితర నాయకులు, కార్యకర్తలు , పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల్లో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై చైతన్యం పెంచాలి

**రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, ఆగస్టు 04**

గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకురావాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే అధికారులకు సూచించారు. మంగళవారం రోజున రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల నిర్వహణ, స్టేషన్ పరిసరాలు, విధుల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .గ్రామాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని,అలాగే రౌడీషీటర్లు, గంజాయి, పేకాట, PDS పిడీ ఎస్, బియ్యం అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించాను. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు,యువతకి గంజాయి వలన కలుగు అనర్థాలపై,సైబర్ నేరాలపై , రోడ్డు ప్రమాదలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో వాటి పాత్రను తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ రవీందర్, ఎస్ఐ మోతిలాల్, సిబ్బంది ఉన్నారు.

# స్వర్ణ ప్రాజెక్ట్ క్వార్టర్స్, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

### - ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించిన గ్రామస్తులు





**మీడియా టుడే ఆగస్టు 04 సారంగాపూర్ :**
సారంగాపూర్ మండలంలోని స్వర్ణ ప్రాజెక్ట్ ఖరీఫ్ సీజన్ నీటి విడుదల కార్యక్రమం మంగళవారం స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా జరిగింది. అయితే ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలో చోటుచేసుకుంటున్న అక్రమాలు, కబ్జాల వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. ప్రాజెక్టు ప్రాంగణానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ని కలిసిన గ్రామస్తులు, ప్రాజెక్టుకు సంబంధించిన ప్రభుత్వ స్థలాలు, క్వార్టర్స్ ఆక్రమణలపై రాతపూర్వక వినతిపత్రం అందజేశారు.

**?సంవత్సరాలుగా అక్రమ క్రయవిక్రయాలు:**
గ్రామస్తులు సమర్పించిన వినతిపత్రం ప్రకారం... స్వర్ణ ప్రాజెక్టు ఉద్యోగుల కోసం గతంలో నిర్మించిన ప్రభుత్వ క్వార్టర్స్ ను కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి గత కొన్నేళ్లుగా నివాసముంటున్నారు. అంతేకాకుండా, ఆ క్వార్టర్స్‌ను ఇతరులకు అద్దెకు ఇవ్వడం, కొన్నింటిని ఏకంగా అమ్మేయడం వంటి విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. వీటితో పాటు క్వార్టర్స్ పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఇళ్లు నిర్మించి, వాటిని క్రయవిక్రయాలు చేస్తున్నారని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

**?అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే:**
ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, అక్కడే ఉన్న ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్తులు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.?దీనిపై గ్రామస్తులు మాట్లాడుతూ... ప్రాజెక్ట్ క్వార్టర్స్ ఆక్రమణలపై కలెక్టర్, నీటిపారుదల శాఖ ఈఈ, జేఈ లకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే అక్రమార్కులు మరింతగా రెచ్చిపోతున్నారని ఆరోపించారు.

# పేదరికం, సామాజిక వివక్షలే మానవ అక్రమ రవాణాకు ప్రధాన కారణాలు

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన హైదరాబాద్ వర్సిటీ ప్రొఫెసర్ అజైలియు నియుమై

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 4 :**
పేదరికం, నిరుద్యోగం, లింగ అసమానత, సామాజిక వివక్షలను మానవ అక్రమ రవాణాకు ప్రధాన కారణాలుగా హైదరాబాదు విశ్వవిద్యాలయం, సోషియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అజైలియు నియుమై అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) ఆధ్వర్యంలో 'భారతదేశంలో మానవ అక్రమ రవాణాపై అంతర్ విభాగ పరిశోధన ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై మంగళవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. జీఎస్ హెచ్ఎస్ డీన్ డాక్టర్ రథిన్ రాయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ నియుమై మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా యొక్క సంక్లిష్టమైన, బహుముఖ స్వభావాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. దీనిని ఒకే విజ్ఞాన శాస్త్ర దృక్కోణంతో అర్థం చేసుకోలేమని ఆమె స్పష్టీకరించారు. అక్రమ రవాణాకు ఆర్థిక, రాజకీయ, చారిత్రక, సాంస్కృతిక అంశాలలో మూలాలు ఉన్నాయని, అందువల్ల దీనికి సోషియాలజీ, చట్టం, ప్రజా విధానం, అర్థశాస్త్రం, ప్రజారోగ్యం, సాంకేతికతతో కూడిన అంతర్ విభాగ పరిశోధన విధానం అవసరమని చెప్పారు. అక్రమ రవాణా కేసులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, శిక్షా రేట్లు తక్కువగా ఉన్నాయని, దీనివల్ల చాలా మంది నేరస్థులు శిక్ష నుంచి తప్పించుకుంటున్నారని డాక్టర్ నియుమై అన్నారు. ఆధునిక బానిసత్వాన్ని పోలిన రూపాలలో మానవ అక్రమ రవాణా కొనసాగుతూనే ఉందన్నారు. వ్యవస్థీకృత నేర నెట్ వర్కులు ఈ రంగంలో పరిశోధనను ప్రత్యేకంగా సవాలుగా మారుస్తు న్యాయని విచారం వెలిబుచ్చారు. అర్థవంతమైన క్షేత్రస్థాయి పని కోసం బాధితులతో నమ్మకాన్ని పెంచుకోవడం చాలా అవసరమని, అదే సమయంలో వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మానవ అక్రమ రవాణాను ఎదుర్కోవడంలో, బాధితులకు మద్దతు ఇవ్వడంలో సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ చేసిన కృషిని డాక్టర్ నియుమై ప్రత్యేకంగా గుర్తిస్తూ, ప్రజ్వల, చైతన్య మహిళా మండలి, మై ఛాయిసెస్ ఫౌండేషన్ వంటి సంస్థల సహకారాన్ని ఆమె ప్రశంసించారు. అక్రమ రవాణాను అరికట్టడానికి బలహీన వర్గాల కోసం పటిష్టమైన విధానాలు, పునరావాస చర్యలు, ఆర్థిక సహాయం అవసరమని డాక్టర్ నియుమై నొక్కి చెప్పారు. బాధితులు సమాజంలో తిరిగి కలిసిపోవడంలో ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. సామాజిక కళంకం తరచుగా తిరిగి అక్రమ రవాణాకు దారితీస్తుందని ఆమె ఆందోళన వెలిబుచ్చారు. విద్యార్థుల ప్రశ్నలకు డాక్టర్ నియుమై జవాబిస్తూ, విధాన రూపకర్తలకు సమాచారం అందించడం, భారతదేశాన్ని మానవ అక్రమ రవాణా రహితంగా మార్చడానికి సమర్థవంతమైన వ్యూహాలను



అభివృద్ధి చేయడంలో తోడ్పడటమే తన పరిశోధన అంతిమ లక్ష్యమని అన్నారు. మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ వ్యాపారం తరువాత ప్రపంచంలో అత్యంత లాభదాయకమైన వ్యవస్థీకృత నేరాలలో మానవ అక్రమ రవాణా ఒకటి ఆమె అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు, పరిశోధకులు, చట్ట అమలు సంస్థలు, పౌర సమాజం సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. తొలుత, సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ అతిథిని స్వాగతించగా, అదే విభాగం అధ్యాపకురాలు డాక్టర్ రోమా భట్టాచార్య వందన సమర్పణ చేశారు.

# అన్ని వసతులు ఉన్న ఆసుపత్రి..! బురదలో రోగుల దుస్థితి

**ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించిన ప్రభుత్వ మాత శిశు ఆరోగ్య కేంద్రం..**

**జగిత్యాల జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా రోగులు వస్తున్నారు..**

**అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్న స్థానికులు..**

**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 4**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆరోగ్య కేంద్రం .. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఆసుపత్రి.. స్వతహా వైద్యుడు అయినా స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ డాక్టర్ గా తనకున్న అనుభవాన్ని అంతా జోడించి జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా మంచి ఆసుపత్రి ఉండాలనే నిబద్ధతతో చేపట్టిన కార్యక్రమం.. అనుకున్నట్టుగానే ఆసుపత్రి నిర్మాణం పూర్తయి రోగులకు అన్ని రకాల సేవలు అందిస్తుంది.. కొన్ని వసతుల లేమి ఉన్న వాటిని దశలవారీగా సమకూర్చుకుంటున్న ఆస్పత్రి.. అయితే ప్రస్తుతం ఆస్పత్రి ఆవరణలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు పూర్తిగా బురదమయమైంది..జగిత్యాల జిల్లా నుండి మాత్రమే కాకుండా పక్కనే ఉన్న నిర్మల్ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు కూడా ప్రతిరోజు వందలాదిమంది రోగులు చికిత్స కోసం మాత శిశు ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారు..

**ఈ ఆస్పత్రిలో అన్ని రకాల వసతులు ఉండడం**
ముఖ్యంగా గర్భిణీ మహిళలు ప్రసవానికి కావలసిన అన్ని సదుపాయాలు అందుబాటులో ఇతర జిల్లాల నుండి కూడా ప్రజలు ఎక్కువగా జగిత్యాలలోని మాత శిశు ఆరోగ్య కేంద్రం వైపే మొగ్గు చూపుతున్నారు.. రోగులు ఎక్కువగా వచ్చే ఈ ఆస్పత్రిలో ఇలా ఆవరణ అంతా బురదమయంతో ఉండడంతో ఆసుపత్రికి వచ్చే రోగులతో పాటు వారి సంబంధికులు కూడా ఎన్నో అవస్థలు ఎదుర్కొంటున్నారు.. ఇంత ప్రతిష్టాత్మకమైన ఈ ఆసుపత్రి ప్రాంగణమంతా ఇలా



బురదతో నిండి ఉండడం దీన్ని అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. వెంటనే ఆసుపత్రి ఆవరణ అంతా సరి చేయాలని లేనియెడల బురదలో ఎవరైనా జారిపడే అవకాశం ఉంది.. అంతేకాకుండా ద్విచక్ర మరియు ఇతర వాహనాలు కూడా బురదలో కురుకుపోయే ప్రమాదం లేకపోలేదు.. కావున ఇకనైనా సంబంధిత అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఆసుపత్రి ప్రాంగణం అంతా శు భ్రపరచాలని ప్రమాదాలు జరగకుండా నివారించాలని జగిత్యాల జిల్లా వాసులే కాకుండా ఇతర జిల్లా వాసులు కూడా కోరుతున్నారు..

## నాగం శ్రీరామ్ రెడ్డి మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి



మీడియా టుడే, ఆగస్టు04/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు నాగం నరేష్, సందీప్ రెడ్డిల తండ్రి నాగం శ్రీరామ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహ చారి, గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేష్, ఉపాధ్యక్షులు ఉగ్గె నరేష్, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకన్న, కిసాన్ సెల్ అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, నాగం లక్ష్మారెడ్డి, పంజాల నర్సయ్య, జన్నాయికోడె యుగంధర్, వార్డు సభ్యులు బూడిద శేఖర్, రాగటి మత్స్యగిరి, రంగ సంధ్యారాణి శ్రీనివాస్, తవిటి శైలజ రాజు, మాజీ వార్డు సభ్యులు కోరే మల్లేష్, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్, బూత్ ఏజెంట్లు ఎండీ మజీద్, తవిటి రాజు, నాయకులు బొంత అంజయ్య, దిగోజు రమేష్ చారి,యాస వెంకటేశ్వర్ రెడ్డి,ఎలిమినేటి మహేష్, కందడి మధు, బత్తిని చందు, దిగోజు భరత్, ఎలిమినేటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాటి మంజులకి మిత్ర రత్నావళి బిరుదు ప్రదాన సత్కార పత్రం

**మీడియా టుడే, ఆగస్టు04/ఆలేరు ఆర్సీ:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కవయిత్రి పత్తిపాటి మంజుల వ్రాసిన తెలుగు భాష మాధుర్యాన్ని, తెలుగు సంస్కృతి ఔన్నత్యాన్ని, మన సంప్రదాయాల వైభవాన్ని తన అద్భుతమైన కవితా శిల్పంతో సజీవంగా ఆవిష్కరించి, సాహిత్యరంగంలో విశిష్టమైన సేవలను అందిస్తూ, పాఠక హృదయాలను అలరిస్తున్న పత్తిపాటి మంజులకి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ స్నేహం అనే పవిత్ర బంధానికి ప్రతీకగా నిర్వహించిన జులై 30 స్నేహితుల దినోత్సవం సందర్భంగా, తెలుగు భాష-- సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే స్ఫూర్తిదాయకమైన కవిత్వాన్ని రచించిన మీ సాహిత్య ప్రతిభను, సాంస్కృతిక నిబద్ధతను గౌరవిస్తూ"మిత్ర రత్నావళి"బిరుదును విజయవాడలో ఆగస్టు 2 తేదీ హనుమంతరాయ గ్రంథాలయశీలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ వారు అత్యంత గౌరవంతో ప్రదానం చేయడంజరిగింది.

# డిప్ సైడ్ గని మణుగూరుకు మణిహారం - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### - ఉత్పత్తి ప్రారంభించి మణుగూరు ఖ్యాతిని నిలబెట్టాలని పిలుపు



**మణుగూరు,ఆగస్టు 4(మీడియా టుడే):**
పీకేఓసీ (PKOC) డిప్ సైడ్ గనిని సింగరేణికి కేటాయించడం సింగరేణి కార్మికుల ఐక్య పోరాటానికి దక్కిన విజయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గని కేటాయింపుపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పీకేఓసీ-2 గనిలో కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన పిట్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు వత్సవాయి కృష్ణంరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీకేఓసీ డిప్ సైడ్ గని మణుగూరు ఏరియాకు మణిహారంలాంటిదని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ఉత్పత్తి ప్రారంభించి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం ద్వారా మణుగూరు పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుడి కుమారుడిగా ఈ గని సింగరేణికి రావడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. మణుగూరు భవిష్యత్తు దృష్ట్యా ఈ గనిని సింగరేణికి కేటాయించేలా తాను ఎమ్మెల్యేగా నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ నాయకులు, సింగరేణి యాజమాన్యానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**గనితో ఉపాధి, ఆదాయానికి ఊతం.**
పీకేఓసీ డిప్ సైడ్ గనికి సుమారు 20 సంవత్సరాల గని జీవితం, 181 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు, జీ-8 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ గని ద్వారా ఏటా సుమారు రూ.1,500 కోట్ల ఆదాయం లభించే అవకాశముందని పేర్కొన్నారు. సుమారు 607 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఈ గని ద్వారా 1,000 మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి కొనసాగడంతో పాటు 1,500 మందికిపైగా ఓబీ కార్మికుల ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని చెప్పారు. అలాగే సింగరేణి శాశ్వత కార్మికుల బదిలీ సమస్యలు కూడా తగ్గనున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ నాయకులు సి. త్యాగరాజన్, ఏరియా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి సిల్వేరు గట్టయ్య, దాట్ల సందీప్, జీవరత్నం, రామారావు, ఎం. శ్రీనివాస్, భాగం రవి, దశరథ్, మల్లేష్ యాదవ్, అనిల్ యాదవ్, ప్రతాప్ రెడ్డి, పిట్ సెక్రటరీలు, కాంగ్రెస్ నాయకులు, సింగరేణి అధికారులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## త్రిపురారం మండల కేంద్రంలోని దుబ్బ అంగన్‌వాడీ కేంద్రం-2లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




**త్రిపురారం జూలై 4 మీడియా టుడే నల్లగొండ జిల్లా బ్యూరో)**
త్రిపురారం మండల కేంద్రంలోని దుబ్బ అంగన్‌వాడీ కేంద్రం-2లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ గోపిశెట్టి మల్లీశ్వరి, ఉపసర్పంచ్ అనుముల నాగమణి పాపిరెడ్డి, 11వ వార్డు సభ్యుడు గోపు శ్యాంసుందర్ రెడ్డి, 12వ వార్డు సభ్యురాలు పేలూరు రాణి పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరమని, పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలలో రోగనిరోధక శక్తిని పెంపొందించే విలువైన పోషకాలు ఉంటాయని తెలిపారు. బిడ్డ పుట్టిన తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు తల్లిపాలలోనే లభిస్తాయని వివరించారు. ఆరు నెలలు పూర్తయిన వెంటనే అనుబంధ పోషకాహారాన్ని ప్రారంభించడం వల్ల బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడుతుందని చెప్పారు. ప్రతి తల్లి ఈ సూచనలను పాటిస్తూ రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, ఆశా వర్కర్ ఎస్.కె. పర్వీన్ జహా, కె. మంగమ్మ, ఎ. మంగమ్మ, నేతి శైలజ, ముష్ని ఏలేశ్వరి, పడిసల సరిత, అంగన్‌వాడీ హెల్పర్ డాలు ఎలిశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పోలీస్ కానిస్టేబుల్‌డ ఎస్ఐ కోచింగ్ సెంటర్



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 04)**
గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బి కే ఎన్ ఆర్ స్టడీ సర్కిల్ నందు ప్రారంభం కానున్న ఉచిత పోలీస్ కానిస్టేబుల్ డ ఎస్ఐ కోచింగ్ సెంటర్ ఏర్పాట్లను మాజీ కౌన్సిలర్ తుమ్మల నరసింహ యాదవ్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి వంట భాస్కర్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యుత్ సదుపాయాలు, విద్యార్థులకు అవసరమైన డెస్కులు, బెంచీలు ఇతర మౌలిక వసతులను పరిశీలించి, అన్ని ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేసి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, సూచించారు. యువతకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించి ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో తోడ్పడాలనే లక్ష్యంతో ఈ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుమ్మల నరసింహ యాదవ్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, వంట భాస్కర్. ఎమ్మనప్పగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీలతో ఉపాధి అవకాశాలు మెరుగు

**యువతకు ఆధునిక శిక్షణ అందిస్తాం- విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ట్రైనింగ్ ఇప్పిస్తాం**

**మంత్రి వివేక్ వెంకటస్వామి - రుద్రంగిలో రూ.45 కోట్లతో ఏటీసీ కేంద్రానికి భూమి పూజ**

**రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన**

**హాజరైన డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణా శాఖ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే,ఆగస్టు 04**

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణ శాఖ ఐఏఎస్ ఏ నిర్మల క్రాంతి వెస్లీ,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ప్రజాప్రతినిధులు , అధికారులు ఘన స్వాగతం పలికారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వినిపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పెన్షన్లకు సంబంధించిన కీలక ప్రకటన చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో రూ. 4000 వేల కోట్లతో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఐటీఐలను రాష్ట్ర ప్రభుత్వం.ఆధునీకరిస్తోందన్నారు .రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు.జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకొని విదేశీ భాషల శిక్షణ అందిస్తున్నామని, రుద్రంగికి జర్మన్ భాషా శిక్షకుడిని పంపించి 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగ పడే విధంగా ఏటీసీల్లో నూతన కోర్సులు ప్రవేశ పెడతామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఎస్పీలుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..రుద్రంగిలో 1986లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటై విద్యాభివృద్ధికి దోహదపడిందన్నారు మూడపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో 2500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వివరించారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధి చేయిస్తున్నామని, విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించామని వివరించారు. త్వరలో హ్యామ్ ద్వారా వివిధ రోడ్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం రూ.45 కోట్ల భూసేకరణ చేపట్టామని తెలిపారు. ఆయా పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆలయ విస్తీర్ణం పెరుగుతుందని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వేములవాడ రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, మూలవాగుపై రెండో వంతెన నిర్మాణం తుది దశకు చేరుకుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం పక్కగా అమలు చేస్తోందన్నారు. రుద్రంగి ఏటీసీలో 288 మంది విద్యార్థులు ఏడు కోర్సుల్లో శిక్షణ పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మర్రిపల్లిలో రైతు విజ్ఞాన కేంద్రం, ఆధునిక గోశాల కోసం చెరో 40 ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు.

**పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ**

ఏటీసీల ద్వారా ప్రస్తుత పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇస్తారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ప్రత్యేక చొరవతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. ప్రస్తుత మార్కెట్ డిమాండ్ అవసరమైన కోర్సులు రూపొందించారని తెలిపారు. ఏటీసీల్లో ఏడు కోర్సులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఏఐ, డ్రోన్ టెక్నాలజీ, ఇతర ఆధునిక కోర్సులలో శిక్షణ అందించి.. ఉపాధి అవకాశాలు కూడా వస్తాయని తెలిపారు. నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. స్థానిక ఏటీసీ కేంద్రం ఈ ప్రాంతం వారికి చాలా కీలకమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకుల తిరుపతి, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసాచారి, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, సర్పంచ్ గండి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

**ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించండి -ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధిలో పరిశ్రమల భాగ్యస్వామ్యం మరింత పెరగాలి..**

**బాల వికాస ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం..**

**అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 4 :** ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఉందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని.. వాటి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. విద్యారంగం అభివృద్ధికి బాల వికాస ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని వారికి సూచించారు. గడ్డపోతారా మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను మంగళవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..ఇష్టపడి చదివి, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. విద్యార్థులు విద్యను కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగడానికి ఒక సాధనంగా భావించాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఆయన, ప్రతిభకు కృషి తోడైతే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు అత్యధికంగా విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని పరిశ్రమలు విద్యారంగం అభివృద్ధికి మరిన్ని సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. పాఠశాల నుండి ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డు లేకపోవడం మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం ప్రత్యక్షంగా చూస్తున్నానని.. వెంటనే సిసి రోడ్డు నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ తాన్యను ఆదేశించారు. వావిలాల గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ తాన్య, బాల వికాస్ ఫౌండేషన్ అధ్యక్షులు ఇంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, కౌన్సిలర్లు అశోక్, సతీష్, కో ఆప్షన్ సభ్యులు రవీందర్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఆయా వార్డుల ప్రజా ప్రతినిధులు, ప్రోగ్రాం మేనేజర్ తిరుపతి, మోల్డ్ టెక్ పరిశ్రమ ప్రతినిధి ఉగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**పోటీ ప్రపంచంతో పోటీపడాలి- పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవాలి.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**





**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జులై04(మీడియా టుడే)**

విద్యార్థినీ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, పోటీ ప్రపంచంలో పోటీ పడాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో 2 కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనం, అదనపు తరగతి గదులు, ప్రయోగశాల భవనాలను, జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని, ప్రపంచంలో మానవుడు తలుచుకుంటే సాధ్యం కాంతి ఏమీ లేదని అన్నారు.

గొప్ప చదువులు చదివి సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని, ప్రతి ఒక్కరికి సంస్కారం, ధ్యానం ఎంతో అవసరమని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు నూతన విద్యా బోధన చేసి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. రానున్న పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలోనే విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు విద్యను బోధించాలని, ప్రభుత్వం విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య తలెత్తిన ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రపంచంలో మహిళలు ఏమి తక్కువ కాదని, మహిళలు గొప్ప పదవులు నిర్వహించి ప్రపంచంలో అగ్రగామిలో నిలిచారని అన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాల పరిసర ప్రాంతాలలో ఒక్క మొక్కను నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యత తీసుకోవాలని, చెట్లతోనే అహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యాబోధన పై పిల్లలకు అందిస్తున్న ఆహారంపై పరిశీలిం చడానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని మంత్రి అన్నారు. అంతకుముందు పాలంపేటలోని రామప్ప దేవాలయం వద్ద ప్రసాద్ పథకం రూ.61.99 కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన గడువులోగా నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, టూరిజం, డిఈ నటరాజ్, ఏ ఈ విజయ్, ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, డి ఈ అరుణ్ కుమార్, ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 04**





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజువీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి. ఈ క్రింది అంశాలపై సమగ్రంగా చర్చించి, సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికగ్రామ సంఘాల ద్వారా ఫార్మ్ పాండ్స్ ఏర్పాటుపాఠశాల విద్యార్థుల యూనిఫాం కుట్టింపు కార్యక్రమం ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వై. ప్రేమలత, ఏపిఎం అంజయ్య, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ కె. శ్రీ కీర్తి, ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## ఆగస్టు 10న జైలు భరోను విజయవంతం చేయండి సిఐటియు అంగన్వాడీ యూనియన్ పిలుపు



**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 04.**

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సమావేశం మంగళవారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏరమేష్ బాబు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడానికి నిరసిస్తూ అదేవిధంగా స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయాలని వీపీజీ రాంజీ చట్టం ని రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు జరపాలని విత్తన చట్టాన్ని విద్యుత్ కేంద్రీకరణ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని రైతుల పంటలకు గిట్టుబాటు ధరను అమలు జరపాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలతో పాటు రైతు వ్యవసాయ కూలీ సంఘాలు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ బరో కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని ఆయన అన్నారు.ఆ ఉద్యమ స్ఫూర్తితో జిల్లాలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని తమ ఐక్యతను చాటాలని ఆగస్టు 10న అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యలపై నిరసన వ్యక్తం చేయాలని అందుకు ఐక్య పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే దేవగంగు,పి.స్వర్ణ జిల్లా నాయకులు శివరాజమ్మ,జ్యోతి,రాజ్యలక్ష్మి, సందీప,సరిత, చంద్రకళ, మంజుల, తదితరులతో పాటు ఆయా మండలాల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో బ్లాక్ మనీ మోసం భాగోతం బయటపెట్టిన పోలీసులు। రూ.13 లక్షలు వసూలు చేసిన నిందితుడు అరెస్ట్

**DSP R. సతీష్ కుమార్, పాల్వంచ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్**



**(మీడియా టుడే ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు**

అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లాక్ మనీ పేరుతో అమాయకులను మోసం చేస్తున్న పత్తిపాటి ప్రేమ్ చందు అనే నిందితుడిని అశ్వారావుపేట పోలీసులు అరెస్ట్ చేశారు.బ్లాక్ పేపర్లను ప్రత్యేక రసాయన ద్రావణంలో ముంచితే రూ.500 నోట్లుగా మారుతాయని నమ్మించి, అశ్వారావుపేటకు చెందిన మదుబాబు నుండి ముందుగా రూ.11 లక్షలు, అనంతరం రసాయనాల కొనుగోలు పేరుతో మరో రూ.2 లక్షలు తీసుకుని మొత్తం రూ.13 లక్షలు మోసం చేసినట్లు ఒప్పుకున్నాడు.నిందితుడి వద్ద నుండి మోసానికి ఉపయోగించిన రూ.500 నోట్ల పరిమాణంలో కట్ చేసిన 20,000 బ్లాక్ పేపర్లు (20 కట్టలు), బ్లాక్ పేపర్లను నోట్లుగా మారుస్తామని చెప్పందుకు ఉపయోగించిన 2 రసాయన ద్రావణాల సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసు వివరాలను పాల్వంచ ఙుశ్రా =. సతీష్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వెల్లడించారు. నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న వస్తువులను సీజ్ చేసి రిమాండ్ కు తరలించారు.నిందితుడు గతంలో కూడా నకిలీ కరెన్సీ, మోటార్ సైకిల్ దొంగతనం వంటి కేసుల్లో బాచుపల్లి, రామచంద్రపురం మరియు కూకట్పల్లి పోలీస్ స్టేషన్లలో నిందితుడిగా ఉండి జైలుకు వెళ్లి వచ్చినట్లు విచారణలో తెలిసింది

## గ్రామదేవతల ఉత్సవాలకు లక్ష విరాళం

**దేవాలయ కమిటీకి అందజేసిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 4 :**



పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదలలో నిర్వహించనున్న ఆషాడ మాస బోనాల పండుగ ఉత్సవాల సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గ్రామదేవతల ఉత్సవాల నిర్వహణ కోసం 1,00,000 (లక్ష రూపాయల) విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్ రెడ్డి కి విరాళం అందించి, బోనాల ఉత్సవాలు ఘన విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సిహెచ్. కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యారెడ్డి, కౌన్సిలర్స్ కత్తుల రమేష్, సరెడ్డిగారిపద్మ, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామ పెద్దలు పడమటి లక్ష్మారెడ్డి, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి,వెంకట్ రామ్ రెడ్డి, సత్యనారాయణ, పొన్నాలశ్రీనివాస్ రెడ్డి, సదానంద రెడ్డి నరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు, జయపాల్ రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

## కొత్త యాప్ ద్వారా అన్ని రకాల ఎరువుల బుకింగ్: ఏడీఏ బి. తాతారావు.



మణుగూరు,ఆగస్టు 4(మీడియా టుడే): రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సులభతరం చేసేందుకు ఆగస్టు 6 నుంచి కొత్త విధానాన్ని అమలు చేయనుంది. ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు రాష్ట్రంలోని మరో 10 జిల్లాల్లో యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్ తదితర అన్ని రకాల ఎరువుల బుకింగ్, విక్రయాలు ఫీఫీఔఫీ యాప్ ద్వారానే జరుగుతాయని మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు తాతారావు తెలిపారు. ఇప్పటి వరకు పాత యాప్‌లో కేవలం యూరియా మాత్రమే బుక్ చేసుకునే అవకాశం ఉండగా, కొత్త యాప్‌లో అన్ని రకాల ఎరువులను ఒకే వేదికపై బుక్ చేసుకునే సౌకర్యం కల్పించారు. రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఫీఫీఔఫీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఆధార్ నంబర్ లేదా ఫార్మర్ ఐడీతో లాగిన్ అయి పంట వివరాలు నమోదు చేసి అవసరమైన ఎరువులను బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ పూర్తయిన తర్వాత క్యూఆర్ కోడ్ ,బుకింగ్ ఐడీ లభిస్తాయి. వాటిని చూపించి ఎంపిక చేసిన డీలర్ వద్ద రెండు రోజులలోపు ఎరువులు పొందవచ్చు. కొత్త యాప్‌లో బుకింగ్ రద్దు చేసుకునే అవకాశం కూడా ఉంది. రైతులు తమకు నచ్చిన డీలర్‌ను ఎంపిక చేసుకుని బుకింగ్ చేసుకోవచ్చు. పట్టాదారు రైతు తరఫున కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధులు కూడా ఎరువులు తీసుకోవచ్చు. కౌలు రైతులు, ఎన్‌డీఎస్ రైతులకు కూడా ఈ యాప్ ద్వారా ఎరువులు పొందే అవకాశం కల్పించారు. ఆగస్టు 5 వరకు పాత యాప్‌లో చేసిన బుకింగ్‌లు కూడా ఆగస్టు 6 నుంచి కొత్త యాప్‌లో కనిపిస్తాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. మణుగూరు డివిజన్ పరిధిలోని పినపాక, అశ్వాపురం, కరకగూడెం, మణుగూరు, ఆళ్లపల్లి, గుండాల, బూర్గంపహాడ్ మండలాల రైతులు ఈ కొత్త విధానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సంబంధిత ఏఈఓ, ఏఓ లేదా ఎంఏఓలను సంప్రదించాలని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**తానూర్ మండల సర్వసభ్య సమావేశంలో**

**సమస్యలపై అధికారులకు కీలక ఆదేశాలు**



**తానూర్:** సర్పంచ్‌లు అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచించారు, మంగళవారం తానూర్ మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లకు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు, సమావేశంలో సర్పంచ్‌లు లేవనెత్తిన ప్రతి సమస్యను రాబోయే 45 రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**మిషన్ భగీరథ అధికారులపై సర్పంచ్‌ల ఆగ్రహం:**

సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు,ఈ క్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు,ఫోన్ చేసినా పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు,?నీటి సమస్యలు: నందిగాం, జౌలా (బి), బోంద్రేట్, దహగాం గ్రామాల్లో తీవ్ర నీటి సమస్య ఉందని, ట్యాంకుల నుంచి నీరు రావడం లేదని బోంద్రేట్ సర్పంచ్ రవీందర్ పటేల్ సహా పలువురు సర్పంచ్‌లు వాపోయారు,

దహగాం గ్రామ ట్యాంక్ వద్ద ఉన్న లీకేజీని వారం రోజుల్లోగా పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని మిషన్ భగీరథ ఏఈని ఎమ్మెల్యే ఆదేశించారు,

?సమావేశానికి ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు,ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీధర్, తహసీల్దార్ మహేందర్ నాథ్, ఎంఈఓ నరేందర్, సొసైటీ చైర్మన్ నారాయణరావు పటేల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భారత జాతీయ మహిళా సమైక్య 4వ మహాసభను విజయవంతం చేయాలి



**మీడియా టుడే, ఆగస్టు04/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో బుధవారం రోజు భారత జాతీయ మహిళా సమైక్య (చీఫీ×ఔ) జిల్లా నాలుగో మహాసభను విజయవంతం చేయాలని మోటకొండూరు మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మహిళా సంఘం నాయకురాలు దామెర లక్ష్మి, బీరకాయల లక్ష్మి,బీరకాయల మణెమ్మ, గొట్టిపాముల శోభ, సమ్మడి మంజుల, బీరకాయల లవణ్య ,బీరకాయల అరుణ, ఇప్ప సిద్దెలమ్మ, బీరకాయల చిన్న ఎల్లమ్మ, పన్నీరు భాగ్యమ్మ, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగానికి పెద్ద పీట

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**ములుగు జిల్లా జులై04(మీడియా టుడే)**

రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ పెద్ద పీట వేస్తున్నదని, పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు తో కలసి మంత్రి నూతన సదరం శిబిరం, యుడిఐడి భవనాన్ని, ఆక్సిజన్ ప్లాంట్, అర్థో, గైనిక్, జనరల్ సర్జరీ, ఈ ఎన్ టి విభాగాలకు సంబంధించిన నాలుగు ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య శాఖ మంత్రి దామోదర నరసింహ పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, రానున్న రోజులలో జిల్లా కేంద్రంలో ప్రత్యేక డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా ఆసుపత్రి ఇరుకుగా ఉన్న కారణంగా మరో ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో కన్నా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందడం ఆశించదగ్గ విషయమని, ప్రైవేట్ హాస్పిటల్స్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ ఛైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, జిల్లా ఆస్పత్రి వైద్యాధికారి చంద్ర శేఖర్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డ్రగ్స్ ,గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

**ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు**

**డ్రగ్స్, గంజాయి క్రయ, విక్రయాల సమాచారం పోలీస్ వారికి అందించాలి**

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్**
**మీడియా టుడే,ఆగస్టు 04**

మంగళవారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే .ఆదేశాల మేరకు ఆర్.ఐ (అడ్మిన్) ఆధ్వర్యంలో నార్కోటిక్ జాగిలం సహాయంతో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కిరాణా షాప్,పాన్ షాప్స్, బస్టాండ్ , విద్యాసంస్థల పరిసరప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగాఅధికారులు మాట్లాడుతూ. ..జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, క్రయ, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలు, బస్టాండ్‌లు వంటి ప్రజా రద్దీ ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో నార్కోటిక్ జాగిలాల సహాయంతో తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొంటూ, వాటి దుష్పరిణామాలపై ప్రజలు, విద్యార్థులు, యువతలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111కు లేదా సమీప పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా



గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ పోస్టర్ ఆవిష్కరణ




**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 4:**

మెదక్ నియోజకవర్గ తెలంగాణ రక్షణసేన (టీఆర్ఎస్) పార్టీ కార్యాలయం, ఇంద్రపురి కాలనీలో గురువారం నిర్వహించనున్న "సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ" పోస్టర్‌ను మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బట్టి అజయ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బట్టి అజయ్ మాట్లాడుతూ, తెలంగాణ పోరాటాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, మహిళలు, యువతకు సమాన అవకాశాలు, సముచిత ప్రాధాన్యం కల్పించడమే "సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ" ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ మహాసభ ప్రజల ఆకాంక్షలకు కొత్త దిశను చూపించే చారిత్రాత్మక సభగా నిలుస్తుందన్నారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఆగస్టు 6న ఉదయం 10 గంటలకు హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలో ప్రముఖ నాయకులు పాల్గొని సామాజిక న్యాయ తెలంగాణ సాధనకు సంబంధించిన కార్యాచరణను ప్రజలకు వివరిస్తారని చెప్పారు. మెదక్ నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఇప్పా రమేష్, కసాపురం అశోక్, టౌన్ ఇన్‌చార్జ్ కేవల్ నందకుమార్, టీఆర్ఎస్ స్టూడెంట్ వింగ్ జిల్లా అధ్యక్షుడు జునైద్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వీరస్వామి, దగడ్ శ్రీకాంత్, ఎల్లం, నవీన్, భాను, ప్రేమ్, సయ్యద్ ఇమ్రోజ్, సోహైల్, రేహాన్, అర్సలాన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే సహించం

## -బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఎం. ఉదయ్ గౌడ్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 4 :** విద్యార్థుల భవిష్యత్తుతో చేలగాటమాడితే సహించేదిలేదని బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఎం ఉదయ్ గౌడ్ కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు. నూతల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఫీజు బకాయి బిజెపి లడాయి కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఏం ఉదయ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్మూర్ మున్సిపాలిటీలోని విజేత డిగ్రీ, నరేంద్ర డిగ్రీ, ఉమెన్స్ సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించి, మిస్సుడు కాల్ మరియు క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఉదయ్ గౌడ్, కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఫీజులు చెల్లించలేక వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, కొంతమంది అప్పులు చేసి చదువులు కొనసాగించే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు బీజేవైఎం పోరాటం ఆగదని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఫీజు బకాయి బీజేపీ లడాయి ఉద్యమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. కళాశాలల్లో ప్రత్యక్షంగా విద్యార్థులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని, మిస్సుడు కాల్ మరియు క్యూఆర్ కోడ్ ద్వారా సంతకం చేసి విద్యార్థుల న్యాయమైన డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు



వెంటనే చొరవ చూపి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలకు కృషి చేయాలని, లేనిపక్షంలో ఇందూరు జిల్లాలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకుడు కలిగోట ప్రశాంత్, ఆర్మూర్ పట్టణ బీజేవైఎం ఉపాధ్యక్షులు నాయకులు యాదాద్రి వంశీ, మనీష్, చరణ్ గౌడ్, కార్యదర్శులు శ్రీకాంత్, పవన్, ధనుంజయ్, శ్రీహరి, నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

సర్పంచ్ లు గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. మంగళవారం తానూరు ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక సమావేశం నిర్వహించిన సందర్భంగాఆయన మాట్లాడారు. సర్పంచ్ లు అధికారులు కలిసి సమన్వయంతో పని చేస్తేనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతోపాటు గ్రామ అభివృద్ధి జరుగుతుందన్నారు. సమావేశంలో సర్పంచ్ లు లేవనెత్తిన అంశాలను 45 రోజుల్లో



పరిష్కరించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు తీతంగా సర్పంచ్ లకు సహకరిస్తానని అన్నారు. సమావేశంలో అధికారులు శాఖల వారీగా తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో సర్పంచ్ లు ఎమ్మెల్యే సమక్షంలో సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యే, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

మీడియా టుడే

బుధవారం, ఆగస్టు 5, 2026

## బసంతపురం గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం

మీడియా టుడే, ఆగస్టు04/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బసంతపురం గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం సర్పంచ్ మెండు సత్తిరెడ్డి రత్నమాల మరియు వార్డ్ మెంబర్స్ ఆధ్వర్యంలో నిర్వహించడంజరిగింది. ఇందులో ఘునాథపురం డాక్టర్ భాస్కర్ మరియు బసంతాపురం గోపాలమిత్ర మహేష్ మరియు బసంతపురం గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేశారు.సర్పంచ్ మెండు సత్తిరెడ్డి రత్నమాల ఆధ్వర్యంలో గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమని గ్రామ రైతులు సర్పంచ్ ని అభినందించడం జరిగింది

## యాదగిరిగుట్ట దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మని అభినందించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి

మీడియా టుడే, ఆగస్టు04/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా ఇటీవల నియమితులైన పోచబోయిన ఈశ్వరమ్మని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి యాదగిరిగుట్ట స్వామి వారి పవిత్ర ప్రసాదాన్ని అందజేసి, శాలువాతో సత్కరించారు. దేవాలయ బోర్డు సభ్యురాలిగా నూతన బాధ్యతలు స్వీకరించినందుకు గాను ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. యాదాద్రి క్షేత్ర అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు ఈశ్వరమ్మ తన వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా సునిత ఆకాంక్షించారు.

## అత్యవసర రోగికి ప్లేట్లెట్స్ దానం చేసిన చిట్టెపు శేఖర్ రెడ్డి

మిర్యాలగూడ జూలై 4

మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో )




మానవత్వాన్ని చాటుకున్న శివ సూర్య కార్ కన్సల్టెన్సీ ప్రతినిధి -- రక్తదానంపై అవగాహన కల్పించాలని పిలుపు అత్యవసరంగా ప్లేట్లెట్స్ (రక్త కణాలు) అవసరమైన పి. లక్ష్మణ్ గారికి మంగళవారం రివర్ హాస్పిటల్లో బిం పాజిటివ్ ప్లేట్లెట్స్ దానం చేసి శివ సూర్య కార్ కన్సల్టెన్సీకి చెందిన చిట్టెపు శేఖర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు.రోగి పరిస్థితిని తెలుసుకున్న వెంటనే స్పందించిన శేఖర్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని ప్లేట్లెట్స్ దానం చేయడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, “రక్తదానం, ప్లేట్లెట్స్ దానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు ప్రాణాధారం అందించవచ్చు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి” అని పిలుపునిచ్చారు.సామాజిక సేవ పట్ల శేఖర్ రెడ్డి చూపుతున్న నిబద్ధతను స్థానికులు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 4)

నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య పూర్ణకుంభంతో, వేదమంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, యువత విద్య, ఉపాధి రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా మరింత పురోగతి సాధించాలని స్వామివారిని జిల్లా కలెక్టర్ ప్రార్థించారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య, శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, ఆలయ పురాతన వైభవం, భక్తుల విశ్వాసం, నిత్య పూజా కార్యక్రమాలు, వార్షిక ఉత్సవాల ప్రాముఖ్యత గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ దేవాలయం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులను ఆకర్షిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమని, స్వామివారి దర్శనంతో భక్తులు తమ కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారని తెలిపారు.వేద పండితులు వేదాశీర్వచనాలతో జిల్లా కలెక్టర్‌ను ఆశీర్వదించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని ఆలయ విశిష్టతను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిశుభ్రత, మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ఆలయాన్ని సందర్శించే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఆలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఎంపీడీవో సుధాకర్, స్థానిక ఎస్సై, వివిధ శాఖల అధికారులు, ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితుల్లో పంటల వైవిధ్యీకరణను అవలంబించాలి - ఏడీఏ నిర్మల



మీడియా టుడే,ఆగస్టు 04/ఆలేరు ఆర్సీ:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ఆలేరు వ్యవసాయ సహాయ సంచాలకులు నిర్మల పలు పంటల క్షేత్రాలను మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా దగ్గరగా విత్తుకునే విధానంలో సాగు చేసిన పత్తి, కంది, వేరుశెనగ అంతర పంటలు, కంది, పెసర వంటి పంటల వైవిధ్యీకరణ చేపట్టిన క్షేత్రాలను పరిశీలించి,రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏడీఏ నిర్మల మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణను అవలంబించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. దగ్గరగా విత్తుకునే విధానంలో పత్తి సాగు చేయడం వల్ల ఎకరాకు మొక్కల సంఖ్య పెరిగి, అధిక దిగుబడులు సాధించడంతో పాటు నీరు, ఎరువుల వినియోగంలో సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. అలాగే కంది--వేరుశెనగ అంతర పంటల సాగు రైతులకు అదనపు ఆదాయాన్ని అందించడంతో పాటు భూసారాన్ని మెరుగుపరుస్తుందని, పప్పుధాన్య పంటల సాగు వల్ల నేలలో నత్రజని స్థిరీకరణ జరిగి తదుపరి పంటలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ చీడపీడలు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ అధికారులు సూచించే శాస్త్రీయ సాగు యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండల వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. అశోక్ కుమార్ పాల్గొని రైతులకు పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. సంబంధిత రైతులు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తును తాకట్టు పెట్టిన మోడీ విధానాలు

**దేశాన్ని తిరోగమన దిశగా నెడుతున్న కేంద్ర ప్రభుత్వం**

**ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువత ఉద్యమించాలి**

**ఘనంగా ఆత్మకూరు(ఎం)మండలంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎఐవైఎఫ్ నిర్మాణ మహాసభ**

**ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర**




మీడియా టుడే, ఆగస్టు04/ఆలేరు ఆర్సీ:

దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, విద్య, వైద్య రంగాల నిర్లక్ష్యం, ప్రజాస్వామ్య హక్కులపై పెరుగుతున్న ఆంక్షలు యువత భవిష్యత్తును తీవ్ర అనిశ్చితిలోకి నెట్టాయని, దేశాన్ని తిరోగమన దిశగా నెడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరకంగా దేశ యువత, విద్యార్థులు సంఘటితంగా ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. ఎఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా నిర్మాణ మహాసభ ఆత్మకూరు (ఎం)మండలం ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఎఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన జరిగింది. మహాసభల సూచికంగా యువజన సంఘం జెండాను ధర్మేంద్ర ఎగురవేసి మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలనుతగ్గించడం,కాంట్రాక్టీకరణ-- ఔట్‌సోర్సింగ్‌ను ప్రోత్సహించడం, విద్యను సామాన్యులకు దూరం చేయడం ద్వారా దేశాన్ని సామాజిక, ఆర్థికంగా తిరోగమన దిశగా నడిపిస్తోందని విమర్శించారు. తెలంగాణలోనూ ఖాళీ పోస్టుల భర్తీలో జాప్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాల కొరత తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. దేశాన్ని నిర్మించాల్సిన యువశక్తిని నిరుద్యోగం,వలసలు,అస్థిర ఉద్యోగాలు వెంటాడుత ున్నాయని, విద్యార్థులు, యువజనులు అనేక సమస్యలతో పోరాడుతున్నప్పటికీ పాలకులు మూల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఖాళీలను వెంటనే భర్తీ చేయడం, ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయడం, రాజీవ్ యువ వికాసం వంటి యువజన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం, ప్రతి జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించడం ప్రభుత్వాల తక్షణ బాధ్యత అని డిమాండ్ చేశారు.అదే విధంగా సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత కేవలం ఉద్యోగం సాధించడం మాత్రమే కాకుండ ా,సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకునే సైద్ధాంతిక అవగాహన కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. “శాంతి,అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం” అనే ఏఐవైఎఫ్ సిద్ధాంతాన్ని యువతలో విస్తృతంగా తీసుకెళ్లి, ప్రజా సమస్యలపై చైతన్యం పెంపొందిస్తూ ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. అలాగే సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని ,యువత, ద్యార్థులు ,ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ నిర్మాణ మహాసభలో ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎండీ. నయీమ్, సుద్దాల సాయి, మొగుళ్ళ శేఖర్ రెడ్డి, బెల్లి శ్రీకాంత్, బద్దుల శ్రీనివాస్,సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కళ్లెం కృష్ణ, సీపీఐ ఆత్మకూరు(ఎం)మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కా దయాకర్ రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా గౌరవధ్యక్షురాలు గుర్రం రాజమణి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నర్సింహాలతో పాటు వివిధ మండలాల నుండి 70మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్**



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 4 :

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ ప్రభుత్వాలను, పాలకులను కోరారు. మంగళవారం ఆర్మూర్ పట్టణంలో ఈ ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న ఆగస్టు 7వ తేదీ నాడు జరగబోయే నేషనల్ హ్యాండ్లూమ్స్ డే సందర్భంగా చేనేత కార్మికులందరికీ శుభాభినందనలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి చేనేత కార్మికుల సమస్యలు ఏంటి? వారు చేస్తున్నటువంటి కృషికి సరైన ప్రతిఫలం లభిస్తుందా? అనే అంశంపైన మాట్లాడారు. ఆర్మూర్, సిరిసిల్ల, రఘునాథపురం, ముంబై, భీవండి ప్రాంతాలతో పాటు ముఖ్యంగా వారణాసిలో చేనేత కార్మికులకు సంబంధించినటువంటి ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు. ఆర్మూర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో అయితే ఇంతకుముందు చేనేతకు ఉన్నంత ప్రాధాన్యం, ఆదరణ ఇప్పుడు లేకుండా పోయిందన్నారు. ఫలితంగా చేనేత కార్మికులకు సరైన ఉపాధి దొరకక, సరైన జీతభత్యాలు, గుర్తింపు కార్డులు లేక పెన్షన్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్నట్టు తెలుస్తోందన్నారు. అందువల్ల ఆగస్టు 7వ తేదీ నాడు చేనేత దినోత్సవం రోజున ప్రభుత్వాలు, పాలకులు శ్రద్ధ వహించి చేనేత కార్మికుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అలాగే ప్రజలు చేనేత దుస్తులను కొనుగోలు చేసి కార్మికులను ప్రోత్సహించాలని కోరారు. చేనేత కార్మికులకు నేరుగా ఆర్థిక భరోసా కల్పించే పథకాలను ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. చేనేత వస్త్రాలకు ఆన్లైన్ మార్కెటింగ్ చేయడంతో పాటు గ్లోబల్ ప్రచారం కల్పించాలన్నారు. ప్రజలందరూ చేనేత కార్మికులను చేనేత పరిశ్రమలను ప్రోత్సహించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికులను కాపాడుకుందాం అన్నారు.

## మన్ననూరు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాల లో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 4):



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల-జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇంటర్మీడియట్ ప్రజల దినోత్సవం విద్యార్థిని సోమవారం మధ్యాహ్నం దుస్తులకు సువాసనల్లే ద్రవకం కంఫర్ట్ సేవించడంతో అస్వస్థతకు గురైనట్లు తెలిసింది విషయం తెలుసుకున్న పాఠశాల సిబ్బంది వెంటనే ఆమె నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాస్ మాస్టర్, స్టాఫ్ నర్స్ దివ్య, పర్యవేక్షణలో వైద్యం అందిస్తున్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న మీడియా ప్రతినిధులు అస్పత్రికి వెళ్లి విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీయగా తాను అస్వస్థతకు గురైనట్లు విద్యార్థిని తెలిపినట్లు తెలిసింది అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడి కాలేదు. పాఠశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. విద్యార్థిని ఆత్మహత్య చేయడానికి పాల్పడటానికి వ్యక్తిగత కారణాల లేక ఇతర కారణాల అనే అంశాలు ప్రస్తుతం స్పష్టత రాలేదు దీనిపై అధికారుల విచారణ అనంతరం పూర్తి వివరాలు వచ్చే అవకాశం ఉంది. గతంలో ఇది గురుకుల పాఠశాలలో వండిన పప్పులో బల్లి పడి ఐదో తరగతి చదువుతున్న సుమారు 30 మంది విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ కు గురైనట్లు విశ్వాసనీయ సమాచారం. ఆ ఘటనను కూడా బయటికి తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటూ విద్యార్థులకు చికిత్స అందించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజా ఘటనతో గురుకుల పాఠశాలలో విద్యార్థినిల సంక్షేమం, భద్రత, ఆరోగ్య పరిస్థితులపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో వైభవంగా గౌండ్ల కులస్థుల బోనాలు

**పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి**



సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే బ్యూరో ఆగస్టు 4.

సంగారెడ్డి పట్టణాల్లో గౌండ్ల కులస్థుల బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా సదాశివపేట పట్టణంలోని దుర్గమ్మ గుడిని సందర్శించిన నిర్మలా జగ్గారెడ్డి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గౌండ్ల కులస్థులు నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిలర్ నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంగారెడ్డి పట్టణంలో జరిగిన గౌండ్ల కులస్థుల బోనాల వేడుకలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు, గొర్రె పొట్టేళ్లతో అలంకరించిన ఫలహారం బండి ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ జోగిని నిషా క్రాంతి బోనం ఎత్తుకుని ఈ ఉత్సవంలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో గౌండ్ల సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, నరేందర్ చక్రవర్తి గౌడ్ , సురేందర్ గౌడ్, నక్క నాగరాజు గౌడ్, ఆర్. సుధాకర్ గౌడ్, దుర్గా గౌడ్, భరత్ గౌడ్, ఫణి, కిరణ్, శ్రీకాంత్ , మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి PDSU ధర్నా.




**భైంసా ఆగస్టు 04 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ్రాణూఖ ఆధ్వర్యంలో మంగళవారం భైంసా పట్టణంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. వీ=ూ కార్యాలయం మెయిన్ గేట్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు విద్యార్థులతో ర్యాలీ చేపట్టి, కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు ఏళ్లుగా పరిష్కారం కాక విద్యార్థులు నష్టపోతున్నారని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించాలని, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలకు కొత్త భవనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పవార్ కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు వి. గోదావరి, నాయకులు సంతోష్, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం ఉద్యమం ఉధృతం



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 4:**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఇతర ప్రాంతానికి తరలిస్తున్నారనే ప్రచారం నేపథ్యంలో మండలంలో ఉద్యమం ఉధృతమైంది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ యువకులు, గ్రామస్తులు ఏకమై పాఠశాలను మండల కేంద్రంలోనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ దశలవారీ ఆందోళనలు చేపడుతున్నారు. ఉద్యమంలో భాగంగా సోమవారం మండలంలోని విద్యాసంస్థలను మూసివేసి నిరసన తెలిపారు. మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నాయకత్వంలో వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించి ఆందోళనకు మద్దతు ప్రకటించారు. మండల కేంద్రానికి కేటాయించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను అదే ప్రాంతంలో నిర్మించాలని, ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ అధికారులు తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఆందోళనకారులు కోరారు. మండల కేంద్రానికి మంజూరైన పాఠశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర ప్రాంతానికి తరలించవద్దని అన్ని రాజకీయ పార్టీల నాయకులు స్పష్టం చేశారు. అధికారులు వెంటనే స్పందించి వెల్దుర్తి మండల కేంద్రంలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ యువకులు, గ్రామస్తులు హెచ్చరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన ఐదుగురు వ్యక్తులు -ఒక్కొక్కరికి పదివేల రూపాయల జరిమానా

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 4 :**



ఆర్మూర్ పట్టణం ఎస్‌హెచ్ ఓ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఐదుగురికి కోర్టులో హాజరు పరచగా ఐదుగురికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 50000/- రూపాయల జరిమానా సెకండ్ క్లాస్ ఆర్మూర్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ విధించినారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు మరియు జైలుశిక్షలు కూడా పెంచారు. ఆర్మూర్ పట్టణం నందు దుకాణ యజమానుదారులు తమ యొక్క దుకాణాలను నిర్మిత సమయంలోపు మూసివేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలను వాహనాలు ఇవ్వకూడదని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ కూడా తెలిపారు.

# చెత్త సేకరణ అస్తవ్యస్తం- స్వచ్ఛత అధ్వాన్నం.

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 4):**



నాగర్ కర్నూల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ముందు "మెయిన్ రోడ్డు" పై "చెత్త వేసిన"పట్టణంలో చెత్త సేకరణ అస్తవ్యస్తంగా మారింది. ఇంటింటా చెత్త సేకరణకు ప్రత్యేకంగా "స్వచ్ఛ ఆటోలు" ఉండగా పర్యవేక్షణ లేక ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఏ సమయంలో చెత్త సేకరిస్తారో, ఎప్పుడు "డుమ్మా" కొడతారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో రోడ్లకు ఇరువైపులా, ఖాళీ స్థలాలు, ఇళ్ల పక్కన "చెత్త"ను పడేస్తుండటంతో పారిశుద్ధ్యం లోపిస్తోంది. రోడ్లపై కుప్పలు..నాలాల్లోకి వ్యర్థాలు పట్టణవ్యాప్తంగా ఏ వీధిలో చూసినా "చెత్త"తో కూడిన కుప్పలే దర్శనమిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతి ఇంటి నుంచి నిత్యం సేకరించాల్సి ఉండగా పట్టణంలో అమలు కావడం లేదు. దుకాణాలు, ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి మాత్రం ఠంఛన్ గా "చెత్త"ను తరలిస్తూ ఇళ్లకు రావడం లేదనే ఫిర్యాదులు అధిక మయ్యాయి ఆర్ సమయానికి "చెత్త బండి" రాకపోవడం వల్ల కొన్ని చోట్ల ఇంటి యజమానులు "చెత్త" బయట పడేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు చెత్త సేకరణ వ్యవస్థను సక్రమంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి: డీలర్ సురేష్ శానే




**భైంసా ఆగస్టు 03 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
భైంసా పట్టణంలోని శాస్త్రి నగర్, గోపాల్ నగర్ ప్రాంతాల్లో ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్ షాపులు) దుకాణాల్లో రేషన్ కార్డుదారులు పెద్ద సంఖ్యలో ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ప్రతి రేషన్ కార్డులోని సభ్యుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉండటంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రేషన్ దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ఈ-పాస్ బయోమెట్రిక్ యంత్రాల ద్వారా వేలిముద్రలు నమోదు చేసి ఈ-కేవైసీ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. కుటుంబ సభ్యులందరూ స్వయంగా హాజరై బయోమెట్రిక్ ధృవీకరణ చేయించుకోవాల్సి ఉండటంతో రేషన్ దుకాణాల వద్ద రద్దీ నెలకొంది. ముఖ్యంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను తల్లిదండ్రులు నేరుగా పాఠశాలల నుంచి తీసుకువచ్చి ఈ-పాస్ యంత్రం ద్వారా వారి ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు కుటుంబ సభ్యులందరి ఈ-కేవైసీ పూర్తయ్యేలా ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఈ సందర్భంగా శాస్త్రి నగర్, గోపాల్ నగర్ రేషన్ డీలర్ సురేష్ శానే మాట్లాడుతూ, ప్రభుత్వం ఈ-కేవైసీ గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించిందని తెలిపారు. ఇప్పటివరకు ఈ-కేవైసీ చేయించుకోని రేషన్ కార్డుదారులు చివరి తేదీ కోసం వేచి ఉండకుండా వీలైనంత త్వరగా తమ సమీప రేషన్ దుకాణానికి వచ్చి బయోమెట్రిక్ ధృవీకరణతో ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే రేషన్ కార్డులో పేర్లు ఉన్న ప్రతి సభ్యుడు, చిన్నారులు సహా, తప్పనిసరిగా హాజరై ఈ-పాస్ యంత్రంలో వేలిముద్రలు నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. గడువు ముగిసేలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయడం ద్వారా భవిష్యత్తులో రేషన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఆయన వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరాయంగా అందుకోవాలంటే ప్రతి రేషన్ కార్డుదారుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు, రేషన్ డీలర్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

# శవానికి శాంతి దక్కలేదు... ఇప్పుడు అనాథైన మనసుకూ అండ దక్కడం లేదా

**మానవత్వం చనిపోతే, మనిషి బ్రతికున్నా ప్రయోజనం లేదు.**

**ఆకారం గ్రామంలో మళ్లీ మానవత్వం ఓడిపోయింది..!**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 04:**
నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో ఏడు నెలల క్రితం ఐతగోని శాంతమ్మ మరణించినప్పుడు ఆస్తి వివాదం పేరుతో ఆమె అంతిమ సంస్కారాలు కూడా వివాదాస్పదమయ్యాయి. ఆ సంఘటన ఆ గ్రామ చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలింది అయితే కాలం గడిచింది... కానీ ఆకారం గ్రామంలో అణచివేత, కుటుంబ వెలివేత, ఊరందరి సహాయ నిరాకరణ మాత్రం చల్లారలేదు. ఈరోజు శాంతమ్మ భర్త ఐతగోని అక్కులయ్య మరణించిన విషాద సమయంలో కూడా అదే పరిస్థితి పునరావృతం కావడం అత్యంత బాధాకరం. ఒక మనిషి చనిపోతే కులాలు, వర్గాలు, ఆస్తి తగాదాలు అన్నీ పక్కన పెట్టి కనీసం చివరి ప్రయాణానికి తోడుగా నిలబడటం మన తెలుగు సంస్కృతి. కానీ ఇక్కడ ఆ సంప్రదాయాలకే తూట్లు పొడుస్తూ, బాధలో ఉన్న కుటుంబానికి చేయూత ఇవ్వాల్సిన సమయంలో సహాయ నిరాకరణ జరుగుతోందనే ఆరోపణలు తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నాయి. ఊరిలోని పెద్దమనుషులు, ప్రజాప్రతి నిధులు, శాలిగౌరారం మండలంలోని సంబంధిత అధికారులు పరిస్థితిని మానవత్వ దృష్టితో చూడ కుండా, బాధలో ఉన్న వారసుడికి అండగా నిలవలేకపోతే, సమాజానికి మనం ఏ విలువలను నేర్పిస్తున్నాం?. ఒక కుటుంబాన్ని ఒంటరిచేయడం సమస్యకు పరిష్కారం కాదు. బలహీన స్థితిలో ఉన్న కుటుంబానికి కనీస మానవీయ సహకారం కూడా అందకపోతే, అది సమాజం తన బాధ్యతను మరచిపోయిందనే భావనను కలిగిస్తుంది. ఆస్తులు శాశ్వతం కావు... అధికారం కూడా శాశ్వతం కాదు... కానీ మానవత్వం లేకపోతే మనిషిగా మిగిలే విలువ కూడా శాశ్వతంగా కోల్పోతాం. ఈ సంఘటనను బాధ్యతగల అధికారులు, గ్రామ పెద్దలు సున్నితంగా పరిగణించి, కుటుంబ సభ్యులకు అవసరమైన సహకారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. చివరగా ఒక్క మాట... శవానికి గౌరవం ఇవ్వలేనిసమాజం నాగరికత గురించిమాట్లాడే హక్కుకోల్పోతుంది. అనాథలా మిగిలిన కుటుంబానికి చేయూత ఇవ్వలేని పెద్దరికం... పెద్దరికం కాదు.






# చిన్నంబావి మండల కేంద్రం లో అద్దె భవనాల్లోనే ప్రభుత్వ పాలన

**తహసీల్దార్ కార్యాలయనికి సొంత భవనాలు లేవు**

**ప్రజల ఇబ్బందులు పట్టించుకునే వారు**

**ఎవ్వరూ లేరు మీడియా టుడే న్యూస్ ఆగస్టు 04**
చిన్నంబావి మండలం ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడిచినా, ప్రభుత్వ పరిపాలనకు కేంద్ర బిందువులైన తహసీల్దార్ కార్యాలయం, ఇప్పటికీ అద్దె భవనాల్లోనే కొనసాగుతుండడం విచారకరం. ప్రజలకు నిత్యం సేవలందించే ఈ కీలకకార్యాలయాలకు శాశ్వతభవనాలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తోంది. రోజూ పదుల సంఖ్యలో రైతులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు వివిధ అవసరాల కోసంఈకార్యాలయాలను ఆశ్రయిస్తున్నారు. కానీ అద్దె భవనాల్లో సరైన స్థలం, మౌలిక వసతులు టాయిలెట్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగులు కూడా పరిమిత వసతులతోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.



**ప్రతి నెల అద్దె రూపంలో ప్రభుత్వ ఖజానా**
ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు వెచ్చిస్తున్నప్పటికీ, శాశ్వత భవనాల నిర్మాణంపై మాత్రం ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. ఇదే నిధులను ప్రణాళికాబద్ధంగా వినియోగించి సొంత భవనాలు నిర్మిస్తే ప్రభుత్వానికీ, ప్రజలకూ దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుంది. మండల ప్రజల అవసరాలు, సమస్యలు ప్రజా ప్రతినిధులకు కనిపించడం లేదా అనే సందేహం వ్యక్తమవుతోంది. ఇకనైనా ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు తక్షణమే స్పందించాలి. చిన్నంబావి మండల తహసీల్దార్ కార్యాలయం, ప్రజలకు మెరుగైన సేవలుఅందించాలంటే ముందుగా ప్రభుత్వ కార్యాలయాలకు గౌరవప్రదమైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. చిన్నంబావి మండల ప్రజలు ఇప్పుడు హామీల కొరకు కాదు. సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు.

# నిజామాబాద్ బస్ స్టాండ్ ను ఆధునికీకరించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం

**కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



**నిజామాబాదు ఆగష్టు 4 (మీడియా టుడే ప్రతినిధి):**
నిజామాబాద్ బస్ స్టాండ్ ఆధునికీకరించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. హైదరాబాదులోని సెక్రటేరియట్ లో మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నూతన బస్ స్టాండ్ స్థలం కేటాయించాలని అనేక సార్లు మంత్రులను కలిసినట్లు గుర్తుచేశారు. అప్పటి వరకు ప్రస్తుత బస్ స్టాండ్ ను సౌకర్యాలను మెరుగుపర్చాలన్నారు. ప్రయాణికుల కోసం విశాలమైన వేచి ఉండే హాలు ఏర్పాటు చేయాలని, బస్సుల రాకపోకల సమాచారాన్ని అందించే డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సీసీ కెమెరాలను,తగిన సిబ్బందిని నియమించాలన్నారు. ప్రైవేటు వాహనాలు, ఆటో రిక్షాల కోసం ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కల్పించాలన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో బోనాలు

**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 04..**
టీఎన్జీవోస్? నిజామాబాద్? ఆధ్వర్యంలో ఈనెల 5న బోనాల పండుగను నిర్వహించనున్నట్లు ఎంప్లాయిస్? జేఏసీ జిల్లా ఛైర్మన్?, టీఎన్జీవోస్? జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమాన్ కుమార్? తెలిపారు. ఈ మేరకు ఆయన టీఎన్జీవోస్? భవన్?లో మాట్లాడారు. పాత కలెక్టరేట్? మైదానం నుంచి..నాశెట్టి సుమన్?కుమార్? మాట్లాడుతూ.. 5వ తేదీన ఉదయం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభాస్థలి నుండి బోనాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. అనంతరం అక్కడి నుండి బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి,పాత కలెక్టరేట్? ఆలయ ఆవరణలో నవదుర్గామాతకు భక్తిశ్రద్ధలతో సమర్పిస్తామని వివరించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్? బొమ్మ మహేష్??కుమార్? గౌడ్?, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్?రెడ్డి, షబ్బీర్?అలీ, ఎమ్మెల్యేలు ధన్?పాల్,భూపతిరెడ్డి, మేయర్? ఉమారాణి,కలెక్టర్?, సీపీ,మాజీ మేయర్?లకు ఆహ్వానపత్రాలు అందజేశామని వివరించారు.

# సీ.ఎం.ఆర్ రైస్ మిల్లులలో నమోదైన కేసులపై సమీక్ష నిర్వహించిన పోలీస్ కమిషనర్




**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 04...**
సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) రైస్ మిల్లులలో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో ఇప్పటివరకు నమోదైన కేసుల పురోగతిపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి , స్వాధీనం చేసుకున్న ధాన్యం , బియ్యం, సంబంధిత రికార్డుల పరిశీలన , నిందితులపై తీసుకుంటున్న చట్టపరమైన చర్యలు,మిగిలిన కేసుల విచారణ వేగవంతం చేయడం తదితర అంశాలపై పోలీస్ కమిషనర్ సమగ్రంగా సమీక్షించారు. సీ.ఎం.ఆర్ ధాన్యం, బియ్యం నిర్వహణలో పారదర్శకతను పాటించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. సివిల్ సప్లై శాఖ అధికారులు, పోలీసు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి అవకతవకలు పునరావృతం కాకుండా నిరంతర తనిఖీలు నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్,జిల్లా సివిల్ సప్లై అధికారి ఎం.శ్రీకాంత్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ శ్రీ శ్రీధర్ రెడ్డి,మల్లేష్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్.అంజయ్య, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ ప్రవీణ్, జిల్లా అసిస్టెంట్ సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ శ్రీ అరవింద్ రెడ్డి,రైస్ మిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దయానంద్ గుప్తా , రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ వడ్డీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 4):



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం వెల్దండలోని యోన్నమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అతనిని పరామర్శించి తగు ఆరోగ్య సూచనలు సలహాలు అందించి అక్కడి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. గాయపడ్డ ప్రశాంత్ ను పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఉన్నారు

# నాగర్‌కర్నూల్ జిల్లాలో నకిలీ రూ.500 నోట్ల కలకలం

**భీమవరం నుంచి నకిలీ నోట్లు సరఫరా.**

**మద్యం దుకాణాలు, పెట్రోల్ బంకులు, దుకాణాలే ముఠా టార్గెట్.**



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 4):
నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి బ్యాంకులో వైన్స్ యజమాని డీడీ నగదులో రెండు నకిలీ రూ.500 నోట్లు అధికారులు గుర్తించారు.బేకరీ, పెట్రోల్ బంకు, వైన్స్‌లోనూ నకిలీ నోట్లు చెలామణి అయినట్లు సమాచారం.పోలీసుల అదుపులో బిజినపల్లి మండలం మంగనూర్‌కు చెందిన ఇద్దరు యువకులు ఉన్నారు. జిల్లాలోకి చేరిన నకిలీ నోట్ల పై పోలీసులు తీస్తున్నారు.దర్యాప్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భీమవరం పోలీసుల బృందం వెళ్ళింది.సమగ్ర విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు చెప్పారు.

# ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రం

**-బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 4 :
ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలకు సంబంధించి టీజీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణంలో నూతన ఇంటిగ్రేటెడ్ బస్ డిపో మరియు అత్యాధునిక బస్టాండ్ నిర్మాణానికి అన్ని అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఆర్మూర్ బస్టాండ్‌ను ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, నందిపేట్ మండల ప్రజల చిరకాల కోరిక అయిన నందిపేట్ బస్ డిపోను మంజూరు చేసి, అక్కడి ప్రజలకు మెరుగైన ఆర్టీసీ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నియోజవర్గానికి నూతన ఎలక్ట్రిక్ బస్సులు మరియు నియోజకవర్గంలో అన్ని రూట్ లో సరిపడా బస్సులను నడపాలని కోరడం జరిగింది. ఈ అంశాలపై టీజీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# ఆడపిల్లల చదువే సమాజానికి నిజమైన వెలుగు

**- సుభాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం**




కల్వకుర్తి, ఆగస్టు 4 (మీడియా టుడే):
ఆడపిల్లల విద్యే కుటుంబం, సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని అంగన్‌వాడీ సిబ్బంది పేర్కొన్నారు. "ఆడపిల్లలను చదివిద్దాం.. ఆడపిల్లలను రక్షిద్దాం" అనే నినాదంతో కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పోలా, అలివేలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి బాలికకు నాణ్యమైన విద్య, భద్రత, పోషకాహారం, మెరుగైన ఆరోగ్య సేవలు అందేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆడపిల్లలు చదువుకుంటే కుటుంబంతో పాటు సమాజం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బాల్య వివాహాలను అరికట్టడం, లింగ వివక్షను రూపుమాపడం, బాలికల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న బాలికల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, బాలికలను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని కోరారు. అనంతరం మహిళలు, గర్భిణులు, బాలింతలు, తల్లిదండ్రులు, అంగన్‌వాడీ లబ్ధిదారులతో బాలికల విద్యాభివృద్ధి, రక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పోలా అలివేలు, వెంకటమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్ )

**చిన్నంబావి మండలంలోని ఓటర్ల వివరాల సేకరణ,**

**ఎలక్టర్ ఫారాల డిజిటైజేషన్ - క్షేత్రస్థాయి ధృవీకరణ కార్యక్రమాలు వేగవంతం**

**చిన్నంబావి మండల తహసిల్దార్ శ్రీనివాస్**



చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 04
చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తాజా గణాంకాల ప్రకారం మండలంలో మొత్తం 24,724 మంది ఓటర్లలో 22,099 మంది ఎలక్టర్ ఫారాలు డిజిటైజ్ చేయబడగా, 22,095 ఫారాలను బూత్ లెవల్ అధికారులు ( బిఎల్ఓ లు) ధృవీకరించారు. దీంతో 89.38 శాతం పురోగతి నమోదు కావడం విశేషం. మండలంలోని 32 పోలింగ్ కేంద్రాల పరిధిలో బిఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి వివరాలను సేకరించడం, అవసరమైన పత్రాలను పరిశీలించడం, డిజిటల్ నమోదు పూర్తి చేయడం వంటికార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. అదే విధంగా డూప్లికేట్ ఎంట్రీలు ( డి.ఎస్.ఇ ), గైర్హాజరు, మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల ( ఏ ఎస్ డి / యుఈఎఫ్ ) వివరాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎన్నికల జాబితాను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దే చర్యల ప్రక్రియ కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ మరియు సహాయ ఎన్నికల నమోదు అధికారి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి అర్హత కలిగిన ఓటరిని జాబితాలో నమోదు చేయడంతో పాటు అర్హత లేని నమోదులను తొలగించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంకా మిగిలిన ఓటర్లు తమ ఎలక్టర్ ఫారాలను త్వరితగతిన సమర్పించి, బిఎల్ఓ లకు అవసరమైన సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ లు) మరియు సంబంధిత శాఖల అధికారులు సహకరించాలని తహసిల్దార్ శ్రీనివాస్ కోరారు.

# రక్తహీనత నిర్మూలన, తల్లిపాల ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన పెంచాలి

**డీఎంహెచ్‌వో డా. తుకారాం రాథోడ్.**

**- మణుగూరు మోడల్ పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో.**



మణుగూరు,ఆగస్టు 4(మీడియా టుడే):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. తుకారాం రాథోడ్ మంగళవారం మణుగూరు మోడల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (ఎంపీహెచ్‌సీ) సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆశా డే సమావేశంలో ఆశా కార్యకర్తలకు వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణ, రక్తహీనత (అనీమియా) నిర్మూలన, తల్లిపాల ప్రాధాన్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు. దోమతెరల వినియోగం, పూర్తి చేతుల దుస్తులు ధరించడం వంటి జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. కలుషిత నీటి వల్ల టైఫాయిడ్, వాంతులు, విరేచనాలు వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున తాగునీటిని మరిగించి లేదా శుద్ధి చేసి వినియోగించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక అంటువ్యాధులను నివారించవచ్చని వివరించారు. కౌమార దశలో ఉన్న బాలికలు, గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ఆకుకూరలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, గుడ్లు, పాలు, పండ్లు, బెల్లం, నువ్వులు వంటి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు వైద్యుల సూచన మేరకు ఐరన్--ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రలను క్రమం తప్పకుండా తీసుకోవాలని, అన్ని ఏఎన్‌సీ పరీక్షలు సమయానికి చేయించుకోవాలని చెప్పారు. అలాగే శిశువు జన్మించిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శిస్తూ సీజనల్ వ్యాధుల నివారణ, రక్తహీనత నిర్మూలన, పౌష్టికాహారం, తల్లిపాల ప్రాధాన్యం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సంరక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు డీఎంహెచ్‌వో సూచించారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపును పారదర్శకంగా చేయాలి

**-సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సివైపుల్లయ్య డిమాండ్.**




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం ఇచ్చిన వాగ్దానం ప్రకారం వృద్ధాప్య వితంతు తదితర పెన్షన్లు వెంటనే పెంచాలని అలాగే,వ్యవసాయ కార్మికులకు, ఆటో కార్మికులకు ఇస్తానన్న పెన్షన్లు వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సివై పుల్లయ్య అన్నారు. మంగళవారం తల్లాడ మండల కేంద్రంలో పార్టీ ఏనుకూరు తల్లాడ సంయుక్త మండల కమిటీ సమావేశం ఎస్కే జానీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో ఆయన ముఖ్యఅతిథి గా పాల్గొని మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం జంతర్ మంతర్లో, దేశంలోని ఇతర ప్రాంతాలలో ఉద్యమంలో పాల్గొన్న వారిపై కేసులు పెట్టడం, అరెస్టులకు పూనుకోవటం దుర్మార్గమైన చర్యని ఆయన విమర్శించారు. కేసులన్నీ ఎత్తివేస్తామని ఇచ్చిన ఆమెని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేసులను ఉపసంహరించుకోవాలని, అక్రమ అరెస్టులను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ,ఉద్యమకారులపై విచక్షణారహితంగా చేసిన అమానుషకాండపై స్వతంత్ర న్యాయమూర్తుల బృందంతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో, కళాశాల కవితవ్యంతో ఆడుకోవడం సరైనది కాదని పాత బకాయిలు ఇస్తూనే ఫీజు రియంబర్స్మెంట్ ఏ ఏడాది కా ఏడాది ఇచ్చే విధానం పకడబందీగా అమలులోకి తీసుకురావాలని ఆయన కోరారు. రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించకపోవడం విద్యా శాఖపై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. యూనివర్సిటీల నుంచి ప్రభుత్వ బడుల దాకా తీవ్ర నిధుల కొరత సమస్యలతో సతమతమవుతున్నాయని, సౌకర్యాలు లేక శిధిల మవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే వేల బడులు మూసివేసారని విద్యాశాఖను ముఖ్యమైన భాగంగా తీసుకుని తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపును పారదర్శకంగాచేయాలని, పైరవీలకు తావివ్వరాదని,అలాగే, ఉద్యమకారులను ఏబీసీడీలుగా వర్గీకరించి, వారికి ప్రభుత్వ పథకాలని వర్తింపజేయాలని,తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో మిగిలిన పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలని, అలాగే, గోదావరి జలాలను పాలేరు వరకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున, పంటలు ఆలస్యంగా ప్రారంభమైనాయని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి ?7500 మరియు 20 కిలోల బియ్యం తదితర జీవన భృతి సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు పంటలకు మద్దతు ధరలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 11న సోమవారం ఏఐ యు కె ఎస్, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రైతుల పంటలకు సమగ్ర ధరలు ప్రకటించాలని, నాలుగు నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేయడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ,ఆగస్టు 15న ఆదివారం ఖమ్మం లో జిల్లా పరిషత్తు అంబేద్కర్ విగ్రహం నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామయ్య, పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి ఎస్కే లాల్ మియా, డివిజన్ నాయకులు ఎలదండి బాబు, పాశం అప్పారావు, డి శ్రీనివాసరావు, ఏనుకూరు తల్లాడ సంయుక్త మండలాల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు మండల నాయకులు గద్దం లింకులు ఎస్కే జానీ, గొర్ల పుల్లమ్మ,డి రమణ తదితరులు పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన భర్త

**ఇరాక్‌పల్లి గ్రామంలో కలకలం**

**కుటుంబ కలహాలే కారణమా?**



నారాయణఖేడ్: నాగల్‌గిద్ద మండలం ఇరాక్‌పల్లి గ్రామంలో భార్యను భర్త హత్య చేసిన ఘటన కలకలం రేపింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ప్రాథమికంగా పోలీసులు భావిస్తున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఇరాక్‌పల్లి గ్రామానికి చెందిన ఇర్ఫానా (23), సయ్యద్ సుల్తాన్ (35) దంపతుల మధ్య గత కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో ఇర్ఫానా గత ఆరు నెలలుగా తన తల్లిగారింట్లో నివసిస్తోంది. ఇటీవల కుటుంబ పెద్దల సమక్షంలో ఇరువురి మధ్య రాజీ కుదరడంతో, వారం రోజుల క్రితం ఆమె తిరిగి భర్త వద్దకు వచ్చినట్లు సమాచారం.అయితే సోమవారం అర్ధరాత్రి గ్రామ సమీపంలోని దర్గా వద్ద సయ్యద్ సుల్తాన్ తన భార్య ఇర్ఫానాను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మంగళవారం తెల్లవారుజామున నారాయణఖేడ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన నిందితుడు స్వయంగా లొంగిపోయినట్లు సమాచారం.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు.

# మర్కుక్ ఫర్టిలైజర్ డీలర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**-నూతన అధ్యక్షుడుగా బల్లి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడుగా మర్క నాగరాజు ఎన్నిక**



మర్కుక్,,ఆగస్టు04 మీడియా టుడే
జిల్లా సిద్దిపేట మర్కుక్ మండల ఫర్టిలైజర్ డీలర్ల ముఖ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 మంది సభ్యులు నూతన డీలర్ల కార్యవర్గ పదవుల ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులుగా బల్లి శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా మర్క నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా అర్గం లక్ష్మణ్,కోశాధికారిగా కె.అంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం డీలర్లు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు అందించడానికి,ప్రభుత్వ పథకాలను డీలర్లకు సక్రమంగా చేరవేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ఎరువుల ధరలు,సబ్సిడీ,స్టాక్ లభ్యత వంటి సమస్యలపై కంపెనీ యాజమాన్యంతో చర్చిస్తామన్నారు.ఈ సమావేశంలో మసాల కొరత,డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా చర్చించారు.ఈ కార్యక్రమంలో డీలర్లు అజయ్ రెడ్డి,శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
బుధవారం, ఆగస్టు 5, 2026

# రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ రంగాల కార్మికుల సమీకరణకు పిలుపు

### 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఘన ఏర్పాట్లు

**మార్కుక్, ఆగష్టు 04 మీడియా టుడే**



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆగస్టు 5న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లిలో ఘనంగా నిర్వహించేందుకు సంఘం నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, జోన్లు, గ్రామాల నుంచి కార్మికులు, సంఘం ప్రతినిధులు అందరూ దీచీ=ఖూ జెండా ఆవిష్కరణ చేసి, పెద్ద సంఖ్యలో హాజరుకావాలని సిద్దిపేట దీచీ=ఖూ కోశాధికారి, మర్కుక్ మండల అధ్యక్షులు అంకిరెడ్డిపల్లి నరసింహులు తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. మరియు కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సమర్థవతంగా అమలు, పెండింగ్ సమస్యల పరిష్కారంపై తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ వేడుకలు కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలవనున్నాయని, ప్రతి కార్యకర్త తప్పనిసరిగా హాజరై సంఘీభావాన్ని చాటాలని విజ్ఞప్తి చేశారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

### -మధిర ప్రాజెక్టు మడుపల్లిలో ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు.

### సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో.

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



మధిర ప్రాజెక్టు సెక్టార్ 2 మడుపల్లి అంగన్వాడి సెంటర్లో సెక్టార్ సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ కృష్ణ శ్రీ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తల్లిపాలు తప్పక బిడ్డకు పట్టించాలని తెలియజేశారు. డబ్బా పాలు పట్టించటం వలన శిశువు ఎదుగుదలతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. అనంతరం.. వార్డ్ కౌన్సిలర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ నవజాతి శిశువులకు తల్లిపాలు శ్రేష్టమన్నారు. తల్లి బిడ్డల శ్రేయస్సుకు తల్లిపాలు వినియోగం ఎంతో అవసరమని వివరించారు. అనంతరం డాక్టర్ పృద్వి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలుపట్టించాలన్నారు.మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బా పాలు వద్దు - తల్లి పాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహనకల్పించారు.అనంతరం పిల్లలకు అన్నప్రాసన, మరియు గర్భిణీలకు, శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్స్ లక్ష్మీ తులసి, సునీత,డాక్టర్ సుష్మ, వెంకటేశ్వరరావు, వెంకటలక్ష్మి,సితారా అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, రాధామాణిక్యం, శివకుమారి, మేరీ కుమారి, ఆయాలు విజయ, మరియు బాలింతలు, గర్భిణీలు, తల్లిదండ్రుల పిల్లలు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులు కష్టపడి లక్ష్యాలు సాధించాలి.




**కోదాడ, ఆగస్టు 04 (మీడియా టుడే)-:**
ఇంటర్మీడియట్ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. మంగళవారం కాలేజ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్ పార్టీలో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ దశ కీలకమని ఇక్కడినుండే విద్యార్థి భవిష్యత్తు లక్ష్యాల సాధన ప్రారంభమవుతుందన్నారు. ఇలాంటి ఇంటర్మీడియట్ విద్యలో విద్యార్థులు రాణించేందుకు తమ కాలేజ్ లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ విద్యార్థులు భయం వీడి సీనియర్ విద్యార్థులతో కలిసిపోవడానికి ఫ్రెషర్ పార్టీ లు ఉపయోగపడతాయని అన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్స్ కు మార్గదర్శకులుగా ఉండి వారికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. అనంతరం సీనియర్, జూనియర్ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ (జీ వీ), వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్, పలువురు లెక్చరర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కర్కపట్ల గ్రామానికి 3-ఫేజ్ విద్యుత్ సరఫరా కల్పించాలి

### సిద్దిపేట ఎస్ఈకు వినతిపత్రం అందజేసి న సర్పంచ్

**మర్కుక్ ,ఆగస్టు 4, మీడియా టుడే**



కర్కపట్ల గ్రామంలో 3-ఫేజ్ విద్యుత్ సరఫరా సమస్యను శాశ్వతంగా పరిష్కరించి,గ్రామ ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ మంగళవారం సిద్దిపేట విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్.ఈ ను కలిసి వినతిపత్రం అందజేసిన గ్రామ సర్పంచ్ జి.కవితనర్సింలు,ఉప సర్పంచ్ ఎండి.అన్వర్ పాషా.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ఎస్.ఈ దృష్టికి తీసుకెళ్లి,వ్యవసాయం,గృహ అవసరాలు మరియు గ్రామ అభివృద్ధి దృష్ట్యా 3-ఫేజ్ విద్యుత్ సరఫరా కల్పించేందుకు తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి.గణేష్,బి.నర్సింలు,ఎస్.ప్రసాద్,పి.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గూడెంగ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవం

### ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 04**
చిన్నంబావి మండల కేంద్రంలోని గూడెం గ్రామంలో అంగన్ వాడి సెంటర్ లో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి మాట్లాడుతూ, తల్లిపాలు నవజాత శిశువులకు ఎంత మేలు చేస్తాయని, పిల్లలకి తల్లిపాల నుంచి ఎన్నో పోషకాలు అందుతాయని పిల్లల ఎదుగుదలకు తోడ్పడతాయని తెలియజేశారు. తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని, బిడ్డ పుట్టినప్పటి నుండి 3 సంవత్సరాలు నిండే వరకు తల్లిపాలు పట్టించడం ద్వారా బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుందని అన్నారు. అభివృద్ధికి అవసరమైన పోషకాలాన్ని తల్లిపాలలోనే లభిస్తాయని , బిడ్డ పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించేలా సహకరించడం ఉత్తమం అని అన్నారు. ఎందుకంటే తల్లి మొదటిగా ఇచ్చే ముర్రు పాలు బిడ్డను అనేక రకాల వ్యాధుల నుండి కాపాడతాయని పేర్కొన్నారు.

**"అమ్మ పాలు అమృతంతో సమానం"**
అనే సందేశంతో నిర్వహించినఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ విక్రమ్ యాదవ్ . యుపిఎస్ స్కూల్ టీచర్ నరేందర్. అంగన్వాడి టీచర్ పార్వతమ్మ. వార్డు నెంబర్లు కురువ వెంకటస్వామి. ఆశా వర్కర్లు యశోద బాయి . గర్భిణీ స్త్రీలు బాలింతలు. గ్రామస్తులు బాలకృష్ణ. విష్ణు సాగర్ .పలువురు మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలనలో ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యం : సామిడి గోపాల్ రెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 04 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రశాంతి హిల్స్ డివిజన్-58 పరిధిలోని లెనిన్ నగర్ 33వ వార్డులో ఆలేటి గిరిబాబు ఆధ్వర్యంలో మంగళవారం బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి స్థానిక ప్రజల సమస్యలను పరిశీలించారు. బోనాల పండుగ, వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాపాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు జెటావత్ రవినాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చరణ్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరవాత్ స్వామి నాయక్, నక్క బాలకృష్ణ, గడివేముల కృష్ణ, టిట్ల కృష్ణ, కమోజీ తిరుపతయ్య, సార్ల రవి, గుడేటి నర్సింహా, కేతావత్ చిన్న, ప్రసాద్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మార్క్ 'యూత్ డిక్లరేషన్' నిరుద్యోగుల పాలిట 'మరణ శాసనం'గా మారింది

### బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ధ్వజం.




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుద్యోగులను నమ్మిస్తూ, మోసం చేస్తోందని, ఎన్నికల ముందు వారు ప్రకటించిన 'యూత్ డిక్లరేషన్' ఈరోజు నిరుపయోగంగా (యుస్‌లెస్) మారి నిరుద్యోగుల పాలిట మరణ శాసనంగా పరిణమించిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.మధిర నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగి, ఉద్యోగం రాక తీవ్ర మనస్తాపంతో సూసైడ్ యత్నం చేసిన గడ్డం వేణు గౌడ్‌ను పరామర్శించిన అనంతరం, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం "తెలంగాణ భవన్"లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వేణు గౌడ్ ఆవేదన.. రాష్ట్ర నిరుద్యోగుల గుండెకోత : ఏళ్ల తరబడి ప్రిపేర్ అవుతున్నా సరైన జాబ్ క్యాలెండర్ లేకపోవడం, ఉద్యోగాలు రాకపోవడంతో తన పేదరికాన్ని జయించలేక, కుటుంబాన్ని కాపాడుకోలేక తీవ్ర నిరాశా నిస్పృహలతో గడ్డం వేణు గౌడ్ సూసైడ్ కమిట్ చేసుకోవడం అత్యంత బాధాకరమని రాకేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.వేణు రాసిన మూడు పేజీల సూసైడ్ నోట్ కేవలం అతని ఒక్కడి ఆవేదన కాదని, తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగుల గుండెల్లో మండుతున్న ఆక్రోశమని స్పష్టం చేశారు. ప్రభుత్వం భయపడి ఆ సూసైడ్ నోట్‌లోని పుటలను బయటకు రాకుండా తొక్కుతోందని, చివరకు ప్రేమ వ్యవహారమని చిత్రించి తప్పుదోవ పట్టించే కుట్ర చేస్తోందని మండిపడ్డారు.గ్యారెంటీ కార్డులకు వారంటీ లేదు.. హామీలన్నీ నీటిమూటలే!ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, యూత్ డిక్లరేషన్ అంటూ ఊరూరా తిరిగి బాండ్ పేపర్లు పంచిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డిలు ఇప్పుడు ఆ హామీలను గాలికొదిలేశారని విమర్శించారు.ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఏవయ్యాయి?మెగా డీఎస్సీ జాడ ఏది?జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, జీవో 46 రద్దు హామీలు ఏమయ్యాయి?బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫీజుల పేరిట విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు, నేడు కానిస్టేబుల్, ఎస్ఐ అప్లికేషన్లకు రూ. 1000 నుండి రూ. 1500 వరకు వసూలు చేస్తూ నిరుద్యోగుల రక్తాన్ని పిండుకుంటున్నారని ఆరోపించారు.కమిషన్ల ప్రభుత్వం -- పేదలకు అందని ఇండ్లుప్రభుత్వానికి కమిషన్లు వచ్చే బిల్లులు, కాంట్రాక్టులపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ఇవ్వడంపై లేదని రాకేష్ రెడ్డి ఎద్దేవా చేశారు.రాష్ట్ర హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత జిల్లాలోనే అత్యంత పేద కుటుంబానికి చెందిన వేణుకు కనీసం ఇల్లు కూడా మంజూరు కాలేదని, కేవలం సొంత పార్టీ వారికే ఇండ్లు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు.నిరుద్యోగులకు అండగా బీఆర్ఎస్ -- కేటీఆర్ భరోసాకష్టాల్లో ఉన్న వేణును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు నేరుగా ఫోన్లో పరామర్శించి, ధైర్యం చెప్పారని తెలిపారు. నిరుద్యోగులెవ్వరూ ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడవద్దని, ఉద్యోగ కల్పన, జాబ్ క్యాలెండర్ సాధించే వరకు బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడుతుందని కేటీఆర్ భరోసానిచ్చారని పేర్కొన్నారు.
లి"రగులుతుంది నిరుద్యోగి కాగడా.. విప్లవమై ఎగిసిపడుతుంది ప్రభుత్వ గుండెల నిండా!" --- (గడ్డం వేణు గౌడ్ రాసిన కవిత నుండి..)ఆస్పత్రి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి వేణును డిశ్చార్జ్ చేయించే కుట్ర ఆపాలని, అతనికి హైదరాబాద్‌లో అత్యుత్తమ వైద్యం అందించాలని, తక్షణ సాయంగా రూ. 5 లక్షలు ప్రకటించాలని, వేణు పేద కుటుంబానికి తక్షణమే పక్కా ఇల్లు మంజూరు చేయాలని, కేవలం 7,000 పోస్టులకే పరిమితం చేయకుండా, ఖాళీగా ఉన్న 19,000 పోస్టులకు నోటిఫికేషన్ సవరించాలని,. కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు వయోపరిమితి (ఏజ్ రిలాక్సేషన్ ) సడలించాలని, ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే స్పష్టమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఉత్తరాదిలో వచ్చిన 'జెన్ జీ' ఉద్యమంలా తెలంగాణలో కూడా నిరుద్యోగుల సునామీ రాబోతోందని, ఇదే ఖమ్మం జిల్లా నుండే కాంగ్రెస్ ప్రభుత్వం పతనానికి ఈ నిరుద్యోగుల ఆగ్రహమే మరణశాసనం అవుతుందని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశం లో నాయకులు గూడా సంజీవ్ రెడ్డి, బలుసు మురళీకృష్ణ, మద్దెల విజయ కుమార్, ఈదుల రాజేష్, షారూక్, జడల కళ్యాణ్, సాయిదీప్, సాయి ప్రసాద్, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

### తల్లిపాల వారోత్సవాలలో

# తల్లి ముర్రుపాల అవగాహన

### ఘనంగాఐదవ అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే ఆగస్టు 4**
గణపురం మండలంలోని ఐదవ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్ ఆలూరి కోమల తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బాబుకు అన్నప్రాసన చేయడం జరిగింది అని తెలిపారు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం తో పాటు టీకాలు వేయించాలి బిడ్డకు, మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో అవసరమని, ప్రతి తల్లి ఈ విషయాన్ని గుర్తుంచుకుని చిన్నారులకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని సూచించారు. లబ్ధిదారులకు పౌష్టిక ఆహారాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఆయా సరోజన పిల్లలు తల్లులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు

# బబ్బూరు రాందాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఇంగ్లీష్ బుక్స్ పంపిణీ

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య - ఎస్ ఐ యూనుస్ అహ్మద్ అలీ

**మర్కుక్ ఆగస్టు 4 మీడియా టుడే**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం ఉచితంగా ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలను (టెక్స్ట్ బుక్స్) బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బబ్బూరు రాందాస్ గౌడ్ సౌజన్యంతో అందజేశారు.
ఈ కార్యక్రమానికి మర్కుక్ ఎస్.ఐ. యూనుస్ అహ్మద్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్య ఎంతో అవసరమని, దాతలు ఇలా ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అండగా నిలిచిన దాత రాందాస్ గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం బబ్బూరు రాందాస్ గౌడ్ మాట్లాడుతూ విద్య తోనే అన్ని సాధ్యం అని, నేటి ఆధునిక సమాజంలో ఇంగ్లీష్ ఇంతో ముఖ్యం అని విద్యార్థిని విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ర్యాకం యాదగిరి, ఉప సర్పంచ్,శ్రీకాంత్,కార్యదర్శి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,నర్సింలు, అధ్యాపక బృందం,నాయకులు నయీం షరీఫ్, బబ్బూరి ఎగొండ,విద్యార్థుల తల్లిదండ్రులు , గ్రామ ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గల్లీ గల్లీకి తాగునీరు.. చిన్న కొడప్గల్‌లో పైప్‌లైన్ పనులు

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు 4**



పిట్లం మండలం చిన్న కొడప్గల్ గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన బోరు నుంచి గ్రామంలోని గల్లీ గల్లీ వరకు తాగునీటి పైప్‌లైన్ వేయడం జరిగింది. ఈ పనులను గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టి పూర్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం పాల్గొని పనులను పరిశీలించారు. గ్రామ ప్రజలు తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వాహనాలకు డాక్యుమెంట్స్ సక్రమంగా ఉండాలి.
### సిఐ గోపాలకృష్ణ, ఎస్ఐ సంతోష్ కుమార్



**చింతూరు , మీడియా టుడే;-**

ఆటోలు, మ్యాజిక్ లకు సంబంధించి అన్ని డాక్యుమెంట్స్ సి బుక్కు, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ తదితర వాహనానికి రికార్డులు సక్రమంగా ఉండాలని లేనిచో కేసులు తప్పవని చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్ఐ సంతోష్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు చట్టి, చింతూరు గ్రామాల్లో ఆటో, మేజిక్ యూనియన్ డ్రైవర్లు, యజమానులతో, అవగాహన కల్పించారు. వాహనాలు అధిక స్పీడుతో నడపరాదని, అలాగే పరిమితికి మించి ప్యాసింజర్ ఎక్కించుకూడదని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోల్లో ప్రయాణిస్తున్న మహిళలను గౌరవించాలని ఉద్బోధించారు. ఆటోలు, మేజిక్ లు గాని రోడ్డుకు ఒక పక్కన వరుసక్రమంలో నిలుపుదల చేయాలని ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. డ్యూటీలో ఉన్నప్పుడు డ్రైవర్లు యూనిఫారం ధరించి, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్ఐ లతో పాటు ఆటో యూనియన్, నాయకులు,సభ్యులు పాల్గొన్నారు..

## అయ్యప్ప స్వామి సన్నిధాన నిర్మాణానికి రూ.50 వేల విరాళం



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 4:**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలోని అయ్యప్ప స్వామి సన్నిధాన నిర్మాణానికి చేగుంట మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ రూ.50 వేల విరాళం అందించారు. ఆలయ అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగేందుకు తన వంతు సహకారంగా ఈ ఆర్థిక సాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మహమ్మద్ రఫీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, సమాజ సేవతో పాటు మత సామరస్యాన్ని చాటే విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ఆయన ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి బసవన్న, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ గౌడ్, కమిటీ సభ్యులు సుదర్శన్, సత్తయ్య, లచ్చయ్య, రాములు, సంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కల్హేర్‌లో నూతన శాఖ గ్రంథాలయం ప్రారంభం

**గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలి: ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**విద్యార్థుల భవిష్యత్తుకు గ్రంథాలయాలు మార్గదర్శకం: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య**



నారాయణఖేడ్, ఆగస్టు 4: విద్యార్థులు గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకుని పుస్తక పఠనాన్ని అలవర్చుకోవడంతో పాటు పోటీ పరీక్షల సన్నద్ధత ద్వారా ఉన్నత ఉద్యోగాలు సాధించాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. కల్హేర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శాఖ గ్రంథాలయాన్ని మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్యతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. గ్రంథాలయాల అభివృద్ధిపై తగిన శ్రద్ధ చూపకుండా విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఉన్నత హోదా, మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలంటే విద్య ఒక్కటే ప్రధాన మార్గమని అన్నారు. ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి నాయకత్వంలో విద్యా వ్యవస్థకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రతి మండల కేంద్రంతో పాటు పెద్ద గ్రామాల్లోనూ గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. గ్రంథాలయాల ఏర్పాటు, అవసరమైన వసతుల కల్పన ప్రభుత్వంతో పాటు ప్రజాప్రతినిధుల బాధ్యత అని, వాటిని సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించడం విద్యార్థుల బాధ్యత అని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు పుస్తక పఠనాన్ని నిత్య అలవాటుగా మార్చుకుని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న పుస్తకాలు, దినపత్రికలు, పోటీ పరీక్షల అధ్యయన సామగ్రిని వినియోగించుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు.

అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు గ్రంథాలయ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని రానున్న పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం కావాలని సూచించారు. పోటీ పరీక్షల్లో విజయాలు సాధించి ఉన్నత స్థాయికి చేరేందుకు గ్రంథాలయాలు మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముందు నిరసనలు హిందూ ధర్మాన్ని అవమానించడమే

**రాజకీయ స్వార్థంతోనే ప్రతిపక్షాల ఆరోపణలు..**

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి**




**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 4**

అయోధ్య శ్రీరామ మందిరంలో విరాళాల వ్యవహారాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు వక్రీకరిస్తూ పార్లమెంట్ లోపల, వెలుపల నిరసనలు చేపట్టడం కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం విమర్శించారు. జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామమందిర విరాళాల్లో అవినీతి జరిగిందంటూ ఇండియా కూటమి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ చేపట్టిందని, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రతినిధులు కూడా నైతిక బాధ్యతతో రాజీనామా చేశారని గుర్తు చేశారు. విచారణ పూర్తికాకముందే అసత్య ప్రచారంతో భక్తులను తప్పుదోవ పట్టించడం సరికాదని, హిందూ విశ్వాసాలను రాజకీయాలకు వాడుకోవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు. రామమందిరంపై అనవసర ఆరోపణలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించడం మానుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్, మాజీ ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, ఇట్నేని రమేశ్, గర్వందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి దారిని శుభ్రం చేపిస్తున్న చిలుకూరు మండల గ్రామ శాఖ అధ్యక్షుడు వార్డు మెంబర్



**చిలుకూరు:- ఆగస్టు 4 ( మీడియా టుడే )**

చిలుకూరు మండల పరిధిలో ఉన్నటువంటి 14వ వార్డులో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలైనా ఎమ్మార్వో కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయం, అగ్రికల్చర్ కార్యాలయం,ఉపాధి హామీ పని కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ కి వెళ్లేటువంటి దారిలో నాటిన మొక్కలు పెద్దగా పెరిగి ఆ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కొంత అసౌకర్యంగాను కొంచెం ఇబ్బందికరంగాను ఉంది ప్రతిరోజు ఆ చెట్ల నుంచి వచ్చే ఆకుల వలన విపరీతమైన చెత్త పేరు కొనిపోయి విషపూరితమైన పురుగులు సంచరిస్తున్నాయని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కొత్తగా నియమితులైన ఎస్సై బండి మోహన్ బాబు సలహా మేరకు జెసిబి ని ఏర్పాటు చేయించి వారి సొంత ఖర్చులతో శుభ్రం చేసే కార్యక్రమాన్ని పెట్టుకున్నటువంటి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సోంధుమియా, వార్డు మెంబర్ నూక పంగు సతీష్, వారికి సహకరించినటువంటి పోలీస్ కానిస్టేబుల్ ముదిగొండ రామారావు దగ్గరుండి పనిని పూర్తి చేయించారు ప్రజల సమస్యనే వారి సమస్యగా భావించి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు

## ఎంఆర్వో కార్యాలయం వద్ద దాడి ఆరోపణలు.. ఆరుగురిపై కేసు

**యాచారం, ఆగస్టు 4(మీడియా టుడే:**

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కొర్ర రాజుపై దాడి చేసి, కులం పేరుతో దూషించారంటూ యాచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం యాచారం ఎంఆర్వో కార్యాలయం వద్ద మిటాబాయి నరేందర్ రెడ్డి, మిటాబాయి శేఖర్ రెడ్డి, మలె అనంతరెడ్డి, మలె నారాయణరెడ్డి, మరో ఇద్దరు కలిసి తనపై దాడి చేసి, కులం పేరుతో అవమానించారని కొర్ర రాజు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు విచారణలో తేలనున్నాయి.

## కోటగుళ్లలో జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరత్నం పూజలు



భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే ఆగస్టు 04 గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మంగళవారం జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ వెంకటరత్నం పూజలు నిర్వహించారు. సూపరింటెండెంట్ గా పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు శాలువాలు పూలమాలతో వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను సీరియస్‌గా తీసుకోవాలి
### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 4(మీడియా టుడే)**

సమగ్ర ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో మరింత సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సూచించారు. తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో 'బీ' బ్లాక్ పరిధిలోని బీఎల్ఏలు, సూపర్‌వైజర్లు, కాంగ్రెస్ నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ పేదలు, బడుగు, బలహీన వర్గాల ఓట్లు తొలగించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్లతో సమన్వయం చేసుకుంటూ గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని, బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు.

# వ్యసన విముక్త "భారతావని" కై కృషి చేద్దాం

**మాదకద్రవ్యాల నిర్మూలనకై బ్రహ్మకుమారీలు చేస్తున్న సేవలు అభినందనీయం**

**కృషి ఐటిఐలో జరిగిన అవగాహన సదస్సులో భువనగిరి సిఐ అర్జున్**




**మీడియా టుడే, ఆగస్టు 04/ఆలేరు ఆర్సీ:**

సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన భారతావనిని ఎలాంటి దురలవాట్లు లేని దేశంగా పునర్ నిర్మించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, యువతపై ఉందని భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యేశమోని అర్జున్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం మరియు ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నశాముక్త భారత్ 10 కోట్ల ప్రతిజ్ఞల మెగా క్యాంపెయిన్ కార్యక్రమాన్ని స్థానిక కృషి ఐటిఐ క్యాంపస్లోని దరిపల్లి అనంత రాములు ఆడిటోరియం హాల్లో ఆయన మంగళవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈరోజు మనం తీసుకునే మంచి నిర్ణయాలే రేపటి భవిష్యత్తుకు ఆధారమని తెలిపారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలకు, వ్యయ ప్రయాసలకు ఓర్చి తమ పిల్లల బంగారు భవిష్యత్తుకై కళాశాలలకు పంపుతున్నారని వారి కలలు సాకారం చేయడానికి విద్యార్థులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. క్రమశిక్షణతో కూడిన జీవితం భవిష్యత్తును ఉజ్వలంగా మారుస్తుందని తెలిపారు. సరదా కోసమని కొంతమంది సిగరెట్, గుట్కా, తంబాకు, డ్రగ్స్, గంజాయి, తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, సరదా కోసం చేసే తప్పులు సరిదిద్దుకోలేని తప్పులు గా మారి జీవితాలు చీకటిమయం కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈరోజుల్లో ఎక్కడ చూసినా ప్రతి ఒక్కరూ హక్కుల కోసమే మాట్లాడుతున్నారు తప్ప హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని కోరారు. విశ్వశాంతికై ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని, ఈ సంస్థ చూపించే శాంతి మార్గం అనుసరణీయమని, మాదకద్రవ్యాల నిర్మూలనకు, వ్యసన విముక్తికై సంస్థ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. భువనగిరి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కర్నాటి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు మహనీయులు చూపిన మార్గంలో నడవాలని, ఉత్తమ విద్యతో పాటు ఉత్తమ గుణాలను అలవర్చుకున్నప్పుడే చరిత్రవంతులుగా కాగలరని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనిచ్చి మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మంచి అలవాట్లు ఉన్న వ్యక్తులను స్నేహితులుగా ఎంచుకోవాలని చెడు వ్యసనాలు ఉన్న వ్యక్తుల స్నేహం చేసి తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. కొంతమంది ప్రలోభాలకు ప్రేరేపితమై చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి కోర్టు కేసుల నేపథ్యంలో ఉన్నత ఉద్యోగ అవకాశాలను కోల్పోయిన ఉదంతాలను వివరించారు. ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం భువనగిరి ఇంచార్జ్ చంద్రావతి మాట్లాడుతూ భారత ప్రభుత్వం బ్రహ్మకుమారి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో వ్యసన విముక్తికై 10 కోట్ల మంది చేత ప్రతిజ్ఞ చేయిస్తున్నామని ఇందులో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సత్య యుగంలో నరుడు నారాయణునిగా నారీ శ్రీ మహాలక్ష్మిగా ఉండేదని అలాంటి దైవీ గుణాలను అందరిలో పెంపొందించి భారత్ ను స్వర్ణిమ భారత్ గా మార్చడానికి బ్రహ్మకుమారీస్ సంస్థ అహర్నిశలు పాటుపడుతుందని తెలిపారు. రావణ దహనం అంటే బొమ్మను కాల్చడం కాదని ప్రతి ఒక్కరిలో ఉన్న కామం, క్రోదం, లోభం, మోహం, అహంకారం, మద్యం, జూదం, సిగరెట్, తంబాకు, గుట్కాలాంటి దుర్గుణాలని వీటిపై ఎవరికివారుగా విజయం సాధించినప్పుడే నిజమైన రావణసంహారం జరుగుతుందని తెలిపారు. కృషి ఐటిఐ, వాత్సల్య విద్యా సంస్థల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులు చూపిన మంచి మార్గంలో పయనించినప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ విద్యా బుద్ధులతో పాటు నైతిక విలువల శిక్షణ తరగతులను కూడా నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీ వాగ్దేవి జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల అధ్యాపకులు కొలను శ్రావణ్ రెడ్డి, వీరయ్య మరియు విద్యార్థులు, వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, మహేందర్ మరియు విద్యార్థులు కృషి ఐటిఐ అధ్యాపకులు నామోజు రమేష్, చామకూర శ్యామ్ కుమార్ మరియు గుమ్మిడెల్లి రమేష్ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వ్యసన విముక్తా భారతావనికై కృషి చేస్తాం అని ప్రతిజ్ఞ చేశారు. ఐశ్వర్య బ్రహ్మకుమారిస్ సంస్థ నుండి బికె బాలేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బికె చారి, బికె రామేశ్వర్, బికె జహంగీర్ కుమార్, బికె అరుణ, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్--XII విజయవంతం కావడంలో అన్ని శాఖల సమిష్టి కృషి అభినందనీయం

**జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు**

**అందజేసిన అదనపు ఎస్పీ ఎన్ బి శ్రీ రత్నం**

**చిన్నారుల సంక్షేమం కోసం ఇదే సమన్వయంతో పనిచేయాలని పిలుపు**



మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్--శ×× విజయవంతం కావడంలో పోలీసు శాఖతో పాటు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి డబ్ల్యూ సి), మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్), వైద్య మరియు ఆరోగ్య శాఖ, కార్మిక శాఖ (లేబర్ డిపార్ట్మెంట్), చైల్డ్‌లైన్, స్వచ్ఛంద సంస్థలు ఎన్జీవోలు) మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేసిన సమిష్టి కృషే ప్రధాన కారణమని అదనపు ఎస్పీ ఎండి.రత్నం తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆపరేషన్ ముస్కాన్--శ××లో విశేష సేవలందించిన వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, చైల్డ్‌లైన్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులకు ప్రశంసాపత్రాలను అదనపు ఎస్పీ.రత్నం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూలై 1 నుండి జూలై 31 వరకు నెల రోజుల పాటు పోలీసు శాఖతో కలిసి సి డబ్ల్యూ సి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య మరియు ఆరోగ్య శాఖ, కార్మిక శాఖ, చైల్డ్‌లైన్, స్వచ్ఛంద సంస్థలు ఎన్జీవోలు మరియు ఇతర అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్లే ఆపరేషన్ ముస్కాన్--శ×× విజయవంతమైందన్నారు. బాల కార్మికత్వం, భిక్షాటన, బాల్య వివాహాలు, విద్యకు దూరమైన చిన్నారులను గుర్తించి రక్షించడంలో ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించిందని ప్రశంసించారు. శాఖల మధ్య సమన్వయం, సేవా దృక్పథం, బాధ్యతాయుతమైన విధి నిర్వహణ వల్లే ఈ కార్యక్రమం ఆశించిన ఫలితాలను సాధించిందని పేర్కొన్న అదనపు ఎస్పీ, భవిష్యత్తులో కూడా ఇదే సమిష్టి కృషి, అంకితభావంతో పనిచేసి ప్రతి చిన్నారి హక్కులను పరిరక్షించేందుకు, వారికి సురక్షితమైన మరియు విద్యతో కూడిన భవిష్యత్తును అందించేందుకు అన్ని శాఖలు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్--శ×× విజయవంతం కావడానికి విశేషంగా కృషి చేసిన పోలీసు శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి డబ్ల్యూ సి), మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య మరియు ఆరోగ్య శాఖ, కార్మిక శాఖ, చైల్డ్‌లైన్, స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవోలు) మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిని అదనపు ఎస్పీ రత్నం ప్రత్యేకంగా అభినందిస్తూ, జిల్లా ఎస్పీ డి.జానకి, తరఫున ప్రశంసలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు సి డబ్ల్యూ సి చైర్మన్ నయీముద్దీన్, డబ్ల్యూ పిఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, డి సి పి ఓ నర్మదా, డిప్యూటీ డి ఇఎం ఓ డాక్టర్ శశికాంత్, లేబర్ అధికారి బాసిత్, ఎస్సై లెనిన్, హే హెచ్ టి యు సభ్యులు, ఎన్జీవోలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం చివరిదశ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక అభివృద్ధి.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**




**ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం జులై04(మీడియా టుడే)**
మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ చివరిదశ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళలు స్వయం ఉపాధితోనే ఆర్థిక అభివృద్ధి సాధించాలని మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం ఆలయ పరిసర ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మంగళవారం పరిశీలించారు. అనంతరం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సమ్మక్క భవన్‌లో మదర్ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆలయ పరిసరాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయని, నిర్మాణ పనులను వేగంగా సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కుట్టు శిక్షణతో పాటు కుట్టుమిషన్ల పంపిణీ మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు వారి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మహిళల స్వావలంబన, సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్‌రెడ్డి, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి పశువుల కొట్టం గోడ కూలి లేగదూడ మృతి

**రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని బాధితుడి ఆవేదన**

**ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించిన అధికారులు**



**నారాయణఖేడ్:** ఖేడ్ మండలంలోని జూజాల్‌పూర్‌గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి పశువుల కొట్టం గోడ కూలి ఓ లేగదూడ మృతి చెందింది. గ్రామానికి చెందిన మౌలాన్‌సాబ్‌కు చెందిన పశువుల కొట్టం గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో లోపల ఉన్న లేగదూడ శిథిలాల కింద చిక్కుకుంది.కూలిన రాళ్ల మధ్య ఇరుక్కుపోయిన లేగదూడ కళేబరాన్ని స్థానికులు తీవ్రంగా శ్రమించి బయటకు తీశారు. ఈ ఘటనలో పశువుల కొట్టం దెబ్బతినడంతో పాటు లేగదూడ మృతి చెందడంతో సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు మౌలాన్‌సాబ్ ఆవేదన వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న ఖేడ్ తహసీల్దార్ చంద్రశేఖర్, గిర్దావర్ మాధవరెడ్డి ఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం నష్టంపై పంచనామా నిర్వహించారు. భారీ వర్షంతో నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకుని తగిన పరిహారం అందించాలని బాధితుడు కోరారు.

# నేడు చేనేత చైతన్య మహాసభ కు ఆహ్వానం

**-భారీ ఎత్తున పద్మశాలి కుల బాంధవులు తరలి రావాలి .**

**-తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ అధ్యక్షులు రాపోలు వీర మోహన్**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 04 :**



తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ అధ్యక్షులు రాపోలు వీర మోహన్ మాట్లాడుతూ బుధవారం కరీంనగర్ పద్మశాలి మండపం నందు తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ ఆధ్వర్యంలోచేనేత చైతన్య మహాసభను నిర్వహించుటకు నిర్ణయించినైనది. ఇట్టి సమావేశంలో ఈ మధ్యకాలంలో జరిగిన చేనేత సహకార సంఘం ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను మరియు చేనేత సామాజిక వర్గం కి చెందిన మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఇట్టి సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి చేనేత సామాజిక వర్గం నాయకులు చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ కోరారు. అలాగే మ్యాడం రామకృష్ణ ప్రధాన కార్యదర్శి తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ, తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ పద్మశాలి కులబాంధవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మాతృత్వం వరం, తల్లిపాలు ప్రతీ బిడ్డకు అమృతం

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా**

**స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా ఏటూరునాగారం జులై04(మీడియా టుడే)**
మండలకేంద్రం లోని ఐటిడిఏ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ అధికారిణి జూ ప్రేమలత అధ్యక్షతన అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మనకి మాతృత్వం గొప్ప వరం అని, అట్టి మాతృమూర్తి కి వచ్చే తల్లిపాలు ప్రతీ బిడ్డకు అమృతం అని అన్నారు. అంత గొప్ప ప్రాశస్త్యం ఉన్న తల్లిపాల గొప్పదనాన్ని అందరికీ తెలియజేయాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో ఈ తల్లిపాల వారోత్సవాలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బిడ్డ పుట్టగానే వెంటనే ముర్రుపాలు త్రాగించాలని, బిడ్డకు ప్రతీ రెండు గంటలకు ఒకసారి తప్పకుండ తల్లిపాలు 6 నెలల నిండే వరకు త్రాగించాలని, ఆ తరువాత 7వ నెల నుండి 2 సంవత్సరాలు నిండే వరకు తల్లి పాలతో పాటుగా అంగన్వాడీ కేంద్రాల నుండి అనుబంధ ఆహారాన్ని కొనసాగించాలని, అప్పుడే బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది కావున, ప్రతీ మహిళ ఇలా చేయడం అనేది తల్లిగా తన బిడ్డకు ఇచ్చే గొప్ప వరం అని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లకు మాత్రమే ప్రతీ బిడ్డకు తల్లి తరువాత తల్లి హోదా ఉంటుందని, కాబట్టి, ప్రతీ టీచర్ మాతృ హృదయంతో పనిచేసి పిల్లల ఎదుగుదల, అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ములుగు జిల్లాలో బాలలకు సంబంధించి బాల్య వివాహాలు, బాల కార్మికులు ముఖ్యంగా బాలలపై వివిధ రకాల వేధింపులు వంటి బాలల హక్కుల ఉల్లంఘనలు జరగకుండా సంబంధిత అధికార యంత్రాంగం, ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ టీచర్లు జాగ్రత్త వహించాలని తెలిపారు. ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉన్నందున ఈ కార్యక్రమ విజయవంతానికి ప్రతీ అంగన్వాడీ టీచర్ కృషి చేసి అందరం కలిసి మన ములుగు జిల్లాను బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముందుగా సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమాధికారిణి ఈపి ప్రేమలత స్వాగతోపన్యాసం చేస్తూ తల్లిపాల ప్రాముఖ్యతను గూర్చి సమాజంలో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం కోసం అంతర్జాతీయ స్థాయిలో ఈ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే మన ములుగు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం ములుగు జిల్లా వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఇప్పటివరకు నిర్వహించిన వివిధ కార్యక్రమాలను గూర్చి మంత్రి కి వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ములుగు జిల్లా ఆత్మ కమిటీ అధ్యక్షులు చిటమట రఘు, స్థానిక ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, శంకర్రాజుపల్లి గ్రామ సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్, రాష్ట్ర =నూ మెంబర్ వసంత శ్రీనివాస్ యాదవ్, ఏటూరునాగారం ఆత్మ చైర్పర్సన్, వివిధ రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, జిల్లా స్థాయి అధికారులు, జణూూ లు , సూపర్వైజర్లు, వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 7 నుంచి ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలు

**-- అర్హులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం**

**చేసుకోవాలిప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి, డాక్టర్ రాజు**



**కల్వకుర్తి, ఆగస్టు 4 (మీడియా టుడే):**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఓపెన్ యూనివర్సిటీ) 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిగ్రీ కోర్సుల ప్రవేశాలు ఆగస్టు 7 నుంచి ప్రారంభం కానున్నాయని కల్వకుర్తి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి, అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ బారోతు రాజు సంయుక్తంగా తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఒకే విద్యా విధానంలో భాగంగా బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, 10o2 డిప్లొమా, ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులతో పాటు ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వారు కూడా డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు అర్హులని వివరించారు.ఉద్యోగం చేస్తూనే ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారు, మధ్యలో చదువు నిలిపివేసిన వారు, విద్యను కొనసాగించాలని భావించే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి సూచించారు.ఆసక్తి గల విద్యార్థులు కల్వకుర్తి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 73829 29720, 98660 58900 నంబర్లను సంప్రదించాలని అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ బారోతు రాజు కోరారు.

# రామప్ప చెరువు నుండి గ్రావిట్ కెనాల్ ద్వారా గణపురం చెరువులోకి నీరు తీసుకురావాలి

**వరి నాట్లు వేసుకున్న తర్వాత నీరు లేవని చెప్పడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు**

**గణపురం చెరువు సాగునీటికై బిఆర్ఎస్ పార్టీ హెచ్చరిక!**



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే ఆగస్టు 04**
గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహ రావు మాట్లాడుతూ వర్షాలు పడటంతో గణపురం మండల రైతులు ఉత్సాహంగా వరి నాట్లు వేసుకున్నారు. కానీ అధికారులు/ప్రభుత్వం ఇప్పుడు సాగునీరు అందించలేమని చెప్పడం దారుణం ముందస్తు ప్రణాళిక ఏదీ జూన్ నెలలో స్థానిక ఎమ్మెల్యే వరి నార్లు పోసుకోమని చెప్పి,కొబ్బరికాయ కొట్టి గణపురం చెరువు తూములని తెరిచి నీటిని విడుదల చేయటం జరిగింది వరి నార్లు పోసుకున్న తరువాత నీరివ్వలేమని చెప్పడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు రామప్ప నుండి నీటిని గతంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి హయాంలో రామప్ప చెరువు నుండి గ్రావిటి కెనాల్ ద్వారా వంగపల్లి చెరువు నుండి గణపురం చెరువుకు నీటిని తీసుకొచ్చి రైతులను ఆదుకున్నారు స్థానిక కలెక్టర్ కి, ఎమ్మెల్యే కి గణపురం రైతులు వారి బాధని విన్నవించి వినతి పత్రాలు ఇచ్చిన స్పందించక ఈ సమయంలో సాధ్యం కానీ ఆరు తడి పంటలు వేయమనడం సిగ్గు చేటు,రెండు రోజులలో వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గణపురం చెరువుకు సాగునీరు విడుదల చేయాలిరెండు రోజుల్లో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణపురం రైతులతో కలిసిభారీ ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కకు సర్పంచ్ శ్రీలత వినతి

**ఏటూరునాగారం, ఆగస్టు 4 (మీడియా టుడే):**



ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి వసతుల మెరుగుదల కోసం అవసరమైన నిధులు, అనుమతులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పెరుగుతున్న జనాభా, పారిశుద్ధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు ట్రాలీలతో కూడిన రెండు కొత్త ట్రాక్టర్ల కొనుగోలుకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని కోరారు.అలాగే తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర అత్యవసర సేవలను సమర్థంగా నిర్వహించేందుకు అదనంగా ముగ్గురు మల్టీ పర్పస్ వర్కర్స్ (పీూౖ) నియామకానికి ప్రభుత్వ అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో మురుగు కాలువల నిర్మాణం, డ్రైనేజీల పూడికతీత, ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు (ూనూ=) ఏర్పాటు, పైప్‌లైన్ల విస్తరణ ద్వారా ప్రజలకు నిరంతరం సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఏటూరునాగారం గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించి అవసరమైన నిధులు, పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని సర్పంచ్ శ్రీలత కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వారాంతపు సంత(అంగడి) ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఏఎంసి చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్.**

**మంత్రి ఉత్తమ్ దంపతుల సహకారంతో గ్రామాభివృద్ధి కృషి చేస్తా :**

**సర్పంచ్ దున్నా శ్రీనివాస్ .**



**నడిగూడెం, ఆగస్టు 04(మీడియా టుడే)–:**
మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను మండల వ్యాప్తంగా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్,పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మండలంలోని పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు వారాంతపు సంత ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు మండల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను, మండలానికి ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. సర్పంచ్ దున్నా శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన తాజా కూరగాయలను సరసమైన ధరలకు అందించాలని వ్యాపారస్తులను కోరారు. గ్రామ ప్రజల ఆకాంక్షల మేరకే గ్రామంలో సొంతం ఏర్పాటు చేశామని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతో, గ్రామ ప్రజలందరికీ సహకారంతో పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు వార్డు సభ్యులు లింగయ్య మనిషా, విజయ నాగరాజ్, రామకృష్ణ, సరస్వతి రాము, సతీష్ కుమార్, శైలజ సతీష్, మహేందర్ ప్రసాద్ మాదవి గోపినాద్, మాజీ సర్పంచులు, నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, సత్యనారాయణ, సుధాకర్, మాజీ ఎంపిటిసి పందిరి వెంకటరెడ్డి,గ్రామ పెద్దలు,రైతులు, ప్రజలు పాల్గొన్నారు..

# "మన ఊరు -- మన భద్రత -- మన బాధ్యత"

**విద్యా సంస్థల యాజమాన్యాలకు ట్రాఫిక్ ఏసీపీ అవగాహన సమావేశం**




**మీడియా టుడే: బోధన్, (ఆగస్టు 4 ): నిజామాబాద్ జిల్లా**
బోధన్ పట్టణంలోని లయన్స్ ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం "మన ఊరు -- మన భద్రత -- మన బాధ్యత" అనే అంశంపై విద్యాసంస్థల యాజమాన్యాలకు అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండని మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు, విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన మైనర్లపై చట్టపరమైన చర్యలతో పాటు, సంబంధిత నిబంధనల ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ జారీపై కూడా పరిమితులు ఉంటాయని వివరించారు. విద్యార్థులు మైనర్లు గా ఉన్న సమయంలో వాహనాలతో విద్యాసంస్థలకు రాకుండా యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందన్నారు. రెండు లేదా అంతకంటే ఎక్కువ విద్యాసంస్థలు కలిసి సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తే ఎక్కువ మంది తల్లిదండ్రులకు అవగాహన కల్పించవచ్చని, దీనికి విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ సీఐ వెంకటనారాయణ మాట్లాడుతూ, విద్యాసంస్థలకు సంబంధించిన ఎలాంటి భద్రతా సమస్య వచ్చినా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ట్రెస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్ విద్యార్థుల విషయముపై , బస్టాండ్ తో పాటు ఇతర ప్రాంతాల్లో విద్యార్థినులు ఈవ్‌టీజింగ్‌కు గురవుతున్న ఘటనలను ప్రస్తావించి, ఆయా ప్రాంతాల్లో పోలీసు నిఘా మరింత పెంచాలని కోరారు. ఈ సమావేశంలో విద్యా వికాస్ శ్రీనివాస్, వంశీ విజయ్ కుమార్, లక్షిల సురేష్, చిరంజీవి, చక్రవర్తి, సుబ్బారావు, చౌడారెడ్డి, మంజిద్, జావిద్ తదితర పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి అర్హులను పారదర్శకంగా గుర్తించాలి

## -జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 04 :**
డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపికను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ. అర్హులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో దరఖాస్తును కనీసం రెండుసార్లు పరిశీలించి, అర్హత ప్రమాణాల ప్రకారమే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. సరైన కారణం లేకుండా ఏ ఒక్క దరఖాస్తును తిరస్కరించవద్దని సూచించారు. ప్రతి వార్డులో క్షేత్రస్థాయికి వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పారదర్శకంగా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియను నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ, తమ మున్సిపాలిటీ పరిధిలో అర్హుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కిషన్ మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, మిగిలిన ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య అధికారి ఆనంద్

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఆగస్టు 04**
శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆనంద్ సందర్శించి ఆరోగ్య సేవల అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ మార్గదర్శకాల ప్రకారం ఔట్ పేషెంట్ సేవలు, గర్భిణీ స్త్రీలు మరియు శిశు ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, ఔషధ నిల్వలు, ల్యాబొరేటరీ సేవలు, రికార్డుల నిర్వహణ, హాజరు పట్టికలు, శుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఫార్మసీ, ఆరోగ్య కేంద్ర మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవల నాణ్యతపై ఆరా తీసి, మరింత మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఎదురవుతున్న కొన్ని పరిపాలనా, మౌలిక సదుపాయాల సంబంధిత అంశాలను డా. ఆనంద్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో శ్రీరంగవరం పీహెచ్‌సీలో వైద్యాధికారిగా సేవలందించిన డా. ఆనంద్, నేడు జిల్లా వైద్య ఊ ఆరోగ్య శాఖ అధికారిగా తిరిగి తమ కేంద్రాన్ని సందర్శించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆయన సేవా దృక్పథం, సిబ్బందితో కలిసిమెలిసి పనిచేసే తీరును గుర్తుచేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. తనకు శ్రీరంగవరం పీహెచ్‌సీతో ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొంటూ, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా వైద్య అధికారి సూచించారు.



# తల్లి పాలలోనే పూర్తి పోషకాలు

**డెలివరీ అయిన గంటలో తల్లి వద్దకు బిడ్డను చేర్చాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి లో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు**

**బాలింతలకు పండ్ల పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్**
**మీడియా టుడే,ఆగస్టు 04 :**
తల్లి పాలలోనే బిడ్డకు కావలసిన అన్ని పోషకాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను ఆగస్టు 01 నుంచి 07 వ తేదీ వరకు కొనసాగుతుండగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో మంగళవారం బాలింతలకు నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థులు తల్లి పాల ప్రాముఖ్యత, పాలు ఇచ్చే విధానం, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, పలు అనుమానాలు, అపోహలను వీడేలా నాటిక ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం పలువురు బాలింతలకు జిల్లా కలెక్టర్ పండ్లను పంపిణీ చేశారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు .జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన తర్వాత తల్లి వద్దకు చేర్చాలని తెలిపారు. తల్లి పాలు ఇవ్వడంతో బాలింతకు అలాగే బిడ్డ ఆరోగ్యానికి మేలు చేస్తుందని వివరించారు. డెలివరీ అయిన మొదటి గంటలోనే బిడ్డకు పాలు ఇవ్వాలని సూచించారు. మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లి పాలే ఇవ్వాలని స్పష్టం చేశారు. పాలు పిల్లల ఎదుగుదల, బరువు పెరిగేందుకు ఉపయోగప డుతాయని తెలిపారు. దీంతో బాలింతలు కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు బాలింతలు ఆహారం తీసుకోవాలని తెలిపారు. బాలింతలు పోషకాహారం, డ్రై ఫ్రూట్, తినాలని సూచించారు. పుట్టిన బిడ్డకు పాలు ఎలా ఇవ్వాలో శిక్షణ ఇవ్వాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. తల్లిపాల వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఆశ వర్కర్లు తమ పరిధిలోని బాలింతలను కలిసి.. ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, పాలు ఇవ్వడం మందులు క్రమం తప్పకుండా తీసుకోవడంపై అవగాహన కల్పిస్తూ.. అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జీజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వార్డు కౌన్సిలర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై మాట్లాడితే రాజకీయ బురద చల్లడం అవివేకం

**తప్పుడు ఆరోపణలు చెస్తే చెప్పు దెబ్బల పాలే"**

**విలేకరుల సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి**
**మీడియా టుడే ఆగస్టు 4**
: భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పై నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన వాక్యాలపై బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారంమా ప్రియతమ నాయకులు మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటర మణారెడ్డి పై కాంగ్రెస్ నాయకులు చేసినవ్యాఖ్యలను మేముతీవ్రంగాఖండిస్తున్నాము. ఈ భూపాలపల్లి నియోజకవర్గం 2009లో ఏర్పడింది. గండ్ర వెంకట రమణా రెడ్డి 2007--2009 వరకు ఎమ్మెల్సీగా, అనంతరం 2009--2014 మరియు 2018--2023 వరకు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ప్రభుత్వ చిప్ విప్ గా ఈ ప్రాంతానికి సేవలందించారు. ఆయనహయాంలో నియోజకవర్గ అభివృద్ధికి అనేక రంగాల్లో కృషి జరిగింది అన్నారు. గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గమంతావిస్తృతంగాపర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని కస్తూర్బా, మైనారిటీ విద్యాలయాలను,జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిఅక్కడిపరిస్థితులను పరిశీలించారు .మైనారిటీ పాఠశాలలకు సంబంధించి గతంలో విద్యార్థులకు వేర్వేరు భవనాల్లో మెరుగైన వసతులు కల్పించగా,ప్రస్తుతం మారిన ఏర్పాట్ల వల్ల విద్యార్థులు ఇబ్బందులుఎదుర్కొంటున్నారని మా దృష్టికి వచ్చిందని తెలిపారు. తరగతి గదులు, హాస్టల్ సౌకర్యాలు, పరిశుభ్రత, పిచ్చి మొక్కల పెరుగుదల, విషసర్పాలు మరియు విషపురుగుల భయం వంటి సమస్యలు విద్యార్థుల భద్రతకు ఆందోళన కలిగిస్తున్నాయి అని వారు తెలియజేశారు. ఈ విషయాలను ప్రజల దృష్టికి తీసుకురావడమేమా నాయకుడి ఉద్దేశం అన్నారు. దీనిని రాజకీయ కోణంలో చూడడం కాంగ్రెస్ నాయకుల అవిజ్ఞానానికి,వారి యొక్క అవగాహనాలే మికినిదర్శనము అనిఏద్దేవాచేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా వైద్య సేవలు, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం వంటి అంశాలపై ఉన్న లోపాలను ఆయన ప్రస్తావించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులు,వారి సహాయకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మీడియా ద్వారా ప్రజల ముందుకు,ప్రభుత్వాన్నికి తెలియచేశారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను ఇప్పటికే పలుమార్లు జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, అయినప్పటికీ ఇప్పటికీ పూర్తి స్థాయిలోపరిష్కారంకనిపించలేదని తెలియజేశారు. జిల్లా ఆసుపత్రిలో,మైనారిటీ స్కూల్లో అన్నీ సక్రమంగానే ఉన్నాయని కొందరు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలంటే మాతో మీరు రండి మీడియా ప్రతినిధులతో కలిసి ఆసుపత్రిని సందర్శిందాం అని తెలిపారు .ఎవరూ రాజకీయం చేస్తున్నారు అనే విషయం ప్రజలకు తెలుస్తుంది అని అన్నారు. అదేవిధంగా, మా నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం, నిర్ధారణలేని ఆరోపణలు చేయడంసరైందికాదు. ఎవరిపైనాఆరోపణలు చేస్తే వాటికి ఆధారాలుఉండాలి అన్నారు. ప్రజలసమస్యల ై చర్చించాల్సినసమయంలో వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన రాజకీయ సంస్కృతి కాదు అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత దూషణలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మీ నాయకులే ప్రస్తుత ఎమ్మెల్యే తిరుపతి లో హోటల్స్ కడుతున్నాడుఅని, హైదరాబాద్ చుట్టుపక్కల భూములు కొంటున్నాడుఅని, బట్టల షాపుల్లో షేర్ ఉందని చెప్పుతున్నారు. మా నాయకులపై ఇంకోసారి చెత్త మాటలు మాట్లాడితే మా బిఆర్ఎస్ కార్యకర్తల చేతులో చెప్పు దెబ్బల పాలు అవుతారు అని హెచ్చరించారు.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలన

**భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే ఆగస్టు 04**
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి గణపురం మండలంలోని గాంధీనగర్ శివారులో గుట్టపై నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులను భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు. పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను, గుత్తేదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుత్తేదారులతో మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలకు ఎలాంటి భంగం కలగకుండా అత్యంత బాధ్యతతో చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ విద్యా సంస్థ భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించే కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. పాఠశాల నిర్మాణంలో నాణ్యత, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు

# మద్యం మత్తులో వాహనం నడిపాడు.. చివరకు జైలుకు చేరాడు...!

**మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన**

**అద్దె కారు డ్రైవర్‌కు మూడు రోజుల కారాగార శిక్ష**

**రూ.1,000 జరిమానా విధించిన ఎల్.బి.నగర్ న్యాయస్థానం**

**ఉప్పల్, ఆగస్టు 4 ( మీడియా టుడే ప్రతినిధి):**
మద్యం సేవించి వాహనం నడిపిన ఓ అద్దె కారు డ్రైవర్‌కు న్యాయస్థానం మూడు రోజుల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ. 1,000 జరిమానా విధించింది.
ఉప్పల్ ట్రాఫిక్ పోలీసుల వివరాల ప్రకారం.. రామంతాపూర్‌కు చెందిన నిమ్మల రాజేష్ (34), అద్దె కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. జూలై 31, 2026న ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక తనిఖీల్లో అతడు పట్టుబడ్డాడు. శ్వాస పరీక్షలో అతని రక్తంలోని మద్యం శాతం 200 మిల్లీగ్రాములు/100 మిల్లీలీటర్లుగా నమోదైంది. దీంతో అతనిపై విచారణ కేసు నంబరు 4784/2026 ప్రకారం కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసును విచారించిన గౌరవనీయులైన ప్రథమ ప్రత్యేక ద్వితీయ శ్రేణి న్యాయ మేజిస్ట్రేట్, మేడ్చల్--మల్కాజిగిరి, ఎల్.బి.నగర్ న్యాయస్థానం నిందితుడికి మూడు రోజుల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ. 1,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమే కాకుండా ప్రాణాలకు ముప్పు కలిగించే చర్య అని పేర్కొన్నారు. ఇటువంటి ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. 0

# తల్లి పాలే పిల్లలకి బలం ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**చిలుకూరు:-ఆగస్టు 04 (మీడియా టుడే**



చిలుకూరు మండల కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నాలుగో సెంటర్ నందు అంగన్వాడీ టీచర్ కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. పిల్లలు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. తల్లుల సమతుల్య పోషకాహారం తీసుకుంటేనే శిశువులకు తగిన పోషకాలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, అంగన్వాడి సూపర్వైజర్ సునీత, చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్, ఏఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఖమ్మంలో హెచ్ఆర్సిసిఐ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం నగరం: మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఖమ్మం జిల్లా నూతన కార్యాలయం జిల్లా చైర్మన్ పుచ్చకాయల దేవేందర్,సెక్రటరీ చింతల రవి,అధ్యక్షతన ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ ఇద్దరు ఇల్లందు రోడ్డు వద్ద ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్ఆర్సీసీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సింగమల వెంకటరమణయ్య హాజరై వారి చేతుల మీదుగా మంగళవారం కార్యాలయ ప్రారంభోత్సవం జరిగింది,ఈ కార్యక్రమానికి హెచ్ఆర్సీసీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కిషోర్ కుమార్,వర్కింగ్ చైర్మన్ బెస్త సంజీవరావు, జనరల్ సెక్రటరీ మోటపోతుల బాబురావు, రాష్ట్ర మహిళా చైర్మన్ పాదం అజంతా,సెక్రెటరీ సంకా గణేష్ కుమార్, హాజరై మాట్లాడారు, అనంతరం సంస్థ ఫౌండర్ రమణయ్య మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో హ్యూమన్ రైట్స్ కార్యాలయాన్ని భారీ ఎత్తున ప్రారంభించినందుకు కమిటీ సభ్యులతో సంతోషం వ్యక్తం పరిచారు, సంస్థలో చేరదలిచే వారు లాభార్జన కోసం కాదని సేవ చేసే గుణం ఉంటేనే కమిటీ సభ్యులుగా చేరాలని అన్నారు, సంస్థ యొక్క నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, విధివిధానాలను గూర్చి క్లుప్తంగా వివరించారు,ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చైర్మన్ పుచ్చకాయల దేవేందర్, జనరల్ సెక్రటరీ చింతల రవి, చిలకబత్తిన కనకయ్య, సయ్యద్ షారుక్ ఇమ్రాన్, కొప్పుల రామకృష్ణ వర ప్రసాద్, గుర్రం మనోజ్,నవీన్,నాగేశ్వరరావు,కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మల శంకర్, అవినాష్, సుధాకర్, ఈ కార్యక్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక చేయూత అందించిన జెవైజె ఫౌండేషన్ అధినేత యశీల్ గౌడ్ కు ఘన సత్కారం



**మీడియా టుడే,ఆగస్టు 04/ఆలేరు ఆర్సీ:**
నిరుపేద విద్యార్థి సారా సాయి మాధవ్ ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయం అందించిన జెవైజె ఫౌండేషన్ చైర్మన్, యువ నాయకుడు జడల యశీల్ గౌడ్ మరియు డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ లను విజ్ఞాన్ గ్రూప్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి జ్ఞాపిక (మెమెంటో)ను అందజేసి, విద్యార్థుల విద్యాభివృద్ధికి అందిస్తున్న సేవలను అభినందించారు. సమాజంలోని నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తూ విద్యకు ప్రోత్సాహం అందిస్తున్న జెవైజె ఫౌండేషన్ సేవలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ స్కూల్స్ కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రాము, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 4:**
రాయికల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, మ్యాకల రమేష్ ల సోదరుడు మ్యాకల గంగాధర్ ఇటీవల మృతి చెందగా మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండలంలోని వస్తాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు బత్తుల మల్లయ్య మృతి చెందగా వారి పార్థివ దేహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రవీందర్ రావు, వాసం రాజేందర్, సర్పంచ్ బెజ్జంకి మోహన్, నాయకులు గండ్ర అచ్యుతరావు, గన్నె రాజారెడ్డి, సుదవేణి మురళి, సింగని రమేష్, మహేందర్ బాబు, తంగెళ్ల రమేష్, మొఖీద్, తిరుపతి గౌడ్, నిమ్మల శేఖర్, విజయ్ తదితరులున్నారు.

## సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 4:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ అన్నారు. రాయికల్ పట్టణంలో మంగళవారం పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువతకి అవకాశాలు కల్పిస్తుందని కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అర్హులైన వారికి చేరేలా అవగాహన కల్పించాలని... రాజకీయాల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని ప్రతి యువకుడు ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి రావాలని సూచించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ బలుసు సాయి, అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ కర్నె భూమా రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొడ్డుల శివ, పట్టణ యూత్ నాయకులు అల్లె పురుషోత్తం, అసముల్ల చింటూ, కాశిరెడ్డి సంజీవ్, మోర చైతన్య, గుండేటి రూపేష్, నరంశెట్టి మనోజ్, గట్ట బంటు, సింగని వరుణ్, శ్రీరాముల సాయి, పడిగెల నరసింహ, కొత్తపెల్లి అరవింద్, శివ, శ్రీకాంత్, సాయి, హరీష్, జలపతి, మధు తదితరులు పాల్గొన్నారు.

## దావనపల్లిలో గ్రామసభ



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 4:** రాయికల్ మండలం దావనపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ మాలవత్ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారంపై.... సిసిరోడ్ల నిర్మాణం, మురికి కాలువల పూడికతీత, తాగునీటి, గృహజ్యోతి పథకం, వీధి దీపాల నిర్వహణ వంటి పలు అంశాలపై చర్చించారు. సర్పంచ్ మాలవత్ ప్రసాద్ మాట్లాడుతూ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని...అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య,పోక్సో కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మీడియా టుడే ఆగస్టు 03**
అత్యాచారం మరియు పోక్సో కేసు విచారణ లో భాగంగా నిర్మల్ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం నిందితుడు తోకల పెద్ద సాయన్న తండ్రి రాజేశ్వర్ అలియాస్ రాజు పై యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తున్నట్లు జిల్లా న్యాయమూర్తి శ్రీవాణి తెలిపారు. గతం లో నిందితుడు పెద్ద సాయన్న పై నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ లో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 103(1), పోక్సో చట్టంలోని సెక్షన్ 6, మరియు ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టంలోని సెక్షన్ 3(2)(ఏ) కింద నమోదు కేసు నమోదు చేశారు. కేసును సుదీర్ఘంగా విచారించిన అనంతరం జిల్లా న్యాయమూర్తి పక్క ఆధారాలతో నిందితుడికి దోషిగా నిర్ధారించి యావజ్జీవ కారాగార శిక్ష తో పాటు 3000 రూపాయలు జరిమానా విధించారు. ఈ కేసును అప్పటి దర్యాప్తు అధికారులు జి. లింబాద్రి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. రామకృష్ణ, మరియు అప్పటి అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ రాజేష్ మీనా, క్షుణ్ణంగా దర్యాప్తు చేసి, బలమైన సాక్ష్యాధారాలతో ఛార్జిషీట్ దాఖలు చేశారు.ప్రాసిక్యూషన్ తరపున, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎ. సుదర్శన్ రెడ్డి ఈ కేసును కోర్టు ముందు సమర్థవంతంగా ప్రవేశపెట్టారు. కోర్టు పీసీ జె. సురేష్, కోర్టు లైజన్ ఎస్ఐ కె. రమేష్, మరియు ఇతర పోలీసు సిబ్బంది సమన్వయంతో చేసిన కృషి, నిందితుడికి విజయవంతంగా శిక్ష పడేలా చేయడంలో గణనీయంగా దోహదపడింది.నిర్మల్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జి. జానకి షర్మిల శిక్షను ఖరారు చేయడంలో అంకితభావంతో కృషి చేసిన అధికారులందరినీ, సిబ్బందిని అభినందించారు.

# నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు

### ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 04: రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు గురించి తెలుసుకొని ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉంటలేరని ప్రతిరోజు నలుగురు డాక్టర్లు ఉండాలి కానీ ఒక్క డాక్టర్ మాత్రమే విధుల్లో ఉండడం జరిగింది.ఉదయం ఓపీ సమయంలో మాత్రమే నాలుగు గంటలు ఉండి తర్వాత వారి యొక్క ప్రైవేట్ క్లినిక్ లకు వెళ్లి వైద్యం చేస్తున్నారు దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందక వచ్చిన రోగులను నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపించడం జరుగుతుంది. పాము కరిసిన,కుక్క కరిసిన,గర్భిణీ స్త్రీలను కూడా మందులు లేవని సరైన సదుపాయాలు లేవని నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపడం జరుగుతుంది.గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వసతులు కల్పించి డాక్టర్లను ఉంచి గర్భిణీ స్త్రీలకు ఇక్కడే డెలివరీలు చేసి కెసిఆర్ కిట్ ఇచ్చి న్యూట్రిషన్ కిట్టు వారికి ప్రభుత్వం నుంచి13000 ఆర్థిక సాయం చేసి వారి ఇంటి దగ్గరకు తీసుకెళ్లి దించి వేయడం జరిగేది గత ప్రభుత్వంలో 11 కోట్లతో ఆసుపత్రి నూతన భవనమునకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ ప్రభుత్వము వచ్చి 33 నెలలైనా ఇప్పటివరకు ఆస్పత్రి మీద ప్రజల మీద ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టి పెట్టడం లేదు ఈ మధ్యనే ఈ జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రామన్నపేటకు వచ్చి మూడు నెలల్లో ఆసుపత్రి భవనాలను పూర్తిచేసి ఆ ఫోటోలను హరీష్ రావుకు పంపిస్తానని చెప్పడం జరిగింది.చెప్పిన మాటలకు ఇప్పటికే ఒక నెల పూర్తయింది.ఇచ్చిన మాట ప్రకారం ఇంకో రెండు నెలలో అందించాలని మంత్రిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాసు విక్రమ్, కూనూరు సాయికుమార్, పులిపలుపుల వీరస్వామి, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి అనిల్ జిల్లా నాయకులు ఎస్.కె.చాంద్, పట్టణ కార్యదర్శి జాద సంతోష్,నాయకులు బత్తుల వెంకన్న,బొడ్డు అల్లయ్య,గుండాల రాంబాబు,ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి,కట్ల శీను,ఎండి ఆరిఫ్, పోషబోయిన భద్రయ్య, యాదగిరి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ బలి: పొలంలో పని చేస్తూ రైతు మృతి

### మల్లంపల్లి మండలంలో తీవ్ర విషాదం

### దేవనగర్ రైతు పొర్ల వీరయ్య దుర్మరణం



**మల్లంపల్లి ఆగస్టు 4 (మీడియా టుడే ప్రతినిధి )**
ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని దేవనగర్ గ్రామంలో మంగళవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పొర్ల వీరయ్య (తండ్రి: ముత్తయ్య) తన వ్యవసాయ పొలంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారం ప్రకారం, పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లిన సమయంలో విద్యుత్ వైర్లు తగలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. తోటి రైతులు వెంటనే గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వీరయ్య అకాల మరణంతో దేవనగర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 11వ వార్డులో ఇంటింటికీ చెత్త బుట్టల పంపిణీ



**గజ్వేల్ ఆగస్టు 04మీడియా టు డే**
గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో వార్డు కౌన్సిలర్ కొలిచేలిమి భవాని కర్ణాకర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ చెత్త బుట్టలను పంపిణీ చేశారు. పరిశుభ్రమైన వార్డు నిర్మాణమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ భవాని కర్ణాకర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ప్రతిరోజూ వచ్చే మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మా పూర్ మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి అమరేందర్ శర్మ, పర్వతాలు,కనక రాజు,జమీల్, మున్సిపల్, వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.5,016 నగదుతోపాటు 50 కిలోల బియ్యం అందజేత



**మీడియా టుడే,ఆగస్టు 04/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అంబాల గ్రామంలో ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందిన దేశపాక అశోక్ కుటుంబానికి మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ చేయూత అందించారు.మృతుని కుటుంబాన్ని పరామర్శించినప్పుడు హామీ ఇవ్వడం జరిగింది. హామీ ఇచ్చినందుకు గాను ఆర్థిక సహాయంగా రూ.5,016 నగదుతోపాటు 50 కిలోల బియ్యాన్ని అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబాల గ్రామ సర్పంచ్ జక్కుల రాణమ్మ యాదయ్య, వార్డుమెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు

- ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు

- బాలల సదనం, పీహెచ్‌సీ సందర్శించి యోగక్షేమాలు తెలుసుకున్న ప్రతినిధులు



**మణుగూరు,ఆగస్టు 4(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవ హక్కులు, సంబంధిత చట్టాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఐసీడీఎస్ సంక్షేమ అధికారి జె. స్వర్ణలత లెనినా హాజరై మానవ హక్కుల పరిరక్షణ, మహిళా భద్రత, చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఫౌండర్ & నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కల్వ సుధాకర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోత్ రాందాస్ నాయక్, మణుగూరు మండల అధ్యక్షుడు సయ్యద్ రమీజ్,సుజాతనగర్ అధ్యక్షుడు సంఘ రాజేష్, జిల్లా ఇన్‌చార్జి గద్దం సామెల్, జిల్లా అడ్వైజరీ అధ్యక్షుడు ఎస్.కె. అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేసి, కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మహిళా భద్రత, లైంగిక వేధింపుల నివారణకు కమిటీలు కీలకంగా పనిచేస్తాయని పేర్కొన్నారు.అనంతరం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బాలల సదనం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి, అక్కడి పిల్లల యోగక్షేమాలు, అందుతున్న సేవలపై ఆరా తీశారు. పిల్లల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## క్రమశిక్షణతో కూడిన అలవాట్లు మంచి భవిష్యత్తును, విజయాన్ని అందిస్తాయి



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 04**
- తప్పులు చేసే వారిని సంస్కరించడానికే చట్టాలు.- మాదకద్రవ్యాల మత్తుతో జీవితం చిత్తు అవుతుంది.- యువత మంచిని, చెడులను గ్రహించి చెడుకు దూరంగా ఉండాలి.- మన సమాజం నుండి మాదకద్రవ్యాలను, గంజాయిని తరిమేయాలి.- విద్యార్థులు ఆత్మవిశ్వాసం తో కష్టపడి చదువుకోవాలి.సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పోలీసు, బ్రహ్మకుమారీస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలో 60 ఫీట్ల రోడ్డు లో గల జయ పాఠశాల నందు మాదకద్రవ్యాల నిర్మూలన, విద్యార్థుల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పి హాజరై విద్యార్థులకు, మంచి విజయాలను గురించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రధాన మంత్రి నషా ముక్త్ భారత్ అభియాన్ అనే నినాదంతో మాదకద్రవ్యాల, గంజాయి ని సమాజం నుండి వెలివేయడానికి కృత నిశ్చయంతో ఉన్నది అన్నారు. ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని వాటి సాధనకు నిరంతర కృషి, సాధన చేయాలని అన్నారు. క్రమశిక్షణ తో కూడిన అలవాట్లకు మంచి విజయాలను అందిస్తాయి అన్నారు. పేదరికం నుండి కష్టపడి చదివి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతి గా దేశానికి సేవలు అందించిన అబ్దుల్ కలాం జీవిత విజయం గురించి వివరించారు. దేశ భవిష్యత్తు కోసం అవకాశాలు లేని రోజుల్లో మహానుభావులు ఎంతో కృషి చేశారు, బంగారు భవిష్యత్తు కళ్ళ ముందు ఉన్నది టెక్నాలజీ, ఉన్నత విద్య, రవాణా లాంటి సౌకర్యాలు ఉన్నాయి మంచి మార్గాన్ని ఎంచుకుని ఎదగాలి అన్నారు. మంచి చెడులు గ్రహించి మంచి మార్గంలో నడవాలి అన్నారు, సోషల్ మీడియా కు బానిసలు కావద్దు, టెక్నాలజీని విద్య కోసం ఉపయోగించాలి అన్నారు. డ్రగ్స్ అనేవి యువతను నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వల్ల బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు. వీటికి దూరంగా ఉండాలి. గంజాయి, డ్రగ్స్ మత్తులో నేరాలకు పాల్పడుతున్నారు, మానవ సంబంధాలను హేళన చేస్తున్నారు. పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. బాలికలు ఆత్మ విశ్వాసంతో ఉండాలి, బాలికలను ఎవరైనా ఇబ్బంది పెడితే డయల్ 1

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103